ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ : fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

17-5-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 107 పేజీలు: 10+2 వెల: 6.50

నాలుగు విడతల్లో ఓటరు భాగస్వామ్యం 67%

చార్‌ధామ్ యాత్రికులకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి 5లో

## అంత హింసను ఎలా సహించారు?

### ముగ్గురు ఉన్నతాధికారులపై ఇసి తీవ్రస్థాయిలో మండిపాటు

### ఎవరి పక్షం వహించారంటూ ప్రశ్న

### లిఖిత పూర్వకంగా వివరణ ఇచ్చిన అధికారులు

### సిఇసితో భేటీ అయిన సిఎస్, డిజిపి, ఇంటిలిజెన్స్ డిజిపి



**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో హింసాత్మక ఘటనలపై కేంద్ర ఎన్నికల సంఘం తీవ్రఅసహనం వ్యక్తంచేసింది. ఎన్నికల, పోలింగ్ అనంతరం రాష్ట్రంలో ఉధృత స్థాయిలో శాంతి భద్రతలకు ఇంత తీవ్ర విఘాతం కలగడం సహించరాని అంశంగా ఇసి మండిపడింది. ఈ ఘటనలపై ఎన్నికల సంఘం డిజిపి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను నేరుగా ఢిల్లీలోని ఇసి కార్యాలయానికి గురువారం మధ్యాహ్నం తరువాత నేరుగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది. వీటిని అనుసరించి ఈరోజు నాలుగుగంటల ప్రాంతంలో ఎపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, డిజిపి హరీష్‌కుమార్ గుప్తాలను ప్రత్యక్ష వివరణఇచ్చేందుకు ఢిల్లీలోని ఇసి కేంద్రానికి చేరుకున్నారు.

వీరితో పాటు ఇంటిలిజెన్ చీఫ్ కుమార్ విశ్వజిత్ వెళ్ళారు. సిఎస్,డిజిపికి ఇచ్చిన ఎన్నికల సంఘం ఇచ్చిన సమన్లలో మాచర్ల, నరసరావుపేట, చంద్రగిరి, తాడిపత్రిలలో హింస చోటు చేసుకోవడంపై ఇసి సిఎస్, డిజిపిలపై తీవ్రస్థాయిలో మండిపడింది. ఘటనపై అధికార, >>2



## తవ్వకాలా! అక్రమాలా?

### ● ఎపిలో 'ఇసుక వ్యవహారం'పై సుప్రీం ఆగ్రహం ● వెంటనే ప్రత్యేక కమిటీ ఏర్పాటుకు ఆదేశం ● అక్రమాలపై ఫిర్యాదుకు ట్రోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు ● ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి.. ● రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు అక్కర్లేదు ● నిబంధనలు ఉల్లంఘిస్తే క్రిమినల్ కేసులు పెట్టండి: సుప్రీం

**విజయవాడ, మే 16, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో పర్యావరణ అనుమతులు లేకుండా జరుపుతున్న ఇసుక తవ్వకాల నియంత్రణకు భారత అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులతో కమిటీలను ఏర్పాటుచేయాలని ఆదేశించింది. టోల్‌ఫ్రీ నెంబరు, ఈ మెయిల్ ఏర్పాటుచేసి విస్తృతంగా ప్రచారం చేయాలని పేర్కొంది. నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవవాలని, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించింది, ఫిర్యాదుల స్వీకరణకు, పరిష్కారానికి పకడ్బందీ వ్యవస్థను ఏర్పాటుచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేసింది. కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో తనిఖీలు జరపాలని, అక్రమ ఇసుక తవ్వకాలు కొనసాగుతున్నాయా లేదా అన్న విషయంలో నివేదికలు తయారుచేయాలని పేర్కొంది.

కేంద్ర అధికారులు సందర్శించే వివరాలను, సమాచారాన్ని రాష్ట్ర అధికారులకు చెప్పాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించింది. గురువారం అక్రమ ఇసుక తవ్వకాలపై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. సుప్రీంకోర్టు చెప్పిన తరువాత కూడా ఇసుక తవ్వకాలకు యంత్రాలు వాడారని కేంద్ర పర్యావరణశాఖ తరపు న్యాయవాది సుప్రీంకోర్టుకు తెలిపారు. దాంతో దేశ సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా స్పందించింది. కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘిస్తే చర్యలకు వెనుకాడవద్దని ఆదేశించింది. ఎన్జీటీ తీర్పులోని ప్రతి అంశాన్ని తప్పక పాటించాలి. కేంద్ర అధికారులు గుర్తించిన మైనింగ్ వివరాలను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలన్నారు. ఆయా ప్రదేశాలను జిల్లా కలెక్టర్లు తనిఖీ చేయాలి. ఉల్లంఘనలపై కేసులు నమోదు చేసి క్రిమినల్ చర్యలు చేపట్టాలన్నారు.

జూన్ 9లోపు ఆదేశాల అమలుపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అఫిడవిట్ సమర్పించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇసుక అక్రమ తవ్వకాలపై వచ్చిన ఫిర్యాదులపై చర్య తీసుకుంటామని వివరించిన రాష్ట్ర ప్రభుత్వ అవిడవిట్‌ను సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకోలేదు. రెండు మూడు రోజుల్లో తనిఖీలకు సంబంధించిన వ్యవస్థను ఏర్పాటుచేసి ప్రధాన ప్రతివాదిగా ఉన్న దండా నాగేంద్ర కుమార్‌కు సమాచారం ఇవ్వాలని ఆదేశించింది. తమ అదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే కోర్టు ధిక్కార చర్యలను తీసుకుంటామని హెచ్చరించింది. కమిటలోని అధికారులు సుప్రీంకోర్టు ఇచ్చి మార్గదర్శకాలను గుర్తెరిగి విధులు నిర్వహించాలని జస్టిస్ అభయ్, ఎస్. ఓఖా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌ల ధర్మాసనం స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. కాగా ఆంధ్రప్రదేశ్‌లో ఇష్టారాజ్యంగా ఇసుక తవ్వకాలు సాగిస్తున్నట్లు కేంద్ర అటవీ, పర్యావరణశాఖ సుప్రీంకోర్టుకు మధ్యంతర నివేదిక సమర్పించింది. పదివేల కోట్ల రూపాయలకు పైగా ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా జరిగిందని >>2



## శ్రీశైలం వన్‌టౌన్ పోలీసు ఆత్మహత్య

**శ్రీశైలంప్రాజెక్టు,మే16,ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా శ్రీశైలం మండలం శ్రీశైలక్షేత్రంలో గల శ్రీశైలం ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న బి.శివ శంకర్‌రెడ్డి(46) పోలీస్ స్టేషన్‌లోనే విశ్రాంతి తీసుకోనే గదిలో తుపాకీతో కాల్చుకోని ఆత్మహత్యకు పాల్పపడ్డాడు. బుధవారం రాత్రి సెంట్రిడ్యూటి చేస్తునే తెల్లవారు జామున గంటలు 5.15 నిమిషములకు అత్మహత్యకు పాల్పడ్డాడు. ఉదయం సహచర సిబ్బంది వచ్చి చూస్తే శివశంకర్‌రెడ్డి కనబడకపోయేసరికి సిబ్బంది వెతకగా విశ్రాంతి గది మూసిఉండడం గమనించి కిటికి గుండా చూడగా పడిపోయి ఉండడం గమనించి అధికారులుకు సమాచారం అందజేసారు. ఈక్రమం >>2

## చెరువులో పడి ముగ్గురు బాలికలు మృతి

**వడమాలపేట, మే 16 ప్రభాతవార్త:** దేవునికి పూజలు చేసి దీపాలు నీటిలో వదిలేందుకు దిగిన ముగ్గురు పిల్లలు చెరువులో మునిగి చనిపోయారు. వీరు ముగ్గురు ఒకే తల్లి బిడ్డలు. ఈ విషాదకర సంఘటన తిరుపతి జిల్లా వడమాలపేట మండలం బొమ్మరాజ పురం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. గ్రామస్థుల కథనం మేరకు... బొమ్మ రాజపురం గ్రామంలో నివాసం ఉంటున్న బాబు ఆర్‌ఎంపీ డాక్టర్‌గా స్థానికులకు సేవలందిస్తున్నారు. ఆయనకు భార్య విజయ, ముగ్గురు కుమార్తెలు. పెద్ద కుమార్తె యుశిక ఇంటర్ పూర్తి చేసింది. రెండో కుమార్తె చరిత 9వ తరగతి, మూడో కుమార్తె రుషిక 5వ తరగతి చదువుతున్నారు. బాబు బుధవారం రాత్రి తమిళనాడులోని తిరుణామలై >>2

## లైంగిక వేధిపుల కేసు: డిఎంహెచ్‌ఒ అరెస్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే16:** లైంగిక వేధింపుల ఆరోపణలపై నమోదైన కేసుల్లో కామారెడ్డి జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి (డిఎంహెచ్‌వో) డి.లక్ష్మణ్ సింగ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా వైద్యాధికారి తమతో అసభ్యంగాప్రవరిస్తున్నారని, లైంగికంగా వేధిస్తున్నారని కలెక్టర్, ఎస్పీతో పాటు వైద్యశాఖ ఉన్నతాధికారులకు ఇటీవల 20 మంది మహిళా వైద్యాధికారులు వేర్వేరుగా ఇచ్చిన ఫిర్యాదులు ఏశారు. ఈ ఫిర్యాదులపై స్పందించిన వైద్యశాఖ విచారణ కూడా ఆదేశించింది. ఈక్రమంలో రాష్ట్ర వైద్యాధికారి అమర్ సింగ్ నాయక్ బుధవారంనాడు కామారెడ్డి డిఎంహెచ్‌వో కార్యాలయానికి వచ్చి వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా తమను డిఎంహెచ్‌వో ఏ విధంగా ఇబ్బంది పెట్టారన్న విషయాన్ని మహిళా ఉద్యోగులు ఆయనకు వివరించారు. దీంతో లక్ష్మణ్‌సింగ్‌పై >>2



గురువారం విజయవాడలో ఎన్నికల వ్యూహకమిటీ ప్రతినిధులతో సెల్ఫీ తీసుకుంటున్న సిఎం జగన్

## మళ్లీ అఖండ విజయం తథ్యం

### జూన్ 4న ఎన్నికల ఫలితాలు రుజువు చేస్తాయి

### అవి దేశం విస్మయం చెందే ఫలితాలు

### ఎన్నికల వ్యూహకమిటీ ప్రతినిధులతో భేటీ అయిన సిఎం జగన్

### వారితో సెల్ఫీ తీసుకున్న సిఎం

### చంద్రబాబులో ఓటమి భయం పట్టుకొన్నదని వ్యాఖ్య

**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి అసెంబ్లీ,పార్లమెంటు ఎన్నికల్లో అఖండ విజయం మరో సారి నమోదు చేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ధీమా వ్యక్తం చేసారు. సంతృప్త స్థాయిలో సంక్షేమ పథకాలు అమలు కావాలంటే జగన్‌కు తోడుగా మనం ఉందామనే ఆకాంక్షతోనే ప్రజలు,ముఖ్యంగా వృద్దులు,మహిళలు,యువకులు,అన్ని వర్గాలు వారు భారీ సంఖ్యలో తరలి వచ్చి తనకు ఓట్లు వేసారన్నారు.ఈ విషయంలో మరో ఆలోచనకు తావులేదన్నారు.ఎవ్వరెన్ని ఇబ్బందులు పెట్టిన దేవుడు,ప్రజలు తనను అత్యంత విశ్వాసంతో వెన్నంటి ఉన్నారన్నారు.జూన్4న ఫలితాలు చూసి దేశం విస్మయానికి గురవుతుందన్నారు. ప్రశాంత్ కిశోర్ కాదు,మరెవ్వరు ఉహించలేనన్ని సీట్లు తాము సాధించబోతున్నామన్నారు. విజయవాడలోని ఒక ఎన్నికల కార్యచరణ కమిటీ కార్యాలయానికి సిఎం జగన్ స్వయంగా వెళ్లారు.అక్కడ ఆయనకు ఆ కమిటీ ప్రతినిధులు భారీగా స్వాగతం పలికారు.అయిదేళ్ల తమ పరిపాలన కాలంలో కార్యచరణ కమిటీ ఎప్పటికప్పుడు ఉన్నదున్నట్లుగా ఇచ్చిన నివేదికలు,సంక్షేమ కార్యక్రమాలు మెరుగుగా అందించడానికి,తాను ప్రజల మధ్యకు వెళ్లడానికి ఎంతగానో సహకరించాయన్నారు.వారి సహకారం వలనే ప్రతి ప్రభుత్వ పథకం అర్హత ఉన్న ప్రజలకు అందిందన్నారు.

ఎపిలో మరో సారి మన ప్రభంజనం ఖాయం అన్నారు. మేం మళ్లీ అధికారంలోకి వస్తున్నారు. 2019లో 151 అసెంబ్లీ సీట్లు,22 ఎంపీ సీట్లు గెలిచామన్నారు.ఈ సారి అంతకంటే ఎక్కువ సీట్లే గెలుస్తామన్నారు.ఫలితాల తరువాత దేశం మొత్తం మన వైపు చూస్తుందన్నారు. ఏ వ్యూహకర్త తమ ఉహాకు అందని సీట్లు మనకు వస్తున్నాయి.వచ్చే అయిదేళ్లలో మనం ఇంత కన్నా ప్రజలకు మేలు చేస్తామన్నారు.ఇండియన్ పొలిటికల్ యాక్షన్ కమిటీగా మీరు అందించిన సేవలు మరి పోలేనన్నారు. ఎన్నికల్లో తనకు అభ్యర్థుల ఎంపికకు ముందు, తరువాత మీరు అందించిన సేవలు మరువలేనన్నారు. కార్యచరణ కమిటీ కీలక నేత రుషిని ఆయన అభినందించారు. కార్యచరణ కమిటీ ప్రతినిధులతో సిఎం జగన్ కలవిడిగా తిరిగారు. వారితో సిఎం జగన్ స్వయంగా తన కెమెరాలో సెల్ఫీలు దిగారు.వారితో ఆయన విజయానందాన్ని పంచుకున్నారు. తాను గెలుపుపట్ల అత్యంత విశ్వాసంతో ఉన్నట్లు వెల్లడించారు.మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి, బొత్స సత్యనారాయణ, సిఎం జగన్ వ్యక్తిగత కార్యక్రమాల నిర్వాహకుడు తలశిల రఘురామ్‌లు ఈ కార్యక్రమంలో >>2



సస్పెన్షన్‌కు గురైన ఎస్పీ అమిత్ బర్దర్

## 'అనంత', పల్నాడు ఎస్పీలు తాడిపత్రి డిఎస్పీ, సిఐ సస్పెన్షన్

### కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు

### అల్లర్ల నియంత్రణలో విఫలం

**విజయవాడ/తాడిపత్రి, మే 16, ప్రభాతవార్త:** అనంతపురం జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, పల్నాడు ఎస్పీ,తాడిపత్రి డిఎస్పీ గంగయ్య, సిఐ మురళీ కృష్ణ లను సస్పెన్షన్ చేస్తూ గురువారం జాతీయ ఎన్నికల సంఘం ఆదేశాలు జారీచేసింది. ఎన్నికల అనంతరం తాడిపత్రిలో చోటు చేసుకున్న అల్లర్లను నియంత్రించడంలో విఫలమయ్యారనే కారణంగా వీరి ముగ్గురిని సస్పెండ్ చేసినట్లు తెలుస్తోంది. తాడిపత్రిలో చోటు చేసుకున్న హింసాత్మక ఘటనలను సీరియస్‌గా పరిగణించిన ఇసి విచారణ చేపట్టాలనిఆదేశించింది. పోలీసు >>2

## రాజకీయ కక్షతో దాడులు

### ప్రేక్షక పాత్రలో పోలీసులు: సజ్జల

**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల తర్వాత జరుగుతున్న గొడవలకు ఎన్నికల సంఘం వైఫల్యమే కారణమని వైఎస్సాఆర్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు.ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ రాజకీయ ప్రయోజనాల కోసం చేసిన ఫిర్యాదులపై ఎన్నికల సంఘం సమగ్ర విచారణ చేయకుండా నిర్ణయాలు తీసుకుందన్నారు.ఎన్నికలకు ఒక్కటి,రెండు రోజుల ముందు సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసు అధికారులను బదిలీ చేశారన్నారు. ఇసి నియమించిన పోలీసు అధికారులు.. గొడవలను అరికట్టలేకపోతే.. బాధ్యత వారిది కాదా?అని సజ్జల ప్రశ్నించారు ఏపీలో ఏకపక్షంగా దాడులు జరుగుతున్నాయన్నారు. ఈ గొడవలకు ఎలక్షన్ కమిషనే బాధ్యత వహించాలన్నారాయన. గొడవలను అరికట్టే ప్రయత్నంకూడా చేయడంలేదని ఆరోపించారు. పరిస్థితి ఇలానే కొనసాగితే బాధ్యత ఎవరిది అంటూ సజ్జల.ప్రశ్నించారు రాజకీయ కక్షతో తెలుగుదేశం హింసను రెచ్చగొడుతుందన్నారు.ఈ విషయంలో. ఇసి ఉదాసీనంగా వ్యవహరించింది. ఘర్షణకు జరుగుతున్నా పోలీసులు పట్టించుకోలేదు. ఎన్నికల సంఘం ముసుగులో ఏకపక్షంగా ఎన్నికలు నిర్వహణ జరిగింది. ఎన్నికల సంఘం అధికార, ప్రతిపక్షాలను సమానంగా చూడాలి..కానీ అలా జరగలేదన్నారు.

టిడిపి, బిజెపి ఫిర్యాదు ఇవ్వడం..ఇష్టానుసారంగా అధికారులను బదిలీ చెయ్యడం పథక ప్రకారం జరిగిందని విమర్శించారు పోలీసు అబ్జర్వర్ పేరుతోవచ్చిన దీపక్ మిశ్రా అధికారులను బెదిరించాడు. ఎలక్షన్ కమిషన్ డైరక్షన్స్ అంతా తెలుగు దేశం ఆఫీస్ నుండి జరిగాయి. వాటికి కావాల్సిన ఆధారాలు మా దగ్గర ఉన్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ మైనారిటీ రెడ్డి సామాజిక వర్గాల అధికారులను మార్చేశారు. షెడ్యూల్ విడుదల అయినప్పటి నుండి ఇసి ఏకపక్షంగానే వ్యవహరించింది. ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా ఇక్కడ ఇసి తీరు ఉందని మండిపడ్డారు. పథకాలకకు కాకుండా కాంట్రాక్టులకు




డబ్బులు వేస్తున్నారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని విరుచుకుపడ్డారు సజ్జల..ప్రభుత్వంలో రొటీన్ గా జరగాల్సినవి జరుగుతూనే ఉంటాయి. ఎన్నికలు అయిపోయాక కూడా చంద్రబాబు అపార్థాలు మానలేదు. మళ్లీ అధికారంలోకి రావడానికి ప్రజలు సిఎం జగన్‌కు ఆశీస్సులు ఇచ్చారు. 15 రోజుల్లో అల్లకల్లోలం సృష్టించాలని టిడిపి చూస్తుంది..అలాంటి వాటిని ఈసీ అడ్డుకోవాలి. కౌంటింగ్ అయ్యే వరకు నిష్పక్షపాతంగా ఉండాలి. తప్పు చేసిది దాడులు చేసేది వాళ్ళు..మళ్ళీ గవర్నర్‌కి ఫిర్యాదు అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు సజ్జల రామకృష్ణారెడ్డి.

## హింసాత్మక ఘటనలపై గవర్నర్‌కు వైఎస్సార్సీ ఫిర్యాదు

**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:** పోలీసు ఎన్నికల అబ్జర్వర్ దీపక్ మిశ్రా సహకారంతో ఎపిలో తెలుగుదేశం పార్టీ అరాచకాలకు పాల్పడుతుందని వైకాంగ్రెస్ పార్టీ ఆరోపించింది.ఆ మేరకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కలిసి ఆ పార్టీ నేతలు,మంత్రులు బృందంగా వెళ్లి గవర్నర్‌కు ఫిర్యాదును అందజేసారు. ఈ సందర్భంగా రాజ్‌భవన్ సమీపంలో మీడియాతో ఆంధ్రప్రదేశ్‌లో మరోసారి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని మంత్రి జోగి రమేష్‌అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, అగ్రవర్ణాల పేదలు..ఒక్కతాటిపైకి వచ్చే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఓటువేశారని తెలిపారు. అయితే ఓటమి భయంతోనే టిడిపి-బిజెపి-జనసేన కూటమినేతలు మైండ్‌గేమ్ ఆడుతున్నారని విమర్శించారు. మరోసారి అధికారంలోని రాబోతున్నాం..వైఎస్సార్సీ శ్రేణులు విజయోత్సవ సంబరాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్రంతో పొత్తు పెట్టుకుని చంద్రబాబు వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నాడని దుయ్యబట్టారు. కూటమి గెలుస్తుందంటూ మావాళ్లను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారన్న ఆయన జూన్ 4వ తేదీన వైఎస్సార్సీ శ్రేణులు సంబరాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఇక, పవన్ కల్యాణ్, చంద్రబాబు, పురందేశ్వరి మాపై దాడులకు పురికొల్పుతున్నారని మండిపడ్డారు. ఈసారి టిడిపి అధినేత చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్, బాలకృష్ణ కూడా ఓడిపోతున్నారని జోగి రమేష్ అన్నారు ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా కలిసిన వైఎస్సార్సీ నేతలు. పోలింగ్ తర్వాత జరుగుతున్న హింసాత్మక ఘటనలపై ఫిర్యాదు చేశారు. ఎపి సిఇఒను కలిసిన వైఎస్సార్సీ నేతల బృందంలో అంబటి రాంబాబు, జోగి రమేష్, మేరుగ నాగార్జున, పేర్ని నాని, అప్పిరెడ్డి తదితరులున్నారు.

## ఎంఎల్‌సి జంగా కృష్ణమూర్తిపై అనర్హత వేటు



జంగా కృష్ణమూర్తి

**విజయవాడ,మే16, ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీకి చెందిన శాసన మండలి సభ్యుడు జంగా కృష్ణ మూర్తి అనర్హత వేటు వడింది. ఆయనపై అనర్హత వేటు వేసినట్లు మండలి ఛైర్మన్ మోషేన్‌రాజు ప్రకటించారు.ఎన్నికలకు ముందు జంగా కృష్ణమూర్తి తన పదవికి రాజీనామా చేయకుండానే తెలుగుదేశం పార్టీలో చేరారు.

అధికార పార్టీకి వ్యతిరేకంగా పనిచేసారు.దీనిపై వైకాంగ్రెస్ పార్టీ ఎంఎల్‌సీ,మండలిలో ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి కౌన్సిల్ ఛైర్మన్‌కు ఫిర్యాదు చేసారు. దీనిపై విధానపరమైన అంశాలను అనుసరించి మండలి ఛైర్మన్ మోషన్‌రాజు స్పందించారు. జంగా కృష్ణ మూర్తిపై అనర్హతను విధిస్తూ చర్యలు తీసుకున్నారు. ఈ అంశంపై జంగా కృష్ణమూర్తి తీవ్రంగా స్పందిస్తూ తనకు ఎటువంటి నోటీసు ఇవ్వకుండా తనను పదవిపై అనర్హత విధించడం సరికాదన్నారు. ఇది యావత్తు బిసి ప్రపంచంపై కక్ష సాధింపు చర్యగా భావించాలన్నారు.

అధికార వైకాంగ్రెస్‌పార్టీ బిసిలపై కపట ప్రేమను చూపించిందని ఆరోపించారు.ఈ అంశంపై తాను న్యాయపోరాటం చేస్తానన్నారు.

ఇక జన్మలో జగన్మోహనరెడ్డి సిఎం కాలేదన్నారు.ప్రజలు కూటమికి పట్టం కడుతున్నారన్నారు.

## ఎసిబికి చిక్కిన ముగ్గురు అధికారులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే16:** తెలంగాణ రాష్ట్రంలో అవినీతి అధికారుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోంది. ప్రజలకు సేవ చేయాల్సిన అధికారులే... వారి రక్తాన్ని జలగల్లా పీలుస్తున్నారు. ఏ శాఖలో చూసినా అవినీతి మరకలు కనిపిస్తూనే ఉన్నాయి. గురువారం ఒక్కరోజే రాష్ట్రంలో ముగ్గురు అవినీతి అధికారులు ఎసిబికి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబట్టారు. వ్యవసాయ శాఖ,విద్యుత్ శాఖకు చెందిన ముగ్గురు అధికారులను ఎసిబి అధికారులు పట్టుకున్నారు. మెదక్ జిల్లా నర్సాపూర్ మండలానికి చెందిన వ్యవసాయ శాఖ అధికారి అనిల్‌కుమార్ లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కాడు. అగ్రో ఏజెన్సీ షాపు అనుమతి కోసం రూ.30వేలు వ్యవసాయ శాఖ అధికారి డిమాండ్ చేశాడు. బాధితుడు ఎసిబికి ఫిర్యాదు చేయడంతో రూ.30వేలు లంచం తీసుకుంటుండగా ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అతనిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం మల్లారెడ్డి పల్లికి చెందిన సూర్యనారాయణ అనే రైతు పొలంలో బోరుకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చేందుకు విద్యుత్ శాఖ ఉద్యోగి వేణు రూ.50వేలు డిమాండ్ చేశారు. తొలి విడతగా రూ.20వేలు లంచం తీసుకుంటూ ఓ లైన్‌మెన్ వేణు ఎసిబికి చిక్కాడు. విద్యుత్ స్తంభాల ఏర్పాట్లు,వైర్లు >>2



గురువారం షిర్డీలో సాయినాథుని దర్శనం చేసుకున్న చంద్రబాబు దంపతులు

# వర్షంతో ఉప్పల్ మ్యాచ్ రద్దు..

## ప్లేఆఫ్స్‌లోకి చేరిన సన్‌రైజర్స్ హైదరాబాద్

**హైదరాబాద్;మే 16:** ఐపిఎల్ 17వ సీజన్‌లో రికార్డులు బ్రేక్‌చేసినసన్‌రైజర్స్ జట్టు ప్లే ఆఫ్స్ లోకి అడుగుపెట్టింది. గుజరాత్ టైటాన్స్ తో జరగాల్సి న మ్యాచ్‌వర్షం కారణంగా రద్దు కావడంతో ప్లే ఆఫ్స్ బెర్త్ ఖరారు చేసుకుంది. సొంతగడ్డపై గుజరాత్‌టైటాన్స్ తో జరగాల్సి న మ్యాచ్ టాస్ పడకుండానే రద్దుకావడంతో కమిన్స్ సేనమూడోస్థానంలో ప్లే ఆఫ్స్ బెర్తు ఖరారుచేసుకుంది. వాన ఎంతకూ తగ్గకపో వడంతో అంపైర్లు ఇరుజట్లకు ఒక్కో పాయింట్ కేటాయించారు. దాంతో15 పాయింట్లతో కమిన్స్ సేన టైటిల్‌పోరులో నిలిచింది. ఉప్పల్ స్టేడియంలో ఆరెంజ్ ఆర్మీ బ్యాటర్ల విధ్వంసం కళ్లారాచూడాలనుకున్న ఫ్యాన్స్ కు నిరాశ మిగిలింది. గురువారం మధ్యాహ్నం 3.45 గంటలనుంచి ఎడతెరిపిలేకుండా కురిసిన వాన వేలాది మంది ఉత్సాహంపైనీళ్లుచల్లింది. కనీసం ఐదు ఓవర్లమ్యాచ్ అయినా చూద్దామని ఆశగా చూసిన ఫ్యాన్స్ అసహనం వ్యక్తంచేసారు. కానీ 10.11 గంటలకు మ్యాచ్ రద్దుచేస్తున్నట్లు అంపైర్లుప్రకటించారు. ఇరుజట్ల కెప్టెన్లు, కోచ్‌లను పిలిచి మ్యాచ్‌నిర్వహణ సాధ్యం కాదని తేల్చిచెప్పి ఒక్కోటీమ్‌కు ఒక్కోపాయింట్ ఇచ్చారు. దాంతో ఆరెంజ్ ఆర్మీ 15 పాయింట్లతోనేరుగా ప్లేఆఫ్స్ కు దూసుకువెళ్లింది. ఒక్కబంతికాదుకదా కనీసం టాస్‌కూడా పడకుండానే మ్యాచ్‌రద్దు కావడంతో ఫ్యాన్స్ ఉసూరుమంటూ వెనుదిరి గారు. సాయంత్రం 6.45 గంటలకు వర్షం కాస్త తెరిపి ఇవ్వడంతో రాత్రి ఎనిమిది గంటలకు టాస్ వేద్దామనుకున్నారు. తీరా ఆ సమయానికి మళ్లీ వర్షం ముంచుకువచ్చింది. దాంతో సిబ్బంది పరుగులుపెడుతూ వచ్చి పిచ్‌ను ప్లాస్టిక్ కవర్లతో కప్పేసారు. 8.30 గంటలకు కూడా మ్యాచ్ ప్రారంభం కాకపోవడంతో ఓవర్లకోత మొదల యింది. 10.30 గంటలకు మ్యాచ్ మొదలైతే కనీసం ఐదు ఓవర్ల ఆట ఆడిస్తారని ఫ్యాన్స్ ఊహించారు. దాంతోమ్యాచ్ రిఫరీకానీ, నిర్వా హకులుకానీ ఎలాంటిప్రకటన చేయకపోవడంతో మ్యాచ్ రద్దుకే మొగ్గుచూపుతారనే వార్తలు వినిపించాయి. అనుకున్నట్లుగానే అంపైర్లుగ్రౌండ్ క్యూరేటర్, అధికారులతోమాట్లాడి మ్యాచ్‌ను రద్దుచేసారు. కమిన్స్ నేతృత్వంలోని హైదరాబాద్ జట్టు ఈసీజన్‌లో చెలరేగింది. ఓపెనర్లుట్రావిస్ హెడ్, అభిషేక్‌శర్మలు అదిరే బోణీలుచేసారు. మిడిలార్డర్‌లో హెన్రిచ్‌క్లాసెన్, మార్క్‌రమ్ తెలుగు కుర్రాడు నితీశ్‌కుమార్‌రెడ్డిలు దంచికొ ట్టారు. ఆల్‌రౌండర్ షెహబాజ్ అహ్మద్‌సైతం మెరుపు బ్యాటింగ్‌తో అలరించాడు. బౌలర్లు భువనేశ్వర్, నటరాజన్, ఉనద్కత్‌లు ప్రత్యర్థు లకు చుక్కలుచూపించారు. గత మ్యాచ్‌లో లక్నో సూపర్‌జెయింట్స్ ను ఓడించిన సన్ రైజర్స్ ప్లే ఆఫ్స్ ఆశల్ని సజీవంగాఉంచుకుంది. గుజరాత్‌పై విజయంతో 16పాయింట్లు సాధించా లనుకున్న హైదరాబాద్‌కు వర్షం అంతరాయం కలిగించింది.

# విజయం తథ్యం

>> పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం, ముందు సిఎం జగన్ అందుబాటులో ఉన్న పార్టీనేతలతో మాట్లాడుతూ చంద్రబాబులో ఓటమి భయం పట్టుకుందన్నారు, ఉద్దేశపూర్వకం హింసా త్మక ఘటనలను ప్రోత్సహిస్తున్నాడన్నారు. ఎన్నికల ప్రచార సమయంలోను ఆయన హింసను ప్రేరేపించారన్నారు. అధికారం కోసం ఎంతగా చంద్రబాబు, పవన్ ఆరాట పడుతున్నారో ప్రజలు గ్రహించారన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు వర్తించకుండా చంద్రబాబు చేయాలనుకున్నాడ న్నారు. న్యాయస్థానం ఆయన ప్రయత్నాలను అడ్డుకుందన్నారు. ఇప్పుడు కూడా సంక్షేమ పథకా లకు అడ్డంకులు సృష్టించాలని ప్రయత్నిస్తున్నా డన్నారు. గత అయిదేళ్లలో రాష్ట్రంలో విద్యా, ఉపాధి అవకాశాలు పెంచామన్నారు. భారీ పారిశ్రామిక పెట్టుబడులు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తెచ్చామన్నారు. అందుబాటులోకి పోర్టులు, షిపింగ్ హార్బర్లు వస్తున్నాయన్నారు. ఇప్పటికే దగ్గర మూడు లక్షలకుపైగా ఉద్యోగాలు కల్పించామన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థలోనే రెండు లక్షల ఉద్యోగాలు, వైద్య రంగంలో 53వేల ఉద్యోగాలు. అధ్యాపకరంగంలో , గ్రూప్ సర్వీస్సులో ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఏ విషయంలోనైనా మనం ఇచ్చిన వాగ్దానం తప్పలేదన్నారు. ఎన్నికల ప్రణాళికలో లేకుండా ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు. మనం రూపొందించిన నవరత్నాలు ప్లస్ ఎన్నికల ప్రణాళికలను ప్రజలు దగ్గరకు తీసుకుని వెళ్లాలమన్నారు. ప్రజలు మన ఎన్నికల ప్రణాళికను నమ్మారు కాబట్టే ఓట్లు వేసారన్నారు. మనపట్ల విశ్వసనీయతే. వారిని మనం అండగా నిలుపుతుంది. నవరత్నాలు ప్లస్‌లో మనం అమలులో ఉన్న సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, వాటి లబ్ధి మొత్తాన్ని పెంచుతామన్నారు. వీటితో పాటుగా స్పష్టంగా తొమ్మిది హామీలను ఇచ్చారన్నారు. దేవుని దయతోనే తాను అయిదేళ్ల ప్రభుత్వాన్ని అవినీతి రహితంగా పారదర్శకంగా ప్రభుత్వాన్ని ముందుకు నడిపించాను. ప్రజల చల్లని దీవేనలు నాకున్నాయన్నారు.

## తెలంగాణలో ఖరీఫ్ 1.26 కోట్ల ఎకరాల్లో సాగు

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:**రానున్న ఖరీఫ్ సీజనులో తెలంగాణ వ్యాప్తంగా కోటి 26 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతాయని వ్యవ సాయ శాఖ అంచనా వేసింది. ఇందుకు 16.50 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరం ఉంటుందని లెక్క కట్టింది. కాగా రాష్ట్రంలో ఖరీఫ్ సీజనులో అన్నిపంటల్లోకెల్లా ప్రధానంగా 80 శాతానికిపైగా వరి, పత్తిదే అగ్రస్థానం కానుంది. రాష్ట్రం మొత్తం మీద 65 లక్షల ఎకరాల్లో వరి నాట్లు, మరో 60 లక్షల ఎకరాల్లో పత్తి, 6 లక్షల ఎకరాల్లో మొక్క జొన్నను సాగుచేస్తారని అంచనాలు వేసింది. అలాగే కంది పంను 5.65 లక్షల ఎకరాలు, పెసర్లు 56వేల ఎకరాల్లో సాగు చేయాలని వ్యవసాయశాఖ నిర్ణయిం చింది.



గురువారం కొల్హాపూర్ శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు జరిపిన చంద్రబాబు దంపతులు



మహారుద్ర సహిత రాజశ్యామల సహస్ర చండీయాగం పూర్తి సందర్భంగా సిఎం జగన్‌కు తీర్థ ప్రసాదాలు అందిస్తున్న వేదపండితులు

## జగన్ విజయంకోసం రాజశ్యామల యాగం

**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:** జగన్ ప్రజాహిత పాలన కొనసాగాలని, ఆయనకు ఎన్ని కల్లో అఖండ విజయం లభించాలనే ఆకాంక్షతో తాడేపల్లిలో ముఖ్యమంత్రి మజిలీ కార్యాలయా నికి సమీపంలో గత 41 రోజులుగా నిర్వహిస్తున్న శ్రీ మహారుద్ర సహిత రాజ శ్యామల సహస్ర చండీయాగం పరిసమాప్త మైంది. 45మంది వేదపండితులతో శ్రీ మహారుద్ర సహిత రాజశ్యామల సహస్ర చండీ యాగం నిర్వహించారు. యాగం పరిసమాప్తం సందర్భంగా సిఎం జగన్‌కు ఆయన నివాస గృహంలోనే వేద పండితులు తీర్థప్రసాదాలు అందజేసి, వేద ఆశీర్వచనం ఇచ్చారు. బ్రహ్మశ్రీ నల్లపెద్ది శివరామ ప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో డాక్టర్ ఆరిమండ వర ప్రసాద్‌రెడ్డి, విజయ శారదారెడ్డి దంపతులు, రక్ష పౌండేషన్ వ్యవ స్థాపకుడు పడమట సురేశ్‌బాబు సహకారంతో సహస్ర చండీయాగం నిర్వహించారు. నల్లపెద్ది శివరామ ప్రసాదశర్మ, గౌరావఝల నాగేంద్ర శర్మలు, తదితరులు ఈ రోజు ముఖ్యమంత్రి నివాసంలో పూర్ణాహుతికి ఉపయోగించే ద్రవ్యాలకు సిఎం జగన్‌తో షోడషోపచార పూజలు చేయించారు.

ఈ సందర్భంగా వేదపండితులు సిఎం జగన్‌కు దివ్యాశీస్సులు అందించారు. సమస్త జన సంక్షేమం కోసం నిర్వహించిన ఈ యాగం ముఖ్యమంత్రి జగన్‌కు స్థిర విజయవకాశాలను కల్పిస్తుందని ఆశీస్సులు చెప్పారు. డాక్టర్ ఆరిమండ వర ప్రసాద్‌రెడ్డి, విజయ శారదారెడ్డి దంపతులు, రక్ష పౌండేషన్ వ్యవస్థాపకుడు పడమట సురేశ్‌బాబులోక కల్యాణం కోసం సీఎం జగన్ నిరంతరం ఎంతో శ్రమిస్తున్నారన్నారు. ఆయనకు మరింత మంచి ఈ యాగం ద్వారా జరుగుతుందన్నారు.

## ఆత్మహత్య

>> లోనే హుటాహుటిన స్టేషన్‌కు చేరుకున్న స్థానిక సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ప్రసాదరావు, టుటౌన్ ఎస్.ఐ గంగయ్య యాదవ్‌తో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. తదుపరి ఉన్నతాధికారులకు సమాచారం తెలిపారు. ఈక్రమంలోనే ఆత్మకూరు డిఎస్పి ఎ.శ్రీనివాసరావు శ్రీశైలం ఒకటవ పట్టణ పోలిస్‌స్టేషన్‌కు చేరుకోని సంఘటనకు గల ప్రాథమిక విచారణ జరిపారు. అనంతరం డిఎస్పి ఎ.శ్రీనివాసరావు విలేకర్లతో మాట్లాడుతూ శివశంకర్‌రెడ్డి అనే కానిస్టేబుల్ ఉదయం 5గంటల నుండి 6 గంటల లోపల స్టేషన్ తుపాకీతో కాల్చు కోని అత్మహత్యకు పాల్పడ్డాని పేర్కొన్నారు. ఈ విషయం చాల దురదృష్టకరం అని అన్నారు. ఈ విషయంను హోంగార్డు, కానిస్టేబుల్ చూసి పై అధికారులకు తెలియజేసారని తెలిపారు. ఈ కానిస్టే బుల్ అ వివాహితుడుగా ఉన్నాడని తెలిపారు. స్టేషన్‌లోని సిసి కేమేరాలను కూడా పరిశీలించడం జరిగిందని అన్నారు. అతనే స్వయనా రివాల్వర్ తీసుకోని పోయేది రికార్డు అయిందని చెప్పారు. దీనిమీదా ప్రాథమిక సమాచారం తీసుకోని కేసు దర్యాప్తు చేస్తామన్నారు.

## తవ్వకాలా!అక్రమాలా?

>> ప్రతివాది దండా నాగేంద్రకుమార్ తరపు న్యాయవాది సిద్దార్థ లూథ్రా సుప్రీంకోర్టు దృష్టికి తీసుకువచ్చారు. అక్రమ ఇసుక తవ్వకాలకు సంబంధించిన ఫోటోలు, ఇతర ఆధారాలను ధర్మాసనానికి సమర్పించారు.

జీపీఎస్ మ్యాపింగ్ కెమెరా ద్వారా సేకరించిన ఆధారాలతో పాటు మీడియాలో వచ్చిన కథనాలను కూడా పొందుపరిచారు. ఇసుక అక్రమాలకు పాల్పడే వారితో రాష్ట్ర ప్రభుత్వం చేతులు కలిపి అడ్డగోలు తవ్వకాలకు అవకాశం కల్పించిందని న్యాయవాది సిద్దార్థ లూద్రా సుప్రీంకోర్టుకు తెలిపారు. అనంతరం తదుపరి విచారణ జూలై 15కి వాయిదా వేసింది.

రాష్ట్రంలో ఇప్పటికే పర్యావరణ అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు జరపకూడదని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. తమ ఆదేశాల అమలుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వివరణ కోరింది.

| SINGAM KUIL VIOLET THURSDAY DrawDate on:16/05/24 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:239 | DAY - KUIL SERIES Dr No:239 |
| 1st Prize Rs.100000/- 244606 | 1st Prize Rs.100000/- 995418 |
| 2nd Prize Rs.7000/- 06636 | 2nd Prize Rs.7000/- 51836 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07334 12660 21613 45214 46077 | 04848 26303 41071 45551 51792 |
| 61974 71990 78128 79902 88887 | 53754 54023 75476 78287 94087 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0915 1546 3085 4292 5057 5747 6531 | 0067 0303 0425 0594 1600 3360 6542 |
| 6570 8680 9074 | 6928 8049 9441 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0865 1884 2242 3340 4997 5594 6398 | 1122 1816 1999 2029 4322 4530 4947 |
| 8053 9109 9847 | 5231 6273 9276 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0006 1310 2730 4276 5606 7016 8899 | 0365 1627 3403 4489 6144 7519 9093 |
| 0092 1433 2809 4348 5618 7161 8966 | 0574 1810 3408 4523 6410 7580 9105 |
| 0135 1510 2843 4357 5722 7188 9131 | 0585 1957 3459 4570 6529 7620 9216 |
| 0337 1610 2896 4393 5870 7380 9197 | 0676 2128 3605 4642 6695 7720 9442 |
| 0416 1656 3064 4564 6032 7450 9331 | 0799 2335 3631 4706 6883 7823 9458 |
| 0436 1754 3344 4565 6113 7557 9504 | 0875 2381 3682 5013 6953 7869 9482 |
| 0456 1769 3356 4587 6148 7622 9571 | 0906 2467 3904 5037 6976 8076 9554 |
| 0810 1805 3411 4648 6277 7625 9691 | 0924 2478 3909 5383 6985 8084 9578 |
| 0894 1825 3642 4693 6348 7749 9932 | 1004 2640 4009 5566 7142 8334 9616 |
| 1042 1936 3666 4702 6400 7752 9956 | 1064 2858 4076 5617 7228 8595 9687 |
| 1084 1940 3727 4770 6572 7960 | 1088 2937 4167 5655 7244 8610 |
| 1096 2002 3753 4796 6604 8000 | 1187 2955 4219 5741 7331 8636 |
| 1247 2036 3894 4899 6690 8005 | 1262 3155 4373 5833 7332 8801 |
| 1260 2081 4118 5452 6786 8080 | 1360 3218 4401 5958 7417 8868 |
| 1303 2366 4183 5538 6982 8572 | 1406 3325 4459 5968 7488 8877 |

| ROSA DEAR PLATINUM THURSDAY DrawDate on:16/05/24 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:239 | DAY - DEAR SERIES Dr No:239 |
| 1st Prize Rs.100000/- 663784 | 1st Prize Rs.100000/- 426420 |
| 2nd Prize Rs.7000/- 06720 | 2nd Prize Rs.7000/- 84708 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17272 51088 52137 63245 75690 | 03251 05107 11352 32632 33460 |
| 76470 83163 86468 97461 99339 | 34639 61143 88542 89963 96318 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0566 1202 5588 5669 5770 6458 6855 | 0427 1119 2339 3338 3901 7087 7291 |
| 8288 8872 9812 | 8197 8769 9639 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2461 2555 2970 3194 3386 3969 4198 | 1891 4835 5693 5842 5984 6881 8146 |
| 5468 7017 7399 | 9358 9440 9650 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0203 1062 2616 4282 5857 7167 8721 | 0023 1963 3294 5312 6605 7790 8985 |
| 0257 1118 2697 4695 5945 7232 8735 | 0073 2166 3933 5374 6613 7893 9118 |
| 0305 1335 2806 4764 5950 7235 8907 | 0294 2289 4003 5667 6637 7987 9127 |
| 0308 1370 2890 4802 6417 7242 8989 | 0339 2334 4022 5770 6796 8032 9258 |
| 0381 1509 2896 4834 6437 7252 9012 | 0473 2360 4057 5783 6940 8074 9448 |
| 0474 1854 3049 4857 6715 7307 9138 | 0637 2392 4259 5816 6978 8085 9573 |
| 0476 1901 3159 5031 6719 7425 9332 | 0674 2471 4286 5821 7086 8180 9609 |
| 0496 1928 3291 5128 6786 7613 9351 | 0928 2736 4301 6126 7185 8222 9800 |
| 0509 1948 3292 5143 6870 7615 9929 | 1021 2848 4900 6253 7264 8289 9833 |
| 0633 2038 3295 5226 6941 7769 9984 | 1194 2882 4927 6273 7320 8350 9979 |
| 0649 2218 3310 5267 7036 8156 | 1465 2970 4993 6306 7444 8433 |
| 0718 2291 3322 5320 7087 8284 | 1573 3029 5109 6308 7593 8631 |
| 0789 2292 3409 5365 7118 8448 | 1755 3143 5172 6325 7715 8785 |
| 0920 2355 3840 5383 7134 8457 | 1772 3146 5234 6440 7721 8799 |
| 0991 2584 4029 5826 7157 8598 | 1879 3276 5254 6583 7778 8844 |

| THANGAM VAIRAM GAME THURSDAY DrawDate on:16/05/24 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:239 | DAY - VAIRAM SERIES Dr No:98 |
| 1st Prize Rs.100000/- 378209 | 1st Prize Rs.50000/- 513695 |
| 2nd Prize Rs.7000/- 43607 | 2nd Prize Rs.7000/- 19316 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04449 08577 23284 28727 44400 | 08441 13444 29147 40616 43381 |
| 53782 63365 71622 82181 99130 | 57654 57714 62761 66244 82866 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0160 0329 4944 5030 5277 5425 6548 | 1127 1741 3890 6353 6593 7543 8523 |
| 8063 9364 9802 | 9242 9691 9865 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0071 0534 2434 3456 3839 4274 5254 | 0074 0630 0671 2136 2684 5601 9372 |
| 8014 9765 9771 | 9663 9753 9770 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0000 1140 2825 4478 6408 7422 8645 | 0046 1581 2708 4800 6408 7558 8790 |
| 0031 1146 2906 4551 6456 7447 8662 | 0135 1623 2813 4821 6505 7588 8970 |
| 0104 1318 2960 4678 6527 7611 8742 | 0191 1722 2916 4917 6511 7597 9055 |
| 0119 1352 3343 4919 6593 7678 8794 | 0245 1734 2950 5022 6521 7728 9118 |
| 0278 1595 3440 5020 6600 7728 8812 | 0464 1775 3143 5148 6694 7771 9354 |
| 0279 1773 3511 5198 6627 7757 9164 | 0822 1783 3262 5173 6722 7864 9580 |
| 0465 1984 3520 5249 6702 7775 9208 | 0823 1908 3300 5223 6779 7872 9742 |
| 0498 2025 3719 5554 6774 7785 9441 | 0860 1978 3361 5229 7081 7973 9757 |
| 0607 2144 3754 5564 6929 8007 9467 | 0864 2089 3425 5286 7269 8009 9987 |
| 0619 2317 4177 5598 6932 8196 9551 | 1054 2179 3881 5373 7291 8111 9991 |
| 0673 2412 4262 5603 6990 8234 | 1057 2182 4147 5577 7320 8122 |
| 0886 2428 4296 5696 7109 8248 | 1060 2330 4151 5649 7375 8266 |
| 0891 2438 4394 5787 7119 8306 | 1112 2339 4258 5733 7407 8663 |
| 0983 2545 4442 5884 7122 8624 | 1168 2655 4391 6192 7477 8714 |
| 1049 2706 4464 6397 7282 8627 | 1226 2673 4793 6296 7538 8739 |

| NALLANERAM MANI GAME THURSDAY DrawDate on:16/05/24 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:239 | DAY - MANI SERIES Dr No:98 |
| 1st Prize Rs.50000/- 273200 | 1st Prize Rs.50000/- 454638 |
| 2nd Prize Rs.7000/- 27173 | 2nd Prize Rs.7000/- 36157 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05243 15359 32126 42045 48824 | 14753 23168 30453 30712 63918 |
| 49121 59874 73873 81000 84532 | 64278 68227 71012 89892 98555 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1150 1159 4233 4986 6567 7158 7725 | 1037 3603 3867 4622 4727 4891 5503 |
| 8573 9104 9174 | 7336 8970 9713 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2103 2368 2546 2799 3591 5201 6142 | 3585 5140 6163 6562 6570 6754 8445 |
| 7714 8164 9945 | 8667 9488 9512 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0045 1387 2562 4129 5588 7121 8834 | 0025 1649 3639 5165 6089 7296 9155 |
| 0138 1421 2632 4262 5698 7245 8846 | 0028 1651 3696 5188 6097 7413 9185 |
| 0194 1441 2753 4301 5939 7481 8898 | 0084 1717 3704 5263 6118 7452 9239 |
| 0393 1608 2830 4322 5956 7491 8941 | 0372 1730 3822 5359 6205 7479 9308 |
| 0455 1684 2888 4713 5960 7626 8950 | 0681 1804 3831 5445 6243 7491 9324 |
| 0456 1743 3048 4733 6170 7817 8970 | 0699 1925 3839 5610 6326 7644 9326 |
| 0474 1775 3131 4798 6325 7843 9539 | 0926 2434 4051 5670 6497 8001 9714 |
| 0696 1905 3274 5092 6392 8115 9581 | 0934 2560 4156 5682 6605 8010 9782 |
| 0741 1906 3318 5197 6395 8214 9584 | 0980 2587 4346 5691 6642 8166 9819 |
| 0760 1920 3354 5297 6580 8366 9597 | 0981 2935 4650 5693 6663 8168 9937 |
| 0874 2333 3451 5326 6583 8412 | 1074 2952 4669 5817 6796 8179 |
| 0930 2335 3707 5401 6609 8460 | 1310 3331 4780 5864 6845 8239 |
| 0995 2347 3949 5479 6814 8492 | 1498 3356 4808 5994 6893 8541 |
| 1133 2367 3999 5492 6892 8534 | 1536 3388 5110 6006 6991 8798 |
| 1339 2524 4083 5522 7111 8568 | 1625 3575 5142 6008 7143 9098 |

| KUMARAN VISHNU FIRE THURSDAY DrawDate on:16/05/24 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:239 | DAY - VISHNU SERIES Dr No:239 |
| 1st Prize Rs.50000/- 658671 | 1st Prize Rs.50000/- 382835 |
| 2nd Prize Rs.7000/- 42205 | 2nd Prize Rs.7000/- 67116 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05883 09519 28430 38702 40169 | 09892 16555 18223 49673 77661 |
| 42579 52052 73784 74300 96186 | 88622 92269 92360 93216 99321 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0222 0480 0672 1706 3095 3636 4885 | 1186 2953 3044 4651 5144 6216 6684 |
| 6872 7770 9281 | 6706 7304 8073 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0210 0625 1179 1816 3500 4231 4620 | 0105 1770 2301 3152 3512 4260 5291 |
| 5244 5532 8049 | 5837 8890 9086 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0074 2041 3194 4681 6294 7688 9331 | 0101 1645 2950 5544 6749 7605 8936 |
| 0304 2044 3373 4770 6309 7989 9414 | 0203 1818 3349 5600 6792 7630 8971 |
| 0383 2243 3529 4786 6474 7991 9473 | 0258 1849 3632 5858 6859 7733 9140 |
| 0473 2299 3588 4831 6477 8044 9505 | 0261 1917 3844 5881 6862 7938 9223 |
| 0572 2362 3639 4918 6645 8050 9595 | 0293 2090 4277 5919 6904 8030 9274 |
| 1171 2454 3655 5289 6867 8125 9614 | 0494 2095 4399 5955 6952 8036 9348 |
| 1217 2593 3756 5457 6904 8131 9778 | 0535 2348 4426 5957 6967 8159 9397 |
| 1232 2604 3805 5499 7040 8171 9852 | 0573 2365 4483 6107 6969 8206 9878 |
| 1406 2664 3872 5592 7142 8272 9887 | 0768 2424 4559 6170 7044 8316 9886 |
| 1471 2734 3926 5735 7267 8475 9971 | 1061 2498 4800 6224 7127 8506 9937 |
| 1489 2744 4055 5823 7309 8489 | 1261 2625 4983 6278 7188 8516 |
| 1613 2756 4230 5897 7335 8663 | 1413 2685 5046 6299 7226 8644 |
| 1687 2934 4353 5913 7414 8804 | 1486 2696 5066 6383 7319 8661 |
| 1713 2940 4479 6117 7623 8996 | 1544 2750 5455 6398 7427 8694 |
| 1842 3041 4529 6197 7641 9120 | 1574 2922 5504 6676 7592 8862 |

| SWARNALAXMI LION SILVER THURSDAY DrawDate on:16/05/24 | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:239 | DAY - LION SERIES Dr No:98 |
| 1st Prize Rs.50000/- 258220 | 1st Prize Rs.50000/- 946967 |
| 2nd Prize Rs.7000/- 71779 | 2nd Prize Rs.7000/- 46671 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14249 14858 25607 25860 36911 | 13318 24359 35170 35741 46106 |
| 47304 47751 69395 82743 93247 | 57615 68602 79595 81704 92176 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1116 1799 2459 2723 3433 4807 7329 | 2102 2133 2220 4343 6326 6755 9010 |
| 9005 9102 9856 | 9052 9100 9732 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0168 1247 4829 5323 6156 7979 8978 | 1393 3814 5100 6223 6459 6879 8161 |
| 9382 9462 9651 | 8777 9538 9566 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0031 0949 2385 4366 5718 7436 9165 | 0080 1751 3344 4685 5716 7787 9012 |
| 0127 0995 2394 4389 5735 7494 9277 | 0189 1984 3436 4702 5797 7803 9225 |
| 0146 1221 2449 4427 5794 7546 9297 | 0272 2224 3475 4723 6130 7882 9325 |
| 0244 1248 2601 4549 5832 7711 9354 | 0329 2341 3553 4784 6243 8007 9350 |
| 0269 1264 2826 4588 5840 7766 9365 | 0337 2421 3647 4797 6246 8063 9384 |
| 0310 1597 2939 4622 5971 7809 9526 | 0398 2639 3705 4801 6317 8137 9387 |
| 0317 1672 3167 4727 5988 7964 9640 | 0466 2680 3822 4851 6463 8238 9419 |
| 0379 1780 3302 4784 6092 8017 9695 | 0574 2858 4038 4955 6520 8257 9648 |
| 0551 1794 3380 5139 6629 8314 9834 | 0639 2865 4113 5046 6588 8327 9663 |
| 0561 1883 3420 5232 6712 8337 9944 | 1351 2984 4148 5181 6666 8622 9905 |
| 0773 1907 3430 5244 7012 8401 | 1493 3082 4169 5315 6974 8668 |
| 0779 2186 3680 5325 7040 8505 | 1500 3103 4172 5364 7248 8687 |
| 0805 2287 3748 5358 7239 8619 | 1643 3203 4266 5401 7441 8827 |
| 0913 2309 3953 5453 7349 8646 | 1722 3287 4553 5587 7513 8844 |
| 0935 2323 4205 5527 7360 9104 | 1727 3306 4586 5679 7642 8927 |

## బాలికలు మృతి

>>గుడికి వెళ్లాడు. గురువారం మధ్యాహ్నం బాబు భార్య విజయ తన ముగ్గురు కుమార్తెలను తీసుకుని గూళూరు చెరువు కట్టపై ఉన్న శివాలయంలో రాహుకాలంలో పూజలు చేసి దీపాలు వెలిగించేందుకు ముగ్గురు పిల్లలను తీసుకుని వెళ్లింది. పూజలు చేసి దీపాలు వెలిగించి ముగ్గురు పిల్లల చేత దీపాలు వెలిగించి ఆ దీపాలను చెరువు నీటిలో వదలమని చెప్పింది. దీపాలు తీసుకుని చెరువులోకి దిగిన పిల్లలు మెట్లపై పాచి ఉండడంతో జారీ చెరువులో పడిపోయారు. అది గమనించిన తల్లి కేకలు వేస్తూ చెరువులోకి దిగింది. అరుపులు విన్న చుట్టు పక్కల వారు వచ్చి తల్లిని రక్షించి, పిల్లలను బయటికి లాగారు. వెంటనే వారిని పుత్తూరు ఆస్పత్రికి తరలించినా అప్పటికే వారు మృతి చెందారు.

## అధికారులు

>> లాగడం కోసం రైతును వేణు లంచం డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ఎలక్ట్రికల్ ఎఇ శరత్‌కుమార్ రైతుకు ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేసేందుకు రూ.లక్ష లంచం డిమాండ్ చేశారు. సరిహద్దు చెక్‌పోస్టు వద్ద ఆ మొత్తాన్ని తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

## సస్పెన్షన్

>> అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపంతోనే ఈ దాడులు శృతి మించాయని ఇసి, సిఎస్, డిజిపిలతో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ప్రత్యేక దర్యాప్తు బృందంతో తాడిపత్రిలో జరిగిన అల్లర్లపై పూర్తిస్థాయిలో విచారించి నివేదికను సమర్పించ వలసిందిగా సిఎస్, డిజిపిలను ఇసి ఆదేశించింది.

## డిఎంహెచ్‌ఒ అరెస్టు

>>దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఏడు కేసులు నమోదు చేశారు. విచారణ అనంతరం ఆయన్ను అరెస్ట్ చేశారు. లక్ష్మణ్‌సింగ్‌పై పలు సెక్షన్ల కింద పోలీసులు మంగళవారం ఐదు కేసులు, బుధవారం మరో రెండు కేసులు నమోదు చేశారు.

## ఎలా సహించారు?

>> విపక్షాలు ఇసికి ఫిర్యాదు చేస్తున్నాయి. మాధ్యమాల్లో ఘటనలు ప్రసారమవుతున్నాయి. మీరు ఎందుకు ఈ ఘటనలను నియంత్రించడంలో విఫలమవుతున్నారని ప్రశ్నించింవది. రాష్ట్రంలో విచ్చలవిడిగా దాడులు, వాహనాలు తగులబెడు తున్నారు. ఈ ఘటనలను ఎందుకు అదుపు చేయ లేకపోయారు. కొన్ని రాజకీయ పక్షాలు ఆరోపి స్తున్నట్లు పోలీసు ఏకపక్షంగా వ్యవహరిస్తుందా? ఎవ్వరిని ఎందుకు గృహ నిర్బంధం చేసారు. పరస్పర దాడులకు ఒకవైపు వారే ఎందుకు బాధ్యు లవుతారని ప్రశ్నించినట్లు సమాచారం. హింసాత్మక ఘటనలు జరిగాక ఏం చర్యలు తీసుకున్నారో తమ ఎదుట హజరై వివరించాలని స్పష్టం చేసింది. దీంతో సిఎస్, డిజిపి, ఇంటిలిజెన్స్ చీఫ్‌లు నిన్న అత్యవసరంగా సమావేశమయ్యారు. వివిధ స్థాయిలో అధికారుల నుంచి వివరణ తీసుకు న్నారు. వీటిని నివేదిక రూపొందించారు. దీంతో పాటుగా తమ, తమ పరిధిలో వివరణలు లిఖిత పూర్వకంగా ఈసీ అందజేసారు. ఈ సందర్భంలో ఇసి సిఎస్, డిజిపి, ఇంటిలిజెన్స్ చీఫ్‌లపై తీవ్ర స్థాయిలో మండిపడిందంటున్నారు. వారిని మౌఖి కంగా పలు అంశాలపై వివరణ అడిగిందం టున్నారు. ఎన్నికల్లో అభ్యర్థులుగా ఉన్నవారిపై దాడులు జరుగుతుంటే ఏం చేస్తున్నారు. శ్రీకాకుళం నుంచి కర్నూలు వరకు దాడులు జరుగుతుంటే నిఘా విభాగం ఏం చేసిందని ఎన్నికల సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిండంటున్నారు. సున్నిత పోలింగ్ కేంద్రాల దగ్గర ఏం జరుగుతుందో అవగాహన లేదా?, ఉండి పట్టించుకోలేదా? అని ప్రశ్నించింది. ఎన్నికల పోలింగ్ రోజు, మరుసటి రోజు రాష్ట్రంలో జరిగిన హింసాత్మక ఘటనలపై ఇసి అధికారులు ఆరా తీసారు. ముందస్తుగా ఉన్న ఇంటిలిజెన్స్ అధికారులు సమాచారాన్ని ఏ విధంగా క్రోడికరించుకున్నారని ఇసి ఆగ్రహం వ్యక్తం చేసింది. వీటన్నింటి సిఎస్, డిజిపి, ఇంటిలిజెన్స్ వివరణ ఇచ్చారంటున్నారు. ఆయా అంశాలపై వారు ఇచ్చిన వివరణ విషయంలో ఇసి తప్పుపట్టిం దంటున్నారు.

పోలింగ్ అనంతరం తిరుపతి, చంద్రగిరి పల్నాడు జిల్లా మాచర్ల, కారంపూడి, అనంతపురం జిల్లా తాడిపత్రి తదితర ప్రాంతాల్లో హింసాత్మక చర్యలు చోటు చేసుకున్నాయి. ఆయా ఘటనలకు సంబంధించి మాచర్ల ఎంఎల్‌ఎ పిన్నెల్లి రామ కృష్ణారెడ్డిని గృహ నిర్బంధంలో ఉంచారు. మంత్రి అంబటి రాంబాబు, తెనాలి ఎంఎల్‌ఎ అన్నాబత్తుల తదితరలను పోలీసులు గృహనిర్బంధంలో ఉంచారు. చంద్రగిరి టిడిపి అభ్యర్థి పులివర్తి నానిపై హత్యాయత్నం జరిగినట్లు టిడిపి ఆరోపణలు చేసింది. రాష్ట్రంలో పలు చోట్ల టిడిపి, వైకాంగ్రెస్ పార్టీ వర్గాల నడుమ కవ్వింపులు, ప్రతి కవ్వింపులు జరుగుతున్నాయి, ఘర్షణలు ముదురుతున్నాయి. టిడిపి, వైకాంగ్రెస్ పార్టీలు ఈ ఘటనలపై ఒకరిపై ఒకరు ప్రత్యారోపణలు చేసుకుంటూ పోలీసులకు ఫిర్యాదులు చేసారు. ఈ క్రమంలో కేంద్ర ఎన్నికల సంఘానికి తెలుగుదేశం, వైకాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేసారు. దీంతో కేంద్ర ఎన్నికల సంఘం స్పందించి, ఎపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపికి సమన్లు జారీ చేసింది. ఇసి ఆదేశాలను అనుసరించి ప్రత్యక్షంగా ఎపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపికి వివరణను ఇచ్చారు.

## వారం - వర్జ్యం

తేది : 17-05-2024, శుక్రవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
నవమి ఉ.8.49, పుబ్బ రా.9.17
వర్జ్యం తె.5.25-7.13
దు.ఉ.8.19-9.11,
2) మ.12.28-1.30
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమై ప్రశాంతత పొందుతారు. నూతన విద్యలపై ఆసక్తి కలిగి ఉంటారు.

**వృషభం :** కుటుంబ బాధ్యతలు పెరుగుతాయి. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు వుంటాయి.

**మిథునం:** బంధువులతో ఏర్పడిన తగాదాలు తీరుతాయి. ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు.

**కర్కాటకం :** దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకుంటారు. పుణ్య క్షేత్ర సందర్శనం చేసుకుంటారు.

**సింహం :** సోదరులు, మిత్రుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. ఊహించని అవకాశాలు లభిస్తాయి.

**కన్య :** చేపట్టిన పనులలో ఆటంకాలు తొలగుతాయి. వివాదాలకు, కోప తాపాలకు దూరంగా వుండండి.

**తుల :** సోదరులతో ఏర్పడిన వివాదాలు తీరి ప్రశాంతత పొందుతారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం.

**వృశ్చికం:** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. మిత్రుల ద్వారా శుభవార్తలు వింటారు.

**ధనుస్సు:** వృత్తి వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది. నూతన విద్యలపై ఆసక్తి చూపుతారు.

**మకరం :**వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. కీలక నిర్ణయాలలో స్వంత ఆలోచనలు శ్రేయస్కరం.

**కుంభం :** పాత మిత్రులను కలిసి సంతోషంగా గడుపుతారు. ఉద్యోగాలలో మంచి మార్పులు వుంటాయి.

**మీనం :** ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు. సన్నిహితుల సహాయ సహకారాలు అందుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

17-5pg3exHNWMJQE.qxd:17-5pg3exHNWMJQE.qxd 01/01/01 7:42 AM Page 1





# యానాంలో కౌంటింగ్‌కు ఏర్పాట్లు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 16, ప్రభాతవార్త : యానం నియోజకవర్గం యానం కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరి ఏకైక పార్లమెంటరీ నియోజకవర్గ స్థానానికి గత నెల 19న జరిగిన ఎన్నికకు సంబంధించి యానాం రీజియన్ ఓట్లు లెక్కింపు ప్రక్రియను ఈనెల 4న జరుగునుండటంతో సంబంధిత ఏర్పాట్లును చేస్తున్నారు. స్థానిక సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్ట్రాంగ్ రూమ్ వద్ద కౌంటింగ్‌కు సంబంధించి గ్రిల్స్, టేబుల్స్ ఏర్పాటు తదితర ఏర్పాట్లును గురువారం పరిపాలనాధికారి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మునిస్వామి పరిశీలించారు. ఇప్పటికే చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేశారు. అదేవిధంగా మొత్తం 10 టేబుల్స్‌ను ఏర్పాటు చేయనున్నారు. వీటిలో ఇవిఎంలు ఓట్లు లెక్కింపు, వివిప్యాట్లో స్లిప్ల లెక్కింపు తదితరమైనవి చేపట్టనున్నారు. 4వ తేదీ ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభమవుతుందని మొత్తం 4 రౌండ్ల లో అభ్యర్థుల ఓట్లు వివరాలు బహిర్గతమవుతాయన్నారు. అదేవిధంగా వివిప్యాట్ల లో మొత్తం బూత లో పోలైన ఓట్లులో 5శాతం స్లిప్పను లెక్కించనున్నారు.

## టిడిపి నేత కొనకళ్ల నారాయణకు అస్వస్థత.. ఆస్పత్రికి తరలింపు

విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి: కృష్ణా జిల్లా తెదేపా అధ్యక్షుడు, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ అస్వస్థతకు గురయ్యారు. గురువారం ఛాతీలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఆయన్ను ఆస్పత్రికి తరలించారు. మచిలీపట్నంలోని ఫేమ్ ఆస్ప తిలో ప్రాథమిక చికిత్స అందించారు. అనం తరం మెరుగైన వైద్యం కోసం విజయవాడలోని రమేశ్ ఆస్పత్రికి తరలించారు.

ప్రస్తుతం కొనకళ్ల నారాయణ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు.

# విష్ణు ఎస్ఆర్‌కెఆర్ కళాశాలల్లో కౌంటింగ్
## స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత



కలెక్టర్ సుమిత్ కుమార్

పభాతవార్త: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా:పశ్చిమ గోదావరి జిల్లాలోని 7 నియోజకవర్గాలు ఎంపి నియోజకవర్గానికి సంబంధించి ఓట్ల లెక్కింపు ప్రక్రియకు చర్యలు చేపట్టారు. జూన్ 4 మంగళవారం జరిగే సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపు నిర్వహణకు అధికారులు అన్నీ ఏర్పాట్లు చెయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. ఆచంట, పాలకొల్లు, నరసాపురం, తణుకు నియోజకవర్గాలకు సంబంధించి భీమవరం విష్ణు కళాశాలల్లోను, ఉండి, తాడేపల్లిగుడెం, భీమవరం నియోజక వర్గాలకు సంబంధించి ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళశాలలోను కౌంటింగ్ జరుగుతుందని ఇందుకోసం అవసరమైన ఏర్పాట్లు చేసామని తెలిపారు.స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేసామన్నారు.లెక్కింపు కళాశాలలో అవసరమైన భారీకేడ్లు ఏర్పాటు చేస్తున్నమన్నారు.

# ఎద్దుల పోట్లాటలో యువకుడు మృతి
## - మరో యువకుడికి గాయాలు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 16, ప్రభాతవార్త: రెండు ఎద్దులు పోట్లాట కారణంగా ఒక యువకుడు మృతిచెందడంతో పాటు మరో యువకుడికి తీవ్ర గాయాలైనట్లు గురువారం పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. తొండంగి మండలం అద్దరిపేటకు చెందిన ముత్తి దేవుడు (19), దానవాయిపేటకు చెందిన చింతకాయల నాగేంద్ర ద్విచక్ర వాహనంపై కాకినాడ వెళ్ళ్తున్నారు. కొత్తపల్లి మండలం పొన్నాడ శివారు మల్లిబోయిన వారి తోట గ్రామం వద్ద రెండు ఎద్దులు పోట్లాడకుంటూ ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇరువురికి అడ్డంగా రావడంతో వాటిని ఢీకొట్టారు. ఊహించని ప్రమాదం కారణంగా తీవ్ర గాయాలైన ఇరువురిని చికిత్స నిమిత్తం 108 అంబులెన్సులో కాకినాడకు తరలించారు. దేవుడిని కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు. తీవ్రంగా గాయపడిన నాగేంద్ర ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు ఎస్సై స్వామినాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ల్యాండ్ టైటలింగ్ యాక్టులో మార్పులు చేయాలి
## జై భారత్ పార్టీ అధ్యక్షుడు జె.డి.లక్ష్మీనారాయణ

అనకాపల్లి, మే 16, ప్రభాతవార్త ల్యాండ్ టైటలింగ్ యాక్టులో మార్పులు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని జై భారత్ నేషనల్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జె.డి.లక్ష్మీనారాయణ అన్నారు. అలాగే చట్టాలు ప్రజలకు మేలు చేసేలా దుర్మార్గులపై ఉక్కుపాదం మోపేలా ఉండాలని సూచించారు. అనకాపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని ల్యాండ్ టైటలింగ్ యాక్టుపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం ఏపిలో ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ అమలైతే సామాన్యులపై దుష్ప్రభావం చూపుతుందన్నారు. జ్యూడిషియరీ లేకుండా అధికారం అంతా ఎగ్జిక్యూటివ్ చేతుల్లో పెడితే రాజకీయ నాయకులు ఆడింది ఆట పాడింది పాటగా ఉంటుందన్నారు. ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ చట్టంలో మార్పులు చేయాల్సి ఉందన్నారు. దీనికి మేధావులైన న్యాయవాదులు పూనుకోవాలని సూచించారు. చట్టాన్ని వ్యతిరేకిస్తూ అనకాపల్లి బార్ ఆధ్వర్యంలో 100 రోజులు నిరసన చేపట్టడాన్ని అభినందించారు. అనంతరం ఇటీవల ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని అభినందించారు. అధ్యక్షులు ఎంజివిఎన్ కుమార్,సెక్రటరీ దుర్గారావు, ఉపాధ్యక్షులు రోజా, కోశాధికారి సందీప్, స్పోర్ట్స్ సెక్రటరీ మోహన్, లైబ్రేరియన్ జగపతి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు మల్లేష్, రామచంద్రరావు, నరసింహం, తేజ, లీలాలను కండువాతో అభినందించారు.

# రైల్వే భద్రతా పనులతో రైళ్ల నిర్వహణకు బ్రేక్

గుంతకల్లు రైల్వే, మే 16 ప్రభాతవార్త: తెలుగు రాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వే జో న్ పరిధిలో విజయవాడ, గుంటూరు, హైదరాబాద్ డివిజన్ల పరిధిలో జరుగుతున్న రైల్వే భద్రతా, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనుల కారణంగా ఆయా మార్గాలలో తిరిగే అనేక రైలు సర్వీసులను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విజయవాడ డివిజన్‌లో గుంటూరు- విశాఖపట్నం మధ్య తిరిగే నెంబర్ 17239/40 సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 27 వరకు రద్దు చేశామన్నారు. అలాగే విశాఖపట్నం నుంచి గుంటూరు మధ్య తిరిగే నెంబర్ 22701/02 ఉదయ్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లను, ఈ నెల 26 వరకు రాజమండ్రి-విశాఖపట్నం-రాజమండ్రి మధ్య తిరిగే నెంబర్07466/67 మెమో ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రద్దు చేశామన్నారు. అలాగే గుంటూరు డివిజన్ పరిధిలో జరుగుతున్న రైల్వే రోలింగ్ కారిడార్ బ్లాక్ సాంకేతిక పనుల కారణంగా ఈ నెల 31 వరకు నర్సాపూర్ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17282 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల జూన్ 1 వరకు నర్సాపూర్ వెళ్లే నెంబర్ 17281 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 31 వరకు హుబ్లీ నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 17329 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 17 నుంచి జూన్ 01 వరకు విజయవాడ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 17330 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 31 వరకు గుంటూరు నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 17251 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 17 నుంచి జూన్ 1 వరకు కాచిగూడ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17252 ఎక్స్‌ప్రెస్‌ను, కాచిగూడ-మెదక్-కాచిగూడల మధ్య తిరిగే నెంబర్ 07577/78 ప్రత్యేక ప్యాసింజర్ రైలు సర్వీసులను రద్దు చేశామన్నారు. అలాగే హైదరాబాద్ డివిజన్, డోన్-ఉందానగర్ సెక్షన్‌లోని దేవరకద్ర-కౌకుంట్ల స్టేషన్ల మధ్య చేపట్టనున్న రైలు మార్గం పనుల కారణంగా ఈ నెల 28 వరకు ప్రతి గురు, శని, ఆది మంగళవారాల్లో చేపట్టనున్న రైలు మార్గం పనుల కారణంగా, ఈ మార్గంలో తిరిగే గుంతకల్లు-కర్నూలు-కాచిగూడల మీదుగా బోధన్ వెళ్లే నెంబర్ 07671 మెమో ప్రత్యేక పాసింజర్ రైలును ఈ నెల 28 వరకు రద్దు చేశారు. అలాగే ఈ నెల 17 నుంచి 29 వరకు బోధన్ నుంచి కాచిగూడ-కర్నూలు మీదుగా గుంతకల్లు వెళ్లే నెంబర్ 07275 /07670 ప్రత్యేక మెమో ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను రద్దు చేశామన్నారు.

# పులివర్తి నానికి ఎంపి పరామర్శ



తిరుచానూరు, మే 16 ప్రభాతవార్త: టీడీపీ నాయకుడు పులివర్తి నానిపై దాడి నీచమైన చర్య అని ఎంపీ రఘురామకృష్ణంరాజు తెలిపారు. గురువారం గాయాలైన పులివర్తి నానిని ఆయన పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ ప్రశాంతమైన పుణ్యక్షేత్రం తిరుపతిలో ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమన్నారు. ఈవీఎం ఉన్న ప్రాంతానికి మారణాయుధాలతో రాగలిగారంటే రాష్ట్రం లో లా అండ్ ఆర్డర్ ఉందా.. లేదా..? అనిపిస్తుందన్నారు. ఈ చర్య ద్వారా వైసీపీ ఓటమి పరోక్షం గా అంగీకరించినట్లు ప్రజలు భావిస్తున్నా రని తెలిపారు. ఈ ఘటనపై చీఫ్ సెక్రటరీ, డీజీపీలను ఎన్నికల కమిషన్ పిలిచి వివరణ కోరింది. ఐ ప్యాక్ టీమ్‌కు ఇన్ని సీట్లు గెలవబోతున్నామని వాళ్లు చెప్పాల్సింది వీళ్లే వారికి చెబుతున్నారని తెలిపారు. టీడీపీకి 125 నుంచి 150 స్థానాల్లో గెలవబోతుందని, సీఎం 150కిపైగా వస్తాయని ఆయనకు ఆయనే ప్రకటించుకుంటున్నారు. ఈవీఎంలను ధ్వంసం చేస్తారని అనుమానం వచ్చిందన్నారు. ఈవీఎంల దగ్గర భద్రత పెంచాలని ఎలెక్షన్ కమిషన్‌కు లేఖ ద్వారా తెలియజేశామని, ఈవీఎంలను ధ్వంసం చేసి రీ పోలింగ్‌కు వెళ్లే ఆలోచనలో ఈ ఉన్మాదులు ఉన్నారని, అయితే ఎలెక్షన్ కమిషన్ ఈ ఘటనలను చాలా సీరియస్‌గా తీసుకుంటుందన్నారు. కడపలో షర్మిల గెలిచే అవకాశం ఎక్కువగా ఉందని, స్ట్రాంగ్ రూంలవద్ద ఈవీఎంలను భద్రంగా కాపాడాల్సిన బాధ్యత పోలీసులదేనన్నారు. ఉండిలో గెలుపు నాదే, పిఠాపురంలో పవన్‌కల్యాణ్‌కు 55 వేల మెజారిటీ వస్తుందన్నారు.

తిరుమల, మే 16ప్రభాతవార్తప్రతినిధి: వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి ప్రతినిత్యం భక్తులు సమర్పించే హుండీ కానుకల కరెన్సీ నోట్ల లెక్కింపుకు అవసరమైన యంత్రాన్ని దాత విరాళంగా అందించారు. ప్రతిరోజూ తిరుమల హుండీలో 4కోట్ల రూపాయల వరకు కానుకలు రూపంలో నగదు, నగలు భక్తులు సమర్పిస్తున్నారు. ఇలా వచ్చిన నగదులో నోట్లను వేరుచేసి లెక్కిస్తారు. ఇప్పుడు మరింత సులభంగా నోట్లను లెక్కపెట్టడానికి తిరుమలలోని పరకామణికి అవసరమైన 9.33లక్షలు రూపాయలు విలువైన యంత్రాన్ని కాకులూరు వసంత్‌కుమార్ దంపతలు విరాళంగా ఇచ్చారు. టిటిడి పరకామణి డిప్యూటీ ఇఒ మల్లీఖార్జున్‌కు దాతలు అందజేశారు. ఈ సందర్భంగా



దాతలకు ప్రత్యేక దర్శనం కల్పించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# తిరుపతి అలిపిరిలో మంటల్లో కారు దగ్ధం
## - తృటిలో తప్పిన ఘోర ప్రమాదం



తిరుమల, మే 16ప్రభాతవార్తప్రతినిధి: సాక్షాత్తు ఏడుకొండల వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు, చల్లనిచూపు ఉంటే ఎంతటి కష్టాలైనా, ప్రమాదాలైనా కొట్టుకుపోతాయనడానికి ఈ సంఘటన నిదర్శనం. నంద్యాల జిల్లాకు చెందిన ఓ కుటుంబం కులదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వచ్చారు. గురువారం ఉదయం స్వామివారిని దర్శించుకుని ఐదు మంది కుటుంబసభ్యులు తిరుగు ప్రయాణమయ్యారు. కారు తిరుమల ఘాట్ దిగి అలిపిరి వద్దకు చేరింది. టోల్‌గేట్ దాటుకున్న తరువాత తిరుపతికి వస్తుండగా గరుడ విగ్ర హం కూడలి వద్ద ఒక్కసారిగా కారు లో మంటలు లేచాయి. దీంతో కారు నడుపుతున్న డ్రైవర్ వెంటనే పక్కకు నిలిపివేశారు. లోపల ఉన్నవారిని దించేశాడు. అక్కడ నుండి పరు గులు తీశారు. పెద్ద ఎత్తున మంటలు లేవడంతో కారు పూర్తిగా దగ్ధమైంది. కారులోపల షార్కు సర్క్యూట్ కారణంగానే ఈ మంటలు వ్యాప్తి చెందినట్లు తిరుపతి అగ్నిమాపకశాఖ అధికారి తెలిపారు. మంటలు అదుపులోకి తీసుకు రాగ లిగినా కారు దగ్గమైంది. ప్రాణనష్టం లేక పోవ దంతో ఆ స్వామివారి దయగానే పేర్కొన్నారు.

# ఇంద్రకీలాద్రి హుండీ లెక్కింపుల్లో రూ.2కోట్లు

ఇంద్రకీలాద్రి, మే 16, ప్రభాత'వార్త' : దుర్గమ్మను దర్శించుకున్న భక్తులు హుండీల ద్వారా దుర్గమ్మకు రు.2కోట్ల 9 లక్షల 49 వేల 116లు కానుకలుగా సమర్పించినట్లు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావు గురువారం తెలిపారు. ఈ లెక్కింపుల్లో 434 గ్రాముల బంగారం, 4కెజిల 145 గ్రాముల వెండి తో పాటు 171 యుఎస్ఎ డాలర్లు, 50 మలేషియన్ రింగెట్లు, 5 ఇంగ్లాండ్‌పౌండ్లు, 115 ఆస్ట్రేలియన్ డాలర్లు, 10 కెనడా డాలర్లు, 110 యుఎఇ దిర్హమ్స్, 1 కువైట్ దీనార్, 66 సౌది రియాల్స్, 3.5 బహ్రైన్ దినార్లు, ఆన్‌లైన్ ద్వారా రు.45,010 లు లభించాయన్నారు. ఈ హుండీ లెక్కింపుల కార్యక్రమంలో వన్‌టౌన్ పోలీస్ అధికారులు, సిబ్బంది, భవానీ సేవాదారులు, ఆలయ సిబ్బంది, ఎస్‌పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

**- శ్రీ దక్షిణామూర్తి స్వామివార్లకు పూజలు:** దుర్గమ్మ ఆలయంలోని శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయంలో వేంచేసియున్న శ్రీ దక్షిణామూర్తి స్వామివార్లకు గురువారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ స్వామివారికి పూజలనంతరం ధూప, దీప నైవేద్యాలు సమర్ పించి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ గావించారు.

**- నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి గుంటూరుకు చెందిన ఆర్ కోటి సుధాకర్ కుటుంబ సభుయలు రు.1,01,116ల విరాళాన్ని గురువారం ఆలయ అధికారులకు అందించారు. వారికి వారికి దుర్గమ్మ దర్శనం, ప్రసాదం, శేషవస్త్రం, మెమంటోలను అధికారులందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- దుర్గమ్మ సేవలో న్యాయమూర్తులు:** దుర్గమ్మను గురువారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవి, ఆయన కుటుంబసభ్యులు దర్శించుకున్నారు. అలాగే హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి శ్యాంసుందర్ దుర్గమ్మను గురువారం దర్శించుకున్నారు.

# పులివర్తి నానిపై హత్యాయత్నం కేసులో 13 మంది నిందితులు అరెస్టు

తిరుపతి క్రైం, మే 16, ప్రభాతవార్త చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి ఈ నెల 14న జరిగిన హత్యాయత్నం కేసులో నిందితులైన 13 మందిని దర్యాప్తు అధికారి అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పి కృష్ణ కాంత్ పటేల్ పేర్కొన్నారు. ఈనెల 14వ తేదిన మధ్యాహ్నం 3 గంటల సమయంలో చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీసమేతంగా స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలన చేయుటకు వెళుతుండగా శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం మెయిన్ గేట్ వద్ద భాను కుమార్ రెడ్డి, గణపతిరెడ్డి, వారి అనుచరులు పులివర్తి నానిని అడ్డగించి వారిపై సమ్మెట, రాడ్లు, క్రికెట్ బ్యాట్లు, రాళ్లు, బీర్ బాటిళ్లతో దాడి చేశారు. ఈ దాడులలో పులివర్తి నాని గన్‌మెన్ అయిన ధరణి అడ్డుకునే ప్రయత్నం చేశారు.

అతనిపై కూడా సమ్మెటతో తీవ్రంగా దాడి చేశారు. రక్త గాయాలైన అతను తన ప్రాణ రక్షణ కోసం గాల్లోకి రెండు రౌండ్ల కల్పులు జరపడంతో ఏ1 భానుకుమార్ రెడ్డి, ఏ2 గణపతి రెడ్డి వారి అనుచరులు ముదిపల్లి జానకి ంరెడ్డి, జానయ్యగారి జయచంద్రారెడ్డి, పొదలకూరు కోదండమ్, బొక్కిసం చిరంజీవి, దండు పుష్పకాంత్ రెడ్డి, ఎద్దల భాస్కర్ రెడ్డి, కామసాని సాంబశివరెడ్డి, అప్పన్నగారి సుధాకర్ రెడ్డి, హరికృష్ణ, పసుపులేటి రాము, గోగుల కోటయ్య అలియాస్ కోటిలు ఘటనా స్థలం నుండి పారిపోయిన విషయం విధితమే.

# డయేరియా మరణంతో అధికారుల అప్రమత్తం

ప్రభాతవార్త: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా: డయోరియా సమస్యతో మరణించిన కుటుం బాన్ని ఐటిడిఎ కె.ఆర్.పురం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.సూర్యతేజ గురువారం సందర్శించారు. కుక్కునూరు మండలం దామర్లచర్ల పంచాయితీ లోని కుదుములతోవు గ్రామంలో డయోరియా రావడంతో వ్యక్తి మరణించాడు. ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.సూర్యతేజ అధికారులు,వైద్య బృందం గ్రామంలో తీసుకోవల్సిన చర్యలపై దృష్టి సారించారు.డయోరియో వ్యాప్తి చెందకుండా పారిశుద్యం పనులను చేపట్టారు.తాగునీరు ఏర్పాటుకు యుద్దప్రాతి పదికన చేతిపంపు ఏర్పాటు . చేయమ న్నారు .గ్రామంలో ఎవరికైన అనారోగ్య సమస్యలు తలెత్తితే గ్రామంలో ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంపు కు వచ్చి వైద్యసేవలు పొందాలని సూర్యతేజ కోరారు

# కరెన్సీ లెక్కింపు యంత్రం విరాళం

తిరుమల, మే 16ప్రభాతవార్తప్రతినిధి: వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి ప్రతినిత్యం భక్తులు సమర్పించే హుండీ కానుకల కరెన్సీ నోట్ల లెక్కింపుకు అవసరమైన యంత్రాన్ని దాత విరాళంగా అందించారు. ప్రతిరోజూ తిరుమల హుండీలో 4కోట్ల రూపాయల వరకు కానుకలు రూపంలో నగదు, నగలు భక్తులు సమర్పిస్తున్నారు. ఇలా వచ్చిన నగదులో నోట్లను వేరుచేసి లెక్కిస్తారు. ఇప్పుడు మరింత సులభంగా నోట్లను లెక్కపెట్టడానికి తిరుమలలోని పరకామణికి అవసరమైన 9.33లక్షలు రూపాయలు విలువైన యంత్రాన్ని కాకులూరు వసంత్‌కుమార్ దంపతలు విరాళంగా ఇచ్చారు. టిటిడి పరకామణి డిప్యూటీ ఇఒ మల్లీఖార్జున్‌కు దాతలు అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు ప్రత్యేక దర్శనం కల్పించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayIndia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

**టెండర్ ప్రకటన** PUB/0445

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజన్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్, హైదరాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ వారు క్రింది పనులకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ఓపెన్ టెండర్లు 10.06.2024న 11.30 గం. వరకు ఆహ్వానిస్తున్నారు.

టెండర్ తేది: 15.05.2024

క్ర.సం:-1, టెండర్ నం.: Y/SG/36/2024-25/02, పని పేరు: హైదరాబాద్ డివిజన్- సికింద్రాబాద్ (మినహా) DHNE (మినహా) మరియు సికింద్రాబాద్ (మినహా)-MUE (మినహా) సెక్షన్ మరియు హెడ్ క్వార్టర్స్ ప్రాంతం, మౌలాలీ, లాలాగూడ మరియు సికింద్రాబాద్ ప్రాంతాలు, టెలికాం ఆస్తులకు మరమ్మతులు చేయడం. సుమారు విలువ (రూ): 21470585.68, బయానా (రూ): 257400

సీనియర్ డివిజన్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్, హైదరాబాద్

టెండర్ ప్రకటన నం: 7-CWMLGDS-ET-2024-25 తేది: 11.05.2024 PUB/0446

CWM/LGDS భారత రాష్ట్రపతి తరపున టెండర్ నం.6-CWMLGDS-ET-2024-25కు ఇ-టెండర్లు కోరుతున్నారు. ముగింపు తేది: 03.06.2024న 11.00 గం. వద్ద, బిడ్డర్లు వారి ఒరిజినల్/సవరింపబడిన బిడ్స్‌ను ముగింపు తేదీ, సమయం వరకు మాత్రమే దాఖలు చేయగలరు. చేతి ఆఫర్లు ఈ టెండర్‌లకు అంగీకరించబడవు, మరియు అటువంటి ఆఫర్ వచ్చినా పట్టించుకోబడదు.

కాంట్రాక్టర్లు ఈ టెండర్‌కు టెండర్ డాక్యుమెంట్ ధర మరియు బయానా చెల్లింపు IREPS పోర్టల్‌పై అందుబాటులో ఉన్న నెట్ బ్యాంకింగ్, డెబిట్ కార్డ్, క్రెడిట్ కార్డ్ వగైరా వంటి ఆన్‌లైన్ చెల్లింపు పద్ధతుల ద్వారా మాత్రమే చెల్లింపు చేయడానికి అనుమతింపబడతారు. చేతి చెల్లింపులు డిమాండ్ డ్రాఫ్ట్, బ్యాంకర్స్ చెక్, డిపాజిట్ రిసీట్స్, FDR వగైరాలు ద్వారా అనుమతింపబడవు.

క్ర.సం:-1, టెండర్ నం: 7-CWM/LGDS-ET-2024-25 తేది: 11.05.2024, పని వివరణ: సికింద్రాబాద్, లాలాగూడ క్యారేజ్ వర్క్ షాప్ వద్ద కోచ్‌లలో బయో-టాయిలెట్ ట్యాంక్‌ల యొక్క POH అంటెషన్ పని, సుమారు ధర (రూ): 1,31,59,939.44 (రూపాయలు ఒక కోటి ముప్పై ఒక్క లక్షల యాభై తొమ్మిది వేల తొమ్మిది వందల ముప్పై తొమ్మిది మరియు నలభై నాలుగు పైసలు మాత్రమే), బయానా (రూ): 2,15,800/- (రూపాయలు రెండు లక్షల పదిహేను వేల ఎనిమిది వందలు మాత్రమే), పూర్తిచేయు కాలం: 24 నెలలు, ముగింపు తేది: 03.06.2024న 11.00 గం.

1. వెబ్‌సైట్ వివరాలు www.ireps.gov.in

2. టెండర్‌కు సంబంధించిన పూర్తి వివరాలు చూడడానికి వీలుగా ఏర్పాటు చేసిన నోటీస్ బోర్డ్ ఉండే చోటు. చీఫ్ వర్క్ షాప్ మేనేజర్ కార్యాలయం, క్యారేజ్ వర్క్ షాప్, లాలాగూడ, సికింద్రాబాద్-500017.

చీఫ్ వర్క్ షాప్ మేనేజర్, క్యారేజ్ వర్క్ షాప్, లాలాగూడ, సికింద్రాబాద్

ఇ-టెండర్ ప్రకటన నం: 07-2024, తేది: 15.05.2024 PUB/0447

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఇంజనీర్ / సమన్వయం / గుంతకల్ వారు క్రింది పనులకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

ముగింపు తేదీ & సమయం: 10.06.2024న 15.00 గం. వద్ద

క్ర.సం.:-1, టెండర్ నం: Engg-GTL-West-1595, పని వివరణ: SW:I:CRS/TPTY- రైల్వే బోర్డ్ ఆదేశాల పర్తింపుకు స్ప్రింగ్ షాప్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నెలకొల్పడానికి నిర్వహణ సౌకర్యాలు, ప్రకటింపబడిన విలువ రూ.లలో రూ.1,98,55,590.21 పైసలు, బయానా రూ.2,49,300.00 పైసలు

క్ర.సం.:-2, టెండర్ నం: Engg-GTL-South-1596, పని వివరణ: SW: II: CRS/TPTY- డీజిల్ జనరేటర్ సెట్ యొక్క పవర్ కార్స్ (LHB స్టాక్) మరియు ఆల్టర్నేటర్‌లకు నిర్వహణ సౌకర్యాలు. ప్రకటించబడిన విలువ రూ.లలో రూ.1,76,14,031.95 పైసలు, బయానా రూ.లలో రూ.2,38,100.00 పైసలు

ఏ సవరణ అయినా ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడును.

డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్), గుంతకల్

టెండర్ నం: GTL-EM-07-2024-25 తేది: 14.05.2024 PUB/0448

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ / నిర్వహణ/ గుంతకల్ వారు భారత రాష్ట్రపతి తరపున ఈ క్రింది పనులకు ఇ-టెండర్లు కోరతున్నారు.

టెండర్ నం:- GTL-EM-07-2024-25, గుంతకల్ డివిజన్-గుంతకల్ డివిజన్‌లో రైల్వే గూడ్స్ షెడ్ (12 నం.) వద్ద ప్రతిపాదిత లైటింగ్ ఏర్పాట్లు, సుమారు విలువ: రూ.7,35,96,184.11/-, బయానా: 5,15,000/-

ముగింపు తేదీ మరియు సమయం: 05.06.2024న 15.00 గం. వద్ద

టెండర్ బిడ్డింగ్ మరియు ఇతర వివరాలకు http://www.ireps.gov.in కు లాగిన్ అవ్వండి. టెండర్‌కు సంబంధించిన ఏ సవరణ అయినా ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడును.
గమనిక: ఇ-టెండర్‌లో పాల్గొనదలచిన/ బిడ్ టెండర్‌దారుడు చెల్లుబాటు కలిగిన DSC (డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్) కలిగి ఉండవలెను.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, నిర్వహణ, గుంతకల్

ఇ-టెండర్ ప్రకటన నం: 436/DRM/W/GNT PUB/0449

దిగువ సంతకందారులు క్రింద పేర్కొన్న పనులకు 07.06.2024 15:30 గం. వరకు ఇ-టెండర్లు కోరుతున్నాము

క్ర.సం.:-1, టెండర్ ID:- 2685, Sr. DEN/DEN:- West, పని వివరణ:- SW-I: DEN/West/GNT సెక్షన్‌లో మొత్తం 14.018 Tkm పొడవుకు రైల్ నవీకరణ (P) ద్వారా, SW-II: DEN/West/GNT సెక్షన్‌లో 1.78 Tkms మొత్తం పొడవుకు పూర్తి ట్రాక్ నవీకరణ (P). SW-III: DEN/West/GNT సెక్షన్‌లో 1.884 Tkm యొక్క మొత్తం పొడవుకు పూర్తి ట్రాక్ నవీకరణ(లు), SW-IV: DEN/West/GNT సెక్షన్‌లో 0.982 Tkm యొక్క మొత్తం పొడవుకు రైల్ నవీకరణ(లు) ద్వారా. SW-V: NDL యార్డ్ రోడ్ నం.4లో 0.99 కి.మీ యొక్క పొడవుకు స్లీపర్ నవీకరణ (P) ద్వారా సుమారు విలువ: రూ. 18283870/-, బిడ్ సెక్యూరిటీ: 241400/-

క్ర.సం.:-2, టెండర్ ID:- 2686, Sr. DEN/DEN:- West, పని వివరణ:- SW-I: ADEN/West/GNT సెక్షన్‌లో 44.197 Tkm మొత్తం పొడవుకు BCMచే బల్లాస్ట్ రాళ్లు నవీకరణ (మెయిన్ లైన్లు) ద్వారా, SW-II: ADEN/West/ GNT సెక్షన్‌లో 4.057 Tkm మొత్తం పొడవుకు మాన్యువల్‌గా బల్లాస్ట్ రాళ్ల నవీకరణ (లూప్ లైన్లు) ద్వారా, సుమారు విలువ: రూ.32713886/-, బిడ్ సెక్యూరిటీ: 313600/-

క్ర.సం.:-3, టెండర్ ID:- 2687, Sr. DEN/DEN:- West, పని వివరణ:- SW-I: ADEN/NDL సెక్షన్‌లో 12.705 Tkm మొత్తం పొడవుకు BCMచే బల్లాస్ట్ రాళ్లు నవీకరణ (మెయిన్ లైన్లు) ద్వారా, SW-II: ADEN/NDL సెక్షన్‌లో 9.842 Tkm మొత్తం పొడవుకు మాన్యువల్‌గా బల్లాస్ట్ రాళ్ల నవీకరణ (లూప్ లైన్లు) ద్వారా, సుమారు విలువ: రూ.18824248/-, బిడ్ సెక్యూరిటీ: 244100/-

క్ర.సం.:-4, టెండర్ ID:- 2688, Sr. DEN/DEN:- West, పని వివరణ:- SW-I: DEN/West/GNT సెక్షన్‌లో 57.433 Tkm మొత్తం పొడవుకు ఫిట్టింగ్స్ నవీకరణ ద్వారా, SW-II: DEN/West/GNT సెక్షన్‌లో టర్న్‌ఔట్ నవీకరణ (FS+TWS+WCMSC)-5 నం.లు, (FS+TWS)-1 నం.లు, SW-III: DEN/West/GNT సెక్షన్‌లో అభివృద్ధి చెందిన SEJs-30 నం.లతో SEJs యొక్క నవీకరణ, SW-IV: DEN/West/GNT సెక్షన్‌లో GJs-45 నం.లు యొక్క నవీకరణ, సుమారు విలువ: రూ.21578549/-, బిడ్ సెక్యూరిటీ: 257900/-

క్ర.సం.:-5, టెండర్ ID:- 2689, Sr. DEN/DEN:- North, పని వివరణ:- SW-I: ADEN/NLDA సెక్షన్‌లో 34.434 Tkm మొత్తం పొడవుకు రైల్ నవీకరణ (P) ద్వారా, SW-II: ADEN/NLDA సెక్షన్‌లో 16.536 Tkm మొత్తం పొడవుకు BCMచే బల్లాస్ట్ నవీకరణ (మెయిన్ లైన్) ద్వారా, SW-III: ADEN/NLDA సెక్షన్‌లో 8.355 యొక్క మొత్తం పొడవుకు మాన్యువల్‌గా బల్లాస్ట్ నవీకరణ (లూప్ లైన్స్) ద్వారా, SW-IV: ADEN/NLDA సెక్షన్‌లో 27.685 Tkm మొత్తం పొడవుకు ఫిట్టింగ్స్ నవీకరణ ద్వారా, SW-V: ADEN/NLDA సెక్షన్‌లో 7 నం.లు (FS+TWS+WCMSC) టర్న్‌వుట్ నవీకరణ ద్వారా, SW-VI: ADEN/NLDA సెక్షన్‌లో 16 నం.లు అభివృద్ధి చెందిన SEJsతో SEJs యొక్క నవీకరణ, సుమారు విలువ: రూ.52121267/-, బిడ్ సెక్యూరిటీ: 410600/-

క్ర.సం.:-6, టెండర్ ID:- 2690, Sr. DEN/DEN:- North, పని వివరణ:- SW-I: ADEN/North/GNT సెక్షన్‌లో 3.485 Tkm మొత్తం పొడవుకు రైల్ నవీకరణ (P) ద్వారా, SW-II: ADEN/North/GNT సెక్షన్‌లో 28.447 Tkm మొత్తం పొడవుకు BCMచే బల్లాస్ట్ నవీకరణ (మెయిన్ లైన్) ద్వారా, SW-III: ADEN/North/GNT సెక్షన్‌లో 9.566 Tkm యొక్క మొత్తం పొడవుకు మాన్యువల్‌గా బల్లాస్ట్ నవీకరణ (లూప్ లైన్స్) ద్వారా, SW-IV: ADEN/North/ GNT సెక్షన్‌లో 69.109 Tkm (అన్ని ఫిట్టింగ్స్) మరియు 22.576 Tkm (రబ్బర్ ప్యాడ్ మాత్రమే) మొత్తం పొడవుకు ఫిట్టింగ్ నవీకరణ ద్వారా, SW-V: ADEN/North/GNT సెక్షన్‌లో 13 నం.లు (FS+TWS+WCMSC) టర్న్‌అవుట్ నవీకరణ ద్వారా, SW-VI: ADEN/North/GNT సెక్షన్‌లో 15 నం.ల అభివృద్ధి చెందిన SEJs తో SEJs యొక్క నవీకరణ, SW-VII: ADEN/North/GNT సెక్షన్‌లో 49 నం.లు గ్లూడ్ జాయింట్స్ (GJ) యొక్క నవీకరణ, సుమారు విలువ: రూ.61152641/-, బిడ్ సెక్యూరిటీ: 455800/-

1. ఇ-బిడ్స్ ఆన్‌లైన్ దాఖలుకు చివరి తేది: 07.06.2024న 15:30 గం. వరకు. సవివర సమాచారానికి వెబ్‌సైట్: www.ireps.gov.in లాగాన్ అవ్వండి

2. తదుపరి ఏ సమాచారం/సవరణ ఇ-పోర్టల్ www.ireps.gov.in ద్వారా తెలియజేయబడును.

A0568 డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్), గుంటూరు

తదుపరి టెండరు నిబంధనలు/వివరములకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైటు http://www.ireps.gov.in ను లేదా www.scr.indianrailways.gov.in చూడవచ్చును.

## 19న రవూఫ్ కవితా సంపుటి "జాబిల్లి పుష్పం" ఆవిష్కరణ సభ

**గుంటూరు కల్చరల్,మే 16,ప్రభాతవార్త :**

ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ఆధ్వర్యంలో మే 19సాయంత్రం 6గంటలకు స్థానిక బృందావన్ గార్డెన్స్ లోని గుంటూరు జిల్లా సీనియర్ సిటిజన్స్ సర్వీస్ ఆర్గనైజేషన్ కార్యాలయంలో డాక్టర్ రవూఫ్ కవితా సంపుటి "జాబిల్లి పుష్పం" ఆవిష్కరణ సభ జరుగుతుందని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలపాక ప్రకాష్,కార్యదర్శి ఎస్ఎం సుభానీలు పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం అధ్యక్షుడు డాక్టర్ చిల్లర భవానీదేవి అధ్యక్షతన జరిగే ఈ సభలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్ పుస్తకావిష్కరణ,ప్రముఖకవి ప్రసాదమూర్తి పుస్తక సమీక్ష చేస్తారన్నారు.కార్యక్రమంలో అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షుడు పెనుగొండ లక్ష్మీనారాయణ,రచయిత కాట్రగడ్డ దయానంద్ పాల్గొంటారని సాహితీ ప్రియులందరూ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలపాక ప్రకాష్ కార్యదర్శి ఎస్.ఎం.సుభానీ లు తెలియజేశారు.

## పల్నాడులో వైసీపీ ఔట్ - మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి

**గుంటూరు విద్య,మే 16,ప్రభాతవార్త :**



పల్నాడు ప్రాంతంలో వైసీపీ భూస్థాపితం అయిందని మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి పేర్కొన్నారు.గురువారం ఉదయం స్థానిక విద్యానగర్‌లోని తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.పల్నాడు జిల్లాలో వైసీపీ ఓటమి తట్టుకోలేకే టిడిపి శ్రేణులపై వైసీపీ నేతలు దాడులకు దిగారన్నారు. గతకొంతకాలంగా ప్రశాంతంగా ఉన్న పల్నాడు ప్రాంతాన్ని వైసీపీ పాలనలో రావణకాష్టంగా మార్చారన్నారు.పల్నాడు ప్రాంతంలో గతంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని ఎవరు గెలిచినా,ఓడినా ఎటువంటి వివాదాల్లేకుండా సాఫీగా ఉండేయన్నారు.ఓటమిని జీర్ణించుకోలేకే వైసీపీ ఈ దఫా దాడులకు తెగబడ్డాయన్నారు.బలహీన వర్గాలక చెందిన తనను అర్ధరాత్రి జీవోల ద్వారా శాసనమండలి సభ్యునిగా తొలగించడం బలహీన వర్గాలను అవమానపరచడమేనని జంగా పేర్కొన్నారు.వైసీపీ హాయాంలో బలహీనవర్గాల ప్రజలు అన్ని విధాల దగాకు గురయ్యారన్నారు.ఎన్నికల ఫలితాల్లో కూటిమి ఘన విజయం సాధించి అధికారం చేపట్టడం తథ్యమన్నారు.వైసీపీకి దమ్ముంటే కూటమి విజయాన్ని అడ్డుకోవాలని జంగా కృష్ణమూర్తి సవాల్ చేశారు.

## ఓట్ల శాతం తగ్గడానికి తప్పుల తడకల ఓటర్ల జాబితాలే కారణం

**గుంటూరు కల్చరల్,మే 16,ప్రభాతవార్త :**

గుంటూరు నగరంలో ఓటర్ల శాతం తగ్గడానికి ఈసారి మాత్రం ఓటర్ల బద్ధకం,అనాసక్తి కారణాలు కావని తప్పుల తడకల ఓటర్ల జాబితాలే కారణమని అవగాహన సంస్థ విశ్లేషిస్తుంది.మిగతా అన్ని నియోజకవర్గాల్లో ఓటింగ్ 80శాతం ఉండగా గుంటూరు పశ్చిమ,తూర్పు నియోజకవర్గాల్లో 66శాతం మాత్రమే ఉండటానికి ఓటర్ల జాబితాల్లో స్థానికంగా ఉండనివారి పేర్లు తొలగించకపోవడమే కారణమని అవగాహన సంస్థ విమర్శిస్తుంది.అధికారులు డోర్ టు డోర్ తిరిగి ఓటర్ల జాబితాలను ప్రక్షాళనచేస్తే 20శాతం ఓటర్ల జాబితాల్లో పేర్లు తోలగించవచ్చన్నారు. పరిస్థితులు ఇలా ఉంటే ఓటింగ్‌కి రాలేదంటూ ఓటర్లపై నిందలు వేయడం తగదని అవగాహన సంస్థ ఖండిస్తుంది.

## మనస్సున్న కవి ఆత్రేయ

**గుంటూరు కల్చరల్,మే 16,ప్రభాతవార్త :**



ప్రేమకవి,మనసుకవి,మనస్సున్న కవిగా కీర్తించబడ్డ ఆత్రేయ రాసిన పాటలన్నీ అమృత గుళికలేనని అవగాహన మనమూ పాడుదాం రండి బృంద సభ్యులు నివాళులర్పించారు.అవగాహన సంస్థ కార్యాలయంలో మనసు కవి ఆచార్య ఆత్రేయ జయంతి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో అవగాహన సాంస్కృతిక కార్యక్రమాల కోఆర్డినేటర్ బిళ్ళా అశోక్ మాట్లాడుతూ సినిమా పాటల్లో తేలికైన పదాలతో ఎంతో బరువైన భావాలనైనా పలికించిన ఆత్రేయను సినీవేమన,అన వచ్చని, అపర శ్రీనాధుడు అనవచ్చన్నారు.గాయకులు డిటి సాయిబాబు మాట్లాడుతూ ఆత్రేయ నాటిక సినిమా పాటల రచయితగా నాలుగు దశాబ్ధాలపాటు తనదైన ప్రత్యేక శైలిని ప్రదర్శించారన్నారు. రచయిత్రి పింగళి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఆ త్రేయ కలం నుండి వెలువడిన సినీగీతాలు సగటు ప్రేక్షకుణ్ణి సైతం ఆనంద డోలికల్లో ఊయల లూగించాయన్నారు. కార్యక్రమానంతరం గాయకులు మల్లేశ్వరరావు,రాజశేఖర్,ఆయూబ్‌ఖాన్, వెంకటేశ్వరరావు లు ఆత్రేయ గీతాలను ఆలాపించారు.

## ఓటు వేయనివారు,దొంగోట్లు వేసినవారు సిగ్గుపడాలి

**గుంటూరు కల్చరల్,మే 16,ప్రభాతవార్త**

ప్రతిఒక రూ తప్పని సరిగా ఓటుహక్కు ఉపయోగించుకోవాలని ఇన్నాళ్ళుగా అందరూ అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నా కూడా ఓటువేసే అవకాశం ఉండి అసలు వేయకుండా ఉన్నావారు,తెలిసీ రెండు మూడు చోట్లకు వెళ్ళి ఓటు వేసినవారు సిగ్గుతో తలదించుకోవాలని అవగాహన సంస్థ విమర్శిస్తుంది.ఉన్నంతలో మంచి అభ్యర్థిని గుర్తించి ఓటు వేయాల్సిందని తను ఓటు వేయకపోవడం వలన ఐదేళ్ళు తప్పు చేశానన్న బాధను అనుభవించాల్సి వస్తుందని అవగాహన సంస్థ తెలియజేస్తుంది.

## రైల్వేలైన్ కోసం ప్రతి ఒక్కరూ గళం విప్పాలి

### : రైల్వేలైన్ సాధనసమితి కన్వీనర్ షేక్ సుభాని

**చిలకలూరిపేట,మే16,ప్రభాతవార్త**



చిలకలూరిపేట నియోజకవర్గానికి రైల్వేలైన్ కోసం ప్రతి ఒక్కరూ గళం విప్పాలని రైల్వేలైన్ సాధనసమితి కన్వీనర్ షేక్ సుభాని అన్నారు. గురువారం సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైల్వేలైన్ కోసం జరుగుతున్న ఉద్యమానికి ఇప్పటికే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు మద్దతు పలకటం శుభపరిణామని అన్నారు. రైల్వేలైన్ ఏర్పాటుతో పట్టణం శరవేగంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. పొగాకు ఆధారిత పరిశ్రమలు, గ్రానైట్ తదితర పరిశ్రమలకు పేట ఎంతో ప్రసిద్ధి చెందిందని, రైల్వేలైన్ ఏర్పాటుతో ఆయా పరిశ్రమలకు స్థానికంగానే ఎగుమతులకు అవకాశం ఏర్పడుతుందన్నారు. పట్టణానికి రైల్వే లైన్ అంశం రాష్ట్ర,జాతీయ స్థాయిలో తీసుకువెళ్లనున్నట్లు సుభాని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈ అంశంపై ప్రకటన చేసే విధంగా అన్నిపక్షాల నాయకులతో సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తమ ఈ పోరాటానికి చిలకలూరిపేట ప్రాంత ప్రజల మద్దతును సమీకరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన గుర్తు తెలియని వ్యక్తి ఆచూకి తెలిసిన వారు తెలియచేయండి - రూరల్ ఎస్ఐ జి రవికృష్ణ

**చిలకలూరిపేట,మే16,ప్రభాతవార్త**



మండలంలోని తాతపూడి బ్రిడ్జి వద్ద గురువారం తెల్లవారుఝామున జరిగిన ప్రమాదంలో గుర్తు తెలియన వ్యక్తిని గుర్తు తెలియని వాహనం తొక్కుకొని పోగా అతడిని 108 అంబులెన్స్‌లో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావడం జరిగిందన్నారు. చికిత్స పొందుతూ ఆ వ్యక్తి చనిపోయాడని రూరల్ ఎస్ఐ జి రవికృష్ణ తెలిపారు. అతని వయస్సు షుమారు 25నుండి 30 సంవత్సరముల మద్య ఉంటుందని,అతని ఆచూకి తెలిసిన వారు 9440900880 సెల్ నెంబర్‌ను సంప్రదించవలసినదిగా రూరల్ ఎస్ఐ జి రవికృష్ణ కోరారు.

## జాతీయ డెంగ్యూ దినోత్సవం

**రాజుపాలెం, మే 16 ప్రభాతవార్త :**




రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ కె.వెంకటకృష్ణకుమార్ ఆధ్వర్యంలో గురువారం డెంగ్యూ దినోత్సవాన్ని నిర్వహించారు. ఆరోగ్యంపై వివిధ సూచనలను ఆయన చేశారు. ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. ప్రజలందరి సహకారంతో డెంగ్యూ వ్యాధిని నివారిద్దామన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. దోమలను అరికట్టాలని, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. దోమతెరలను ఉపయోగించాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ వెంకట జీవనవరప్రసాదరావు, సౌజన్య,రమాదేవి, శిరీష బాయి, శివ, రాజ్యలక్ష్మి, తిరుపతమ్మ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఐటీఐలలో అడ్మిషన్లు ప్రారంభం

**మాచర్ల, మే 16 ప్రభాతవార్త:**

ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలలో మొదటి విడత అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలని ఆర్ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్‌బాబు కోరారు. దరఖాస్తుల గడువు జూన్ పదో తేదీ సాయంత్రం 5 గంటలకు ముగియనుందని చెప్పారు. పదో తరగతి పాస్ లేదా ఫెయిల్ అయిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అభ్యర్థులు జూన్ 18 నుంచి 26వ తేదీలోపు ఒరిజనల్ సర్టిఫికెట్లతో కౌన్సిలింగ్‌కు హాజరుకావాలన్నారు. మాచర్ల ఐటీఐ కళాశాలలో ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, ఎలక్ట్రానిక్ మెకానిక్‌తో డీజిల్ మెకానిక్ వెల్డర్ కోర్సుల్లో ఖాళీలు ఉన్నాయన్నారు. ఈ అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# అమరావతి వార్త



## జంగమహేశ్వరపాడులో ఘర్షణ అవాస్తవం

**దుర్గి, మే 16, ప్రభాతవార్త :**



దుర్గి మండలం జంగమహేశ్వరపాడులో ఇరువర్గాల మద్య ఘర్షణ జరిగి ఒకరు మృతి చెందారని వస్తున్న ప్రచారం అవాస్తమని దుర్గి ఎస్సై కోటయ్య అన్నారు. జంగమహేశ్వరపాడులో ఘర్షణలు జరిగి ఒకరు మృతి చెందారని వచ్చిన ప్రచారంపై ఎస్సై విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి వాస్తవాలను వెల్లడించారు. గ్రామంలో ఎటువంటి ఘర్షణలు జరగలేదని గ్రామానికి చెందిన ఒంటేలు వెంకమ్మ(50) గత ఐదు సంవత్సరాలుగా లో-బీపి సమస్యతో బాధపడుతుంది. బుధవారం కూడా ఆ సమస్యతోనే బాధపడుతూ చికిత్సకు దుర్గి ఆస్పుత్రికి వచ్చింది. ఆ విషయాన్ని గమనించని కొందరు గ్రామంలో ఇరువర్గాల మద్య ఘర్షణలు జరిగి ఒకరు మృతి చెందారని ప్రచారం చేశారన్నారు. అటువంటి ప్రచారాలను నమ్మవద్దన్నారు. ఒక విషయాన్ని వెల్లడించేటప్పుడు వాస్తవాలను గమనించాలన్నారు. తప్పుడు సమాచారంతో ప్రచారం చేస్తే కేసులు నమోదు చేయాల్సి వుంటుందని ఆయన హెచ్చరించారు.

## పోలింగ్ రోజున అల్లర్లకు పాల్పడిన వారిపై కఠినచర్యలు, శిక్షలు : కలెక్టర్, ఎస్పీ

**నరసరావుపేట, మే 16 ప్రభాతవార్త :**

సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజున అల్లర్లకు పాల్పడిన వారిపై వీడియోలు, ఫోటోలతో సాక్ష్యాధారాలతో సహా కఠిన చర్యలు,వారిపై నాన్ బెయిలబుల్ సెక్షన్లతో కేసులు నమోదు చేయడంతో పాటు వారిని కఠినంగా శిక్షించడం జరుగుతుం దని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అన్నారు. ఎస్పీ బిందు మాధవ్‌తో కలిసి ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలోనే అత్యధిక పోలింగ్ జరిగిన జిల్లాలలో మూడవ స్థానంలో పల్నాడు జిల్లా నిలిచిందని కలెక్టర్ తెలిపారు. నిర్భయంగా ఓటుహక్కును 10-15 పోలింగ్ స్టేషన్‌లలో అవాంఛనీయ సంఘటనలు జరిగినా లెక్క చేయకుండా ప్రజలు వినియోగించుకోవడం జరిగిందన్నారు. 86 శాతానికి పైగా పోలింగ్ జరిగిందని, 2019 కన్నా ఓట్ల శాతం ఒక శాతం అధికమన్నారు. ప్రస్తుతం వెబ్ కెమేరాలు పరిశీలిస్తున్నామని, ఇతర సాక్ష్యాలు సేకరించి బాధ్యులను శిక్షించడంతో పాటు ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పేందుకు అవసరమైన చర్యలను జిల్లాలో తీసు



కోవడం జరిగిందని కలెక్టర్ ఎల్.శివశంకర్ అన్నారు. ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ అల్లర్లకు పాల్పడిన వారిని వీడియో కెమేరాలు, ఫోటోలతో గుర్తించడం జరుగుతుందన్నారు. 250 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే సాక్ష్యాలతో 28 మందికి రిమాండ్ విధించడం జరిగిందన్నారు. 144 సెక్షన్ జిల్లాలో అమల్లో ఉందని, గుంపులు గుంపులుగా ఎక్కడా ఉండవద్దన్నారు. సమస్యాత్మక గ్రామాలలో అల్లర్లకు పాల్పడే ఏర్పాట్లు చేసుకున్న సమాచారం ఉంటే ఆ గ్రామాలను జల్లెడ పడుతున్నామన్నారు. ఈవిఎంలు ధ్వంసం చేసినవారిపై ఐదు కేసులు రిజిస్ట్రేషన్ జరిగిందని, నిందితులను అదుపులోకి తీసుకున్నామన్నారు. పిన్నెల్లి, కారంపూడి ఇతర గ్రామాలలో రేంజ్ ఐజీ త్రిపాఠి ఆదేశాల మేరకు కార్డన్ సెర్చ్ నిర్వహించి రాళ్ళు,పెట్రోల్ బాంబులకు సంబంధించిన మెటీరియల్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. జిల్లాలో ప్రశాంత వాతావరణం కోసం 600 మంది ప్రత్యేక పోలీసులు, ఏడు కంపెనీల ఆర్మ్‌డ్ ఫోర్స్,12 ప్లాటూన్‌ల ఏపిఎస్‌పి పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని, ప్రజలు సహకారం అందించాలని ఎస్పీ బిందుమాధవ్ కోరారు.


## పర్యావరణ పరిరక్షణపై లోపిస్తున్న శ్రద్ధ..కనుమరుగు అవుతున్న భారీ వృక్షాలు

...వాతావరణంలో మార్పులతో వైరస్ జ్వరాలు

...పెరుగుతున్న ధ్వని కాలుష్యం ...తగ్గుతున్న వర్షపాతం

...విలవిలలాడుతున్న గ్రామీణ ప్రాంతవాసులు

**యడ్లపాడు, మే 16, ప్రభాతవార్త :**



పర్యావరణ పరిరక్షణలో లోపిస్తున్న శ్రద్ధ కారణంగా రానున్నకాలంలో ప్రాణికోటికి తీవ్ర ముప్పు ఏర్పడే అవకాశం రానున్నది. విచక్షణా రహితముగా వృక్షాల నరికివేత, రోజురోజుకు భారీగా పెరిగిపోతున్న వాహనాలు, ఫ్యాక్టరీలు ప్రకృతిలోకి వెదజల్లుతున్న విషవాయువుల కారణంగా గాలిలో బొగ్గుపులుసు వాయువు శాతం పెరుగుతున్నది. నేడు(5) 16వ నెంబరు జాతీయ రహదారిపై వేలాదిగా పయనిస్తున్న వాహనాల కారణంగా ధ్వని కాలుష్యం ఏర్పడి రహదారి ప్రక్కన నివశించేవారికి అనారోగ్య పరిస్తితులు నెలకొంటున్నాయి. ఖాళీ ప్రదేశాలు, బీడు భూములు, పచ్చికబైళ్ళు తగ్గిన కారణంగా గత 10 సంవత్సరాలలో యడ్లపాడు ప్రాంతములో గరిష్ట వర్షపాతం నమోదు కావటంలేదు. సమీప భవిష్యత్‌లో వర్షపాతం తగ్గి పంటలు పండే పరిస్తితులు ఉండవేమోనన్న అనుమానంలో రైతాంగం అందోళన చెందుతున్నారు. ప్రతి వేసవిలోను తీవ్రస్థాయిలో నీటి ఎద్దడి ఏర్పడుతున్నది. నిత్యం శబ్దకాలుష్యంతో పలురకాల కొత్త కొత్త వైరస్ జ్వరాలు ప్రజలను పీడిస్తున్నాయి. వాతావరణంలో సంభవిస్తున్న పేనుమార్పులు వచ్చి సమతుల్యత లోపించిన కారణంగానే ఈ రకమైన సమస్యలు ఉద్భవిస్తున్నాయి. చెట్లను పెంచాలని ప్రభుత్వం ఎన్నో ప్రణాళికలను ప్రకటించిన అచరణలో మాత్రం కట్టుదిట్టమైన చర్యలు తీసుకొలేక పోతున్నదని పలువురు వాపోతున్నారు. ప్రభుత్వ స్థలాలు, పాఠశాలలో ఉన్న పెద్ద పెద్ద వృక్షాలు, రహదారుల వెంబటి వున్నటువంటి వాటిని నరికివేసి కైంకర్యం చేసుకుంటున్నా ఏవరూ పట్టిపట్టనట్లు వున్నటువంటి స్తితి నెలకొని ఉన్నది. మండల పరిధిలో సుమారు విస్తీర్ణం 15,708 హెక్టార్లు కాగా అడవులు సుమారు వెయ్యి హెక్టార్లలో సంతరించుకోని వున్నాయి. వాతావరణ పరిరక్షణలో చెట్ల ప్రాముఖ్యాన్ని రైతాంగం కూడా అంతగా శ్రద్ధ చూపించటం లేదు. రోజు రోజుకు పెరిగిపోతున్న జనాబా, సాగు విస్తీర్ణం కొరత కారణంగా గ్రామాలల్లో ప్రస్తుతం పచ్చిక బైళ్ళకూడా కానరావడంలేదు. నేడు వాగులు, వంకలును సైతం దున్ని సాగుకు అనువుగా తయారు చేసుకుటుంన్నారు. ప్రాణకోటికి జీవనాధారమైన గాలిలో నత్రజని 78శాతం, అక్సిజన్ 21శాతం, బొగ్గుపులుసు వాయువు 0.03శాతం మాత్రమో వుండాలి. రవాణా వాహనాలు, పెద్ద పరిశ్రమల వల్ల వెలువడే పోగలో బొగ్గుపులుసు శాతం అధికంగా వుంటుంన్నది. వాతావరణంలో సమతుల్యతలు లోపించిన కారణంగానే వర్షాలు తగ్గుముఖం పట్టాయని శాస్త్రవేత్తలు తెలుపుతున్నారు. గ్రామీణ ప్రాంతములో నేటికి వంటచెరకు నిమిత్తం కలపనే వాడుతున్నారు. "చెట్లను పెంచితే అది నిన్ను రక్షిస్తుంది" అనే నినాదాన్ని ఇచ్చిన ప్రభుత్వం అచరణలో రాకపోవటం భాధాకరం. ఇక నైన గ్రామాల్లోని బంజరు భూములు, ఖాళీ అసైన్డ్ భూములలో, రోడ్ల ప్రక్కన చెట్లను పెంచవలసిన పరిస్థితులు నెలకొనివున్నది.

## క్షయ నిర్మూలనా లక్ష్యాన్ని చేరుకోవాలన్నదే ఉద్దేశం

### : డాక్టర్ కె అర్జునరావు

**యడ్లపాడు, మే 16, ప్రభాతవార్త**



ప్రాథమిక అరోగ్య కేంద్రాలలోని అన్ని వైద్య అరోగ్య కేంద్రాలలో 2025వ సంవత్సరం నాటికి టిబి అంటే క్షయ వ్యాధి నిర్మూలన లక్ష్యాన్ని చేరుకోవడానికి వీలుగా బిసిజి వ్యాక్సిన్ ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టటం జరిగిందని అంధ్రప్రదేశ్ వైద్య అరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె అర్జునరావు తెలిపారు. ఈ సందర్భంగా అయన మండల కేంద్రం యడ్లపాడు గ్రామంలోని ప్రాథమిక అరోగ్య కేంద్రంలోని అధికారులతో గురువారం చర్చించి అనంతరం కేంద్రంలోని నిల్వలను పరిశీలించారు. తదుపరి క్షేత్రస్థాయిలో పరిశీలనా అనంతరం వంకాయలపాడు గ్రామంలోని అరోగ్య కేంద్రంలో నిర్వహించుతున్న వ్యాక్సిన్ పంపిణీ విధానాన్ని పరిశీలించి అనంతరం విచ్చేసిన గ్రామస్థులతో మాట్లాడారు. ఈ వ్యాక్సిన్ 60సంవత్సరాలు పైబడిన పెద్దలందరికీ మరియు 18సంవత్సరాలు కంటే ఎక్కువ ఉన్నవారిలో మొదటగా గత అయిదు సంవత్సరాలలో టిబి వ్యాధికి గురైనవారు, వ్యాధి గ్రస్థుల కుటుంబీకులకు బాడీ మాస్ ఇండెక్స్ 18కేజీలు లేదా చదరపు మీటర్ కన్నాతక్కువ ఉన్నవారికి పొగత్రాగు అలవాటు ఉన్నవారికి, మధుమేహ వ్యాధి ఉన్నవారికి ముఖ్యంగా వేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం యడ్లపాడు మండల పరిధిలో 464మంది బిసిజి వ్యాక్సిన్ వేయించుకున్నట్లు తమ అంగీకారం తెలిపినవారిని వారికి వివిధ అరోగ్య కేంద్రాలలో వ్యాక్సిన్ వేయటం జరుగుతుందని పల్నాడు జిల్లా వ్యాధినిరోధిక టీకాల అధికారిని బి గీతాంజిలి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఎమ్ ప్రభాకరరావు, పి భరద్వాజ్, ఎస్ పున్నారావు, సిహెచ్‌వో వి రాజశేఖర్, బి గంగానమ్మ, అరోగ్య పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి నాయకులే లక్ష్యంగా అరాచక మూకల దాడులు

- ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలి
- జనసేన నాయకుడు పెంటేల బాలాజీ డిమాండ్

**చిలకలూరిపేట, మే 16 ,ప్రభాతవార్త**



ఎన్నికల అనంతరం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో హింసాయుత పరిస్థితులు నెలకొనడం, విధ్వంసకర సంఘటనలు చెలరేగటం, కూటమికి చెందిన వ్యక్తులు గాయపడటం అత్యంత భాదకరమని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్, ఉంగుటూరు నియోజకవర్గ పరిశీలకులు పెంటేల బాలాజీ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత కూడా వైసిపి రాక్షసమూకల రక్తదాహం తీరలేదని అన్నారు. రాష్ట్రంలో అనేకచోట్ల తీవ్రస్థాయిలో హంసాకాండకు వైసిపిమూకలు పాల్పడ్డాయని తెలిపారు. వైసిపి నాయకులకు కొంతమంది అధికారులు, పోలీసులు అనుకూలంగా వ్యవహరించారని బాలాజీ ఆరోపించారు. ఎన్నికలకు ముందే సమస్యాత్మక పోలింగ్ బూత్‌లను గుర్తించి ఆయా గ్రామాల, పట్టణాల పరిధిలో ముందస్తుగా ప్రత్యేక బలగాలు దించడం, పరిస్థితులు అదుపులోకి తెచ్చేందుకు తగిన పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయడం సాధారణంగా జరుగుతుందని, కానీ ప్రస్తుత పరిస్థితులు గమనిస్తే అందుకు భిన్నంగా ఉందన్నారు. వివాదాలు, ఘర్షణలను అదుపుచేయలేకపోయారని, అనేక ప్రాంతాలలో ఓటువేసిన వారికి రక్షణ కరువైందన్నారు. ఐదేళ్ల హింసా రాజకీయాలకు ప్రజలు సోమవారమే స్వస్తి పలికారని, జూన్4న ఓట్ల లెక్కింపు మొదలయ్యాక రెట్టింపు మూల్యం చెల్లించాల్సి ఉంటుందని బాలాజీ హెచ్చరించారు. దాడులకు పాల్పడుతున్న వారిపై ఎన్నికల సంఘం తక్షణమే చర్యలు తీసుకోవాలని బాలాజీ డిమాండ్ చేశారు.

## అభ్యర్థుల్లో ఉత్కంఠ

- అభ్యర్థుల గెలుపుపై ఎవరి అంచనాలు వారివే
- గెలుపు ఓటములపై జోరుగా చర్చ
- పోలింగ్ సరళిపై ఆరా తీస్తున్న అభ్యర్థులు
- వచ్చే నెల 4పైనే అందరి దృష్టి

**కారంపూడి, మే 16 ప్రభాతవార్త:**

పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల పోరు ముగిసినప్పటికీ అభ్యర్థుల్లో ఉత్కంఠ మాత్రం వీడలేదు. ఓటర్ల తీర్పు ఎలా ఉంటుందోనన్న ఆందోళన కనిపిస్తుంది. అనుచరుల ద్వారా నియోజకవర్గంలోని మండల, గ్రామస్థాయిలో నమోదైన పోలింగ్ సరళిపై ఆరా తీస్తున్నారు. పోలింగ్ బూత్‌ల వారీగా ఎన్ని ఓట్లు వచ్చాయో ఆరా తీస్తున్నారు. తమకు సంబంధించిన బూత్ ఏజెంట్లు, అనుచరుల ద్వారా లెక్కలను చేపిస్తున్నారు. నియోజకవర్గ పరిధిలోని 2,62,404 మంది ఓటర్లు ఉండగా 2,19,766 ఓట్లు పోలయ్యాయి. వీరిలో పురుషులు 1,08,328 కాగా, 1,11,428 మంది మహిళలు ఉన్నారు. 83.75 శాతం పోలింగ్ నమోదైంది. పోలింగ్ బూత్‌ల వారీగా వివరాలను తీసుకుంటూ ఒక అంచనాకు వస్తున్నారు. గెలుపు ఓటములపై నిర్ణయం తీసుకోవడంతోపాటు ఏ పోలింగ్ బూత్ పరిధిలో తమకు ఎన్ని ఓట్లు పడ్డాయి, ఎక్కడ తక్కువ వచ్చాయో తెలుసుకుంటున్నారు. నేతలు సర్వే ఏజెన్సీలు, ఇతర మార్గాల ద్వారా తెలుసుకుంటూ ఏయే వర్గాలు తమకు అండగా ఉన్నాయో చూసుకుంటూ పూర్తిస్థాయిలో అంచనా వేస్తున్నారు. 2024 ఎన్నికల్లో గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. పోలింగ్ శాతం పెరగడం వల్ల కూటమి అభ్యర్థులు తెలుగుదేశం, జనసేన, బీజేపీ, వైఎస్సార్‌సీపీ నేతలు ఇప్పటికే ఒక అంచనాకు రాగా, ఓటరు నాడి పూర్తిగా స్పష్టం కాకపోవడంతో కౌంటింగ్‌నాడు తేలనుండటంతో అప్పటివరకు వేచి చూసే ధోరణి అవలంభిస్తున్నారు.



### పెరిగిన పోలింగ్ శాతంపై అభ్యర్థుల అంచనా

ఈ అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెరిగింది. గత ఎన్నికల కంటే పోలింగ్ పెరగడం వల్ల తెలుగుదేశం, వైఎస్సార్‌సీపీ తమకు లాభిస్తుందని భావిస్తున్నారు. ఎవరికి వారే అంచనాకు వస్తున్నారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గత నాలుగుసార్లు మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందారు. వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధితో నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదిస్తారని 2024 ఎన్నికలు గెలుపునకు నాంది అని ధీమా వ్యక్తం చేస్తున్నారు. తన సొంత టీమ్‌తో ఎన్నికల సర్వేను అంచనా వేశారు. కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి ఒక్క అవకాశం కల్పించాలని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఎన్నికల సమయంలో ప్రచారంలో తెలిపారు. పోలింగ్ బూత్‌ల వారీగా అంచనాలు వేశారు. తమకు దగ్గరగా ఉన్న నేతలతో అన్ని మండలాలు, గ్రామస్థాయిలో పోలింగ్ బూత్‌ల వారీగా వివరాలు తీసుకొని ఎంత పోలింగ్ జరిగిందో అంచనాకు వస్తున్నారు. ఏయే వర్గాలు ఏ పార్టీకి ఎక్కువగా పట్టం కట్టారో ముందే కొంతమేరకు అంచనా వేశారు. ఏజెన్సీల ద్వారా ఎంత శాతం తమకు ఓట్లు వస్తాయో అంచనా వేశారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు గెలుపుపై ధీమాగా ఉన్నారు.



### పోలింగ్ సరళిపై ఆరా

పోలింగ్ ప్రక్రియ పూర్తి కావడంతో నియోజకవర్గంలోని నేతలు కూడా ఒక అంచనాకు వస్తున్నారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ, వైఎస్సార్‌సీపీ నేతలు తమ పరిధిలో ఎంత పోలింగ్ జరిగిందో ఆరా తీయడంతోపాటు తమ పార్టీలకు ఎన్ని ఓట్లు పోలింగ్ బూత్‌ల వీరీగా వచ్చాయో ఒక అంచనాకు వస్తున్నారు. ఆ అంచనాకు అనుగుణంగా గెలుపు ఓటములపై అంచనా వేస్తున్నారు. ఈ ఎన్నికల్లో పోలింగ్ ఎక్కువగా జరగడంతో క్యాడర్ కూడా గెలుపుపై ఆశతో ఉన్నారు. పోలింగ్ పెరగడం వల్ల తెదేఆ, వైఎస్సార్‌సీపీ నేతలు కూడా కొంతమేర ఆందోళనలో ఉన్నారు. మహిళా ఓటర్లు ఎక్కువగా పోలింగ్ కేంద్రాలకు తరలిరావడం వల్ల ఎవరికి లాభిస్తుందో పూర్తిస్థాయిలో అంచనాకు రాలేకపోతున్నారు. కొన్నిచోట్ల గెలుపు ఓ టములపై క్రిందిస్థాయిలో క్యాడర్ కూడా స్పష్టతకు రాలేకపోతున్నారు. బరిలోఓ ఉన్న అభ్యర్థులు కూడా లెక్కలు వేయడంతోపాటు సర్వే ఏజెన్సీలు నిఘా వల్ల ఏజెన్సీలు ఇచ్చిన నివేదికల ఆధారంగా ఒక అంచనా వేసుకుంటున్నారు. ఎవరు గెలవనున్నారో ఎవరు ఈ ఎన్నికల్లో ఎక్కువ మెజార్టీ రానుందో, ఎవరికి ప్రజలు పట్టం కట్టాలో జూన్ 4న నిర్వహించనున్న పోలింగ్ కౌంటింగ్‌తో తేలనుంది.

8 tera page .qxd:8 tera page .qxd 01/01/01 7:46 AM Page 1



# 'బుక్కా ఫకీర్ణ్ టీజర్ విడుదల!

యుక్తా ఆర్ట్ పతాకంపై అనిల్, నందిని, హీరో హీరోయిన్లుగా అనిల్ వాటుపల్లి స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న యాక్షన్ ఎంటైర్టైనర్ 'బుక్కఫకీర్ణ్ పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం జూన్ నెలలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ టీజర్ను విడుదల చేసింది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత అనిల్ వాటుపల్లి మాట్లాడుతూ ఇదొక డిఫరెంట్ యాక్షన్ ఎంటర్టైన్. ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తుంది. అన్ని



హంగులతో జూన్ నెలలో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నాము' అన్నారు. అనిల్ నందిని, త్రివేణి, స్వాతి, చిత్రం శ్రీను, వెంకీ రామచంద్ర, రాజేంద్ర, లోబో తదితరులు నటించిన ఈ చిత్రానికి కెమెరా: ఎమ్.ఎస్ కిరణ్ కుమార్ పబ్లిసిటీ డిజైనర్: వంశీ కిరణ్, పి.ఆర్ఓ: ఓ.బి.వీరబాబు, కో ప్రొడ్యూసర్స్: కె.పవన్ కుమార్, పొడ్యుసర్ అండ్ వాటుపల్లి అనిల్.

# థియేటర్లు బంద్ చేయాలనుకోవడం కరెక్ట్ కాదు: నట్టికుమార్

'తెలంగాణ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ ఉన్నట్లుండి శుక్రవారం నుంచి సినిమా థియేటర్స్ను తాత్కాలికంగా మూసివేసేందుకు నిర్ణయించడం షాక్కు గురి చేసింద్ని అని సీనియర్ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటర్ నట్టికుమార్ అన్నారు. హైదరాబాద్లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్లో ఆయన మాట్లాడుతూ, థియేటర్లలో ఆక్యుపెన్సీ తగినంత లేని కారణంగా థియేటర్స్ బంద్ చేస్తున్నట్టు ఆ అసోసియేషన్ వారు చెబుతున్నారు. జూన్ 27వ తేదీ కల్కి సినిమా రిలీజ్ అయ్యేంత వరకు చిన్న సినిమాల రిలీజ్లో ఉన్నాయి. ఎన్ని కల హడావుడి అనే దేశమంతా నేను అడిగేది ఒక్కటే, మీరేలా ఒక్కరే నిర్ణయం తీసుకుంటారు. నోటీసు పీరియడ్ అనేది ఉంటుంది కదా! అలాగే ఫిలిం ఛాంబర్, నిర్మాతల మండలి వంటి వారితో చర్చించి, నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఉన్నట్లుండి, (శుక్రవారం) నుంచి థియేటర్స్ మూస్తే ఇబ్బందికరం.



మీ వల్ల నిర్మాతలకు, మల్టీప్లెక్స్లకు కూడా ఇబ్బందే.. నిర్మాతలు కంటెంట్ సిద్ధం చేసుకున్నాక ఇలాంటి చర్యలు నష్టం కలిగిస్తాయి. ప్రేక్షకులు దీనివల్ల ఒటిటిలకు ఇంకా అలవాటుపడతారు. మరలా థియేటర్స్ ఓపెన్ చేసినా ఆడియన్స్ వస్తారా? ఒక్కసారి ఆలోచించాలి. ఒకపని చేద్దాం కల్కికి, పుష్ప2, ఒజి, దేవర వంటి పెద్ద సినిమాలకు మాత్రమే థియేటర్స్ ఓపెన్ చేసి, చిన్న సినిమాలు మనకు అవసరం లేదు అని చెప్పడమేనా మీ ఉద్దేశం? పదిరోజులు థియేటర్లు బంద్ అనడంలో మీ ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు. నేను ఒక ఎగ్జిబిటర్ ఉన్నారు. థియేటర్ వారి బాధలు ఏమిటో నాకు కూడా తెలుసు. కానీ మనం తీసుకునే నిర్ణయం అందరూ మెచ్చదగినదిగా ఉండాలి అని నా అభిప్రాయం. ఇప్పటికైనా వెంటనే అత్యవసర జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి, దీనిపై అందరికీ ఆమోదయోగ్యమైన మంచి నిర్ణయం తీసుకోవాల్ని అని స్పష్టం చేశారు.

# దక్షిణ ట్రైలర్ టెర్రిఫిక్గా ఉంది: డైరెక్టర్

మంత్ర, మంగళసినిమాలతో తెలుగు చలన చిత్ర రంగంలో లేడీ ఓరియెంటెడ్ మూవీస్కి ట్రెండ్ క్రియేట్ చేసిన డైరెక్టర్ ఓషో తులసిరామ్ మళ్లీ 'దక్షిణ్ణ మూవీతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. కల్ట్కాన్సెప్ట్స్ మూవీ బ్యానర్ నిర్మాణంలో అశోక్ షిండే నిర్మాతగా కబాలి ఫేమ్సాయి దన్షిక కథానాయకిగా మహాభారత్ మర్డర్స్ ఫేమ్ రిషవ్ బసు మరొక ముఖ్యపాత్రలో నటించారు. ఇటీవల విడుదల చేసిన ఈ చిత్ర గ్లిమ్స్కు



విశేష స్పందన లభించింది. లేటెస్ట్గా ఈ మూవీ ట్రైలర్ను ప్రముఖ దర్శకులు బుచ్చిబాబు ఈ సందర్భంగా డైరెక్టర్ బుచ్చిబాబు మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో నన్ను బయటపెట్టిన ట్రైలర్ ఇదే అని మళ్లీ తులసి రామ్గారు టాలీవుడ్కి మరో ట్రెండ్ సెట్టర్ సైకో థ్రిల్లర్ని దక్షిణ సినిమాతో ఇవ్వబోతున్నారు అంటూ అభినందించారు.




# 'దిమాక్ కిరికిర్లి టీజర్ విడుదల

ఉస్తాద్ రామ్పోతినేని, సెన్సేషనల్ డైరెక్టర్ పూరిజగన్నాథ్ తమ మ్యాసీవ్ బ్లాక్ బస్టర్ ఇస్మార్ట్ శంకర్ సీక్వెల్తో అలరించబోతున్నారు. టైటిల్ సూచించినట్లుగా 'డబుల్ ఇస్మార్ణ్ చిత్రం ప్రీక్వెల్కు రెట్టింపు మ్యాడ్ నెస్గా ఉండబోతుంది. డైనమిక్ స్టార్ రామ్కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మేకర్స్' డబుల్ ఇస్మార్ణ్ దిమాక్ కిరికిరి విడుదల చేశారు. హైదరాబాద్లోని ఒక ల్యాబ్లో ఉన్న హీరో పాత్రను తన చుట్టూ ఉన్న కొంతమంది శాస్త్రవేత్తలతో వివరించే వాయిస్ ఓవర్తో టీజర్ ప్రారంభమైంది. రామ్ ఉస్తాద్ ఇస్మార్ట్ శంకర్ అలియాస్ డబుల్ ఇస్మార్ట్గా అదరగొట్టారు.



కావ్యథాపర్ కథానాయికగా పరిచయమైంది. సంజయ్ దత్ బిగ్బుల్గా పవర్ఫుల్ ఎంట్రీ ఇచ్చాడు. రామ్ డబుల్ ఇస్మార్ట్ని రెట్టింపు నైపుణ్యంతో అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు. అతని ఎనర్జిటిక్ యాక్టింగ్, ఆన్ స్కీన్ చరిష్మా ఎక్స్ట్రార్డినరీగా వుంది. సంజయ్దత్ స్టైలిష్ గెటప్ ఉన్నప్పటికీ డెడ్లీ విలన్ పాత్రను పోషిస్తున్నారు. మణిశర్మ నేపథ్యం మూడ్ని ఎలివేట్ చేస్తుంది. స్టెప్పా మార్, కిరికిరీ సౌండ్స్ మాస్ హిస్టీరియాను పెంచుతాయి. చివరి భాగంలో శివ సౌండ్ డివోషనల్ టచ్ ఇచ్చింది. డబుల్ ఇస్మార్ట్ తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషలతో విడుదల కానుంది. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: పూరి జగన్నాథ్, నిర్మాతలు: పూరి జగన్నాథ్, ఛార్మికౌర్, బ్యానర్: పూరి కనెక్ట్స్, సిఇఒ: విష్ణు రెడ్డి, సంగీతం: మణిశర్మ, సినిమాటోగ్రఫీ, నామ్ కె.నాయుడు, జియాని జియాన్నెలి, స్టంట్స్ డైరెక్టర్, కేచ, రియల్ సతీష్.

# 'విద్యావాసుల అహాన్ణకు అనూహ్య స్పందన

ఏటర్నిటీ ఎంటర్టైన్మెంట్ బ్యానర్, మహేష్ దత్తా, లక్ష్మి నవ్య నిర్మాతలుగా వస్తున్న విద్యావాసుల అహం మే 17న అహలో రిలీజ్ కాబోతుంది. ఈ సినిమాకి మనికాంత్ గెల్లి దర్శకత్వం వహించారు. రాహుల్ విజయ్, శివాని వీరిద్దరూ విద్యావాసులుగా ఏ మాత్రం వారి అహాన్ని తగ్గించుకోకుండా ఎలా పెళ్లైన కొత్త కాపురాన్ని లీడ్ చేస్తున్నారు. చివరికి ఆ ఈగోస్ నుండి ఎలా బయటకి వచ్చారు అనే కథతో, ఇంటరెస్టింగ్ టైటిల్తో 'విద్యావాసుల అహాన్ణ వివాహం అని క్రియేటివ్గా వచ్చేలా టైటిల్ డిజైన్ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో డైరెక్టర్ మనికాంత్ గెల్లి మాట్లాడుతూ.. కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్. వెంకీ స్క్రిప్ట్ రాయడం వలనే నేను సినిమా చేయగలిగాను, అందరికన్నా ఎక్కువ సపోర్ట్ నాకు కళ్యాణీ మాలిక్గారు ఇచ్చారు. ఆయనే హీరోయిన్ని సజెస్ట్ చేశారు. నా డిపార్టుమెంటుకి థాంక్స్ అండి, ఎటువంటి అహం లేకుండా మేమే మీ ఇంటికి వస్తున్నాం. హీరోరాహుల్ మాట్లాడుతూ, ఇదొక చిన్నక్యూట్ ఈగోస్ ఉండే ఫన్ఫిలిం.



సరదాగా హాయిగా సమ్మర్లో ఇంట్లో ఎసి వేసుకుని ఆహాలో హ్యాపీగా ఫ్యామిలీతో చూసే సినిమా. ఒకరోజు ఫ్లైట్లో ఉన్నప్పుడు, మనికాంత్కాల్ చేసిన, పీడిఎఫ్ సెండ్ చేశాడు. టైటిల్ చాలా గమ్మత్తుగా అనిపించింది. అప్పటికప్పుడు చదివి కథ నచ్చి ఒకే చెప్పేశాను.

శివాని మాట్లాడుతూ, 2 సంవత్సరాల నుండి ఈ టీమ్తో అనుబంధం ఉంది. ఆహాలో ఆల్రెడీ కోట బొమ్మాలి వచ్చింది. ఇప్పుడు నా విద్యావాసుల అహం కూడా ఆహాలోనే వస్తుంది, నాకు నిజంగా ఆహా ఒక్కలక్కీప్లాట్ ఫారం. నాకు మనికాంత్ కథ చెప్పినప్పుడు హీరోఎవరని అడిగాను. రాహుల్ విజయ్ అన్నారు. అంటే కథ బాగుంటుంది అని అర్థమైంది. అలా లాస్ట్ రెండు సంవత్సరాలుగా రాహుల్తోనే వర్క్ చేశాను. ఏ మాత్రం ఈగో లేని వ్యక్తి రాహుల్.

# 'సత్యభామ్ణ క్వీన్ ఆఫ్ మాసెస్ రెడీ

'క్విన్ ఆఫ్ మాసెస్ణ కాజల్ అగర్వాల్ లీడ్ రోల్లో నటిస్తున్న సినిమా 'సత్యాభామ్ణ నవీన్ చంద్ర అమరేందర్ అనే కీలక పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని అవురమ్ ఆర్ట్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. 'మేజర్ణ్ చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. క్రైమ్ థ్రిల్లర్ కథలో దర్శకుడు సుమన్ చిక్కాల రూపొందించారు. 'సత్యాభామ్ణ సినిమా త్వరలోగ్రాండ్ థియేట్రికల్ రిలీజ్కు వస్తోంది. ఈ రోజు హైదరాబాద్లో 'సత్యభామ్ణ సినిమా మ్యూజికల్ ఈవెనింగ్ ఘనంగా నిర్వహించారు. హీరోయిన్ కాజల్ అగర్వాల్ మాట్లాడుతూ, 'సత్యభామ్ణ మ్యూజికల్ ఈవెనింగ్ జరుపుకోవడం హ్యాపీగా ఉంది. 'వెతుకు వెతుక్ణ.. నాసోలో సాంగ్, ఈ పాట చేస్తున్నప్పుడు ఎంజాయ్ చేశాం. సత్యభామగా నటించడం ఛాలెంజ్గా అనిపించింది. ఇలాంటి క్యారెక్టర్ నా కెరీర్లో చేయడం తొలిసారి. మా సినిమాలో ఎమోషన్, డ్రామా, పవర్ ఫుల్ నెస్ అన్నీ ఉన్నాయి. 'సత్యభామ్ణ మీ అందరికీ నచ్చుతుందని మనస్ఫూర్తిగా నమ్ముతున్నారు. ఈ సినిమా నా కెరీర్లో ఓ స్పెషల్ ప్రాజెక్టుగా భావిస్తున్నా.

'వెతుకు వెతుక్ణ..పాటను ఆస్కార్ విజేత, ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి పాడటం విశేషం. ఈ పాటకు చంద్రబోస్ సాహిత్యాన్ని అందించారు. అమ్మాయిలపై జరుగుతున్న హత్యాయత్నాల నేపథ్యంలో, బాధిత యువతలను చూసి చలించిపోతుంది పోలీస్ ఆఫీసర్ సత్యభామ. ఆ నెరస్థులను పట్టుకోవడానికి సిద్ధమవతుంది. ఆ సందర్భంలో వచ్చే పాట ఇది.వెతుకు వెతుకు నిరాశలో వెతుకు, కాంతి కొరకు నిశీధిలోనే వెతుకు అంటూ ఇన్స్పైర్ చేసేలా



సాగుతుందీపాట. నటీనటులు: కాజల్ అగర్వాల్, ప్రకాష్ రాజ్, నవీన్ చంద్ర, తదితరులు. టెక్నికల్ టీమ్: బ్యానర్: అవురమ్ ఆర్ట్, స్క్రీన్ ప్లే, మూవీ ప్రెజెంటర్: శశి కిరణ్ తిక్క, నిర్మాతలు: బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపెల్లి,కో ప్రోడ్యూసర్-బాలాజీ, సినిమాటోగ్రఫీ- బి.విష్ణు, సీఈవో-కుమార్ శ్రీరామనేని సంగీతం: శ్రీ చరణ్ పాకాల, పిఆర్ఒ: జేఎస్కే మీడియా. (సురేష్-శ్రీనివాస్) దర్శకత్వం: సుమన్ చిక్కాల.

# 'ప్రేమించొద్ణు టీజర్ లాంచ్

శిరిన్ శ్రీరామ్ కేఫ్ బ్యానర్పై అనురూప్ రెడ్డి, దేవా మలిశెట్టి, సారిక, మానస ప్రధాన పాత్రలో నటించిన చిత్రం ప్రేమించొద్దు. శిరిన్ శ్రీరామ్ దర్శక నిర్మాణంలో సినిమా రూపొందుతోంది. బస్తీ నేపథ్యంలో సాగే యూత్ఫుల్ ప్రేమ కథాంశమిది. ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. పాన్ఇండియా చిత్రం 5 భాషల్లో నిర్మించారు. ఈ చిత్రం తెలుగు వెర్షన్ జూన్ 7న విడుదల చేస్తున్నారు. ఈ మూవీ అందరికీ నచ్చుతుంది. జూన్ 7 మా సినిమా రాబోతుంది. అందరూ చూడండి అన్నారు. అందరు చూడండి. దర్శక నిర్మాత శిరిన్ శ్రీరామ్ మాట్లాడుతూ, మేం చిత్రాన్ని ఐదు భాషల్లో తెరకెక్కించాం. ఏ భాషలో స్క్రీనింగ్ చేసినా కూడా స్ట్రైయిట్ ఫిల్మ్ అనేలా ఉందని ప్రశంసించారు. నాకు ఎంతగానో సహకరించిన టీంకు థాంక్స్.



హీరో అనురూప్ రెడ్డి మాట్లాడుతూ, బంధూక్, శేఖర్ గారి అబ్బాయి అనే సినిమాలు చేశాను. నాకు మూడో చిత్రం.ఎన్నో కష్టాలు పడి సినిమాను తీశాం. జూన్ 7 రాబోతుంది. ఇలాంటి కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలు ఆదరించాలి. మా సినిమాను ఆడియోన్స్ సపోర్ట్ చేయండన్నారు. నటి సంతోషి మాట్లాడుతూ, మూవీ చాలా బాగా వచ్చింది. నాకు మంచి క్యారెక్టర్ను ఇచ్చారు. హీరో, దర్శకులు ఎంతో సహకరించారు అని అన్నారు.

నటి సోనాలి గర్జె మాట్లాడుతూ నాకు ఈ చిత్రం ఎంతో ప్రత్యేకం. హీరోయిన్గా నటించడమే కాకుండా దర్శకశాఖలో పనిచేశారు. ప్రస్తుత పరిస్థితులకు తగ్గట్టుంటుంది. నాకు ఇంతమంచి పాత్ర ఇచ్చినందు దర్శక నిర్మాతలకు థాంక్స్. అందరూ థియోటర్లో చూడండి. నటి మానస మాట్లాడుతూ, షార్ట్ ఫిల్మ్ ద్వారా సినిమాల్లోకి వచ్చాను. నాకు ఈచిత్రం మంచి క్యారెక్టర్ ఇచ్చారు. మెచ్యూర్డ్ అమ్మాయి. కష్టాల్లో తోడు ఉండే స్నేహితురాలి పాత్రలో కనిపిస్తాను.అందరూ మా సినిమా చూసి సక్సెస్ చేయండ్ణిఅని అన్నారు. నటినటులు: అనూప్ రెడ్డి, దేవా మలిశెట్టి, సారిక, మానస, యశ్వంత్ పెండ్యాల, సంతోషి తాళ్ల, సోనాలి గర్జె, లహరి జులురి, శ్రద్ధా సాయి, వల్లీ శ్రీ గాయిత్రి, లక్ష్మికాంత్ దేవ్, తదితరులు. సాంకేతిక వర్గం: రచన, ఎడిటింగ్,నిర్మాత, దర్శకత్వం -శిరిన్ శ్రీరామ్, మ్యూజికల్ ప్రోగ్రామింగ్ -జునైద్ కుమార్, బ్యాగ్రౌండ్ స్కోర్- కమ్రాన్, సాంగ్స్ కంపోజింగ్- చైతన్య స్రవంతి, సినిమాటోగ్రఫీ అండ్కలర్-హర్ష కొడాలి, స్క్రీన్ప్లే - షిరిన్ శ్రీరామ్, రాహుల్ రాజ్ వనం, అసోసియేషన్ డైరెక్టర్: సోనాలి గర్జె, పబ్లిసిటీ డిజైన్-అజయ్ (ఏజ ఆర్ట్) వి.ఎఫ్.ఎక్స్, వి.అంబికా విజయ్, లోకేషన్ సౌండ్- మహేష్ పాశం,డబ్బింగ్: ఇంజనీర్ -అనూప్ చౌదరి, సూపర్వైజింగ్ ప్రొడ్యుసర్: నిఖిలేష్ తొగరి, పిఆర్ఓ-చంద్ర వట్టి కూటి, మోహన్ తుమ్మల.

# 'పురుషోత్తముడు' థియేట్రికల్ టీజర్ లాంచ్

రాజ్ తరుణ్ హీరోగా నటిస్తున్న న్యూ మూవీ పురుషోత్తముడు. ఈ చిత్రాన్ని శ్రీదేవి ప్రొడక్షన్స్ బ్యానర్పై డా.రమేష్ తేజావత్, ప్రకాష్ తేజావత్ ప్రతిష్టాత్మకంగా భారీ బడ్జెట్తో నిర్మిస్తున్నారు. ఈచిత్రంతో హాసిని సుధీర్ హీరోయిన్గా పరిచయమవుతున్నారు. ఈ కార్యక్రమంలో హీరోరాజ్ తరుణ్ మాట్లాడుతూ, మా మూవీ టీజర్ రిలీజ్ కార్యక్రమానికి వచ్చిన మీడియా, గెస్టులకు థ్యాంక్స్. మేమిద్దరం ఒక్క చూపుతో సీన్ ఎలా ఉండాలో కన్వే చేసుకునే వాళ్లం. మా కాంబినేషన్ చూపులు కలిసిన శుభవేళ అనుకోవచ్చు. మా టీమ్ అందరికీ థాంక్స్ అన్నారు.

నిర్మాత ప్రకాష్ తేజావత్ మాట్లాడుతూ, పురుషోత్తముడు సినిమా టీజర్ మీకు నచ్చిందనే ఆశిస్తున్నాను. త్వరలో ట్రైలర్ను కూడా రిలీజ్ చేయబోతున్నారు. యాక్టర్ రచ్చ రవి మాట్లాడుతూ, మంచి కథా కథనాలతో, ప్యాడింగ్ ఆర్టిస్టులతో పురుషోత్తముడు సినిమా మీ ముందుకు రాబోతోంది. మా ప్రొడ్యూసర్స్ చాలా మంచి వాళ్లు వాళ్లకు సంచుల నిండా డబ్బులు ఈ సినిమాతో మిగలాలని కోరుకుంటున్నా.

నటుడు ఆకెళ్ల గోపాలకృష్ణ మాట్లాడుతూ, పురుషోత్తముడు మంచి విందు భోజనం లాంటి సినిమా. ప్రకాష్ రాజ్, రమ్యకృష్ణ, మురళీ శర్మ,బ్రహ్మానందం లాంటి పెద్ద నటీనటులతో మాలాంటి వాళ్లు కలిసి నటించే అవకాశం ఈ సినిమా కల్పించింది. లిరిసిస్ట్ బాలాజీ మాట్లాడుతూ, ఈ సినిమా పాటలు రాసే అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్ రామ్భీమన గారి థ్యాంక్స్ సినిమా షూటింగ్ టైమ్లో ఆయనకు యాక్సిండెంట్ జరిగింది. ఆయినా పట్టుదలతో ఈ సినిమా పూర్తి చేశారు. అందరికీ నచ్చేలా సినిమాను రూపొందించారు.

డైరెక్టర్ వీరశంకర్ మాట్లాడుతూ, రామ్ భీమనతో మాట్లాడితే పెద్ద విద్యావేత్తలా అనిపిస్తాడు. పురుషోత్తముడు టీజర్ చూస్తే



రామ్ భీమన బీ, సీసెంటర్స్ ఆడియోన్స్కు కూడా రీచ్ అయ్యేలా ఈ సినిమాను రూపొందించాడని తెలుస్తోంది. యాక్టర్ రాజా రవీంద్ర మాట్లాడుతూ, డైరెక్టర్ రామ్ భీమన గారు నాకు ఈ కథ చెప్పినప్పుడు ఇంప్రెస్ అయ్యాను. షూటింగ్ చేస్తున్నప్పుడు కూడా డైరెక్టర్ చాలా కూల్గా ఉండేవారు.

నిర్మాత డా.రమేష్ తేజావత్ మాట్లాడుతూ, సినిమా నిర్మించాలని 30 ఏళ్ల కిందట అనుకున్నాను. పురుషోత్తముడు సినిమా కథను దర్శకుడు రామ్ భీమనగారు చెప్పగానే వెంటనే నచ్చి ప్రొడక్షన్స్టార్ట్ చేశాం. దర్శకుడు రామ్ భీమన మాట్లాడుతూ, ఒక సినిమా అనేక ఇబ్బందులు దాటుకుని రిలీజ్ వరకు రావడం సంతోషకరమైన విషయం. ఈ మూవీ టీజర్ లాంచ్ చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. నటీనటులు: రాజ్తరుణ్, హాసినీ సుధీర్, ప్రకాష్రాజ్, మురళి శర్మ, రమ్యకృష్ణ, బ్రహ్మానందం, విరాన్ ముత్తం శెట్టి, ముకేష్ ఖన్నా, ప్రవీణ్, బ్రహ్మాజీ, రాజా రవీంద్ర, సత్య తదితరులు. టెక్నికల్ టీమ్-ఎడిటింగ్-మార్తాండ్ కె. వెంకటేష్, సినిమాటోగ్రఫీ -పీజీ విందా,మ్యూజిక్ - గోపీసుందర్, సాహిత్యం- చంద్రబోస్, రామజోగయ్య శాస్త్రి,చైతన్య ప్రసాద్, బాలాజీ, పూర్ణాదారి, పబ్లిసిటీ డిజైనర్- ధని ఏలే, బ్యానర్- శ్రీ శ్రీదేవి ప్రొడక్షన్స్. నిర్మాతలు- డా. రమేష్ తేజావత్, ప్రకాష్ తేజావత్, పీఆర్ఓ సురేష్ కొండేటి, రచన, దర్శకత్వం:రామ్భీమన.

17-5pg 9.qxd:17-5pg 9.qxd 01/01/01 7:54 AM Page 1



# నిద్రలో చెమట పడుతోందా..



వేడి వాతావరణం, గాలి ప్రసరణ సరిగ్గా లేకపోవడం, ఒంట్లో వేడి ఎక్కువగా ఉండడం.. ఇలాంటప్పుడు చెమటలు పట్టడం సర్వసాధారణం. అయితే కొంతమందికి వాతావరణం చల్లగా ఉన్నప్పటికీ రాత్రుళ్లు నిద్రలో విపరీతంగా చెమటలు పడుతుంటాయి. చిన్న సమస్యే కదా అని చాలామంది ఈ విషయంలో నిర్లక్ష్యం చేస్తుంటారు. కానీ ఇది వివిధ రకాల అనారోగ్యాలకు సంకేతమని హెచ్చరిస్తున్నారు నిపుణులు. సమస్య తీవ్ర రూపం దాల్చకముందే మేల్కొని వైద్యుల్ని సంప్రదించడం ఉత్తమమని చెబుతున్నారు. మరి ఇంతకీ రాత్రుల్లు ఉన్నట్లుండి చెమటలు ఎందుకు పడతాయి? తెలుసుకుందాం..

**ఇవి కారణం కావచ్చు!...** రాత్రుళ్లు నిద్రలో చెమటలు పడుతున్నాయంటే కొన్ని ఆరోగ్య సమస్యలు అందుకు కారణం కావచ్చంటున్నారు నిపుణులు.

**హైపర్ థైరాయిడిజం....** థైరాయిడ్ గ్రంథి జీవక్రియలతో పాటు ఇతర శారీరక విధులు నిర్వర్తించడంలో



సమర్థంగా పనిచేస్తుంది. అయితే ఇది అత్యంత చురుగ్గా మారినప్పుడు హైపర్ థైరాయిడిజం బారిన పడతాం. ఫలితంగా శరీం వేడికి తట్టుకోలేక చెమటలు పడుతుంటాయి.

**ఒత్తిడి, ఆందోళన...** ఉన్నట్లుండి ఒక్కోసారి ఒత్తిడి, ఆందోళనలకు గురవుతాం. వాటి ప్రభావం మెదడు, శరీరంపై పడుతుంది. నిద్రలో చెమటలు పట్టడానికి ఇదీ ఒ కారణమే !

**మానసిక రుగ్మతలు :** కొన్ని రకాల మానసిక రుగ్మతలున్నప్పుడు మనసులో ఒక రకమైన యాంగ్జైటీ, ఆందోళన మొదలవుతుంది. ఇది నిద్రలో చెమటలు పట్టేలా చేస్తుంది.

**మెనోపాజ్...** 40 దాటిన మహిళల్లో రాత్రుళ్ల నిద్రలో చెమటలు పడుతున్నాయంటే. వారు మెనోపాజ్‌కు చేరువవుతున్నారనడానికి సూచనగా భావించ వచ్చంటున్నారు నిపుణులు.

⊙. టివి/హెచ్ఐవి, లుకేమియా.. వంటి సమస్యలు న్నప్పుడు ఉన్నట్లుండి శరీరంలో ఉష్ణోగ్రత పెరిగి పోతుంటుంది. ఇది రాత్రుళ్ల చెమటకు దారి తీస్తుంది.

⊙యాంటీ డిప్రెసెంట్స్, యాంటీ రెట్రోవైరల్స్ హైపర్‌టెన్షన్ మందులు వాడడం వల్ల చెమట గ్రంథుల్ని నియంత్రించే మెదడు భాగాలపై ప్రతికూల ప్రభావం పడుతుంది. ఫలితంగా నిద్రలో చెమటలు పడుతుంటాయి.

⊙ కెఫీన్ ఎక్కువగా ఉండే పదార్థాలు మితిమీరి తీసుకోవడం వల్ల కూడా రాత్రుళ్ల చెమటలు పట్టే అవకాశం ఎక్కువంటున్నారు నిపుణులు.

**ఈ జాగ్రత్తలు తీసుకోవాల్సిందే !..**

అయితే రాత్రి పూట నిద్రలో చెమటలు పట్టడమనేది తరచూ తలెత్తినా, దీంతో అసౌకర్యంగా అనిపించినా ఆలస్యం చేయకుండా నిపుణుల్ని సంప్రదించాలి. తద్వారా సమస్యేంటో తెలుసుకొని.. చికిత్స తీసుకోవాలి. దీంతో పాటు కొన్ని జాగ్రత్తలు పాటించడం వల్ల కూడా ఈ సమస్య నుంచి ఉపశమనం పొందచ్చు. ⊙ మెనోపాజ్‌కు దగ్గరవుతున్న, మెనోపాజ్‌లో దశలో ఉన్న మహిళలు ఆహారంలో పలు మార్పులు చేర్పులు చేసుకోవాలి. ఈ క్రమంలో మసాలా, కారం.. వంటివి దూరం పెట్టాలి.

⊙. బరువును అదుపులో ఉంచుకోవడం వల్ల కూడా రాత్రుళ్ల చెమట సమస్యను తగ్గించుకోవచ్చు. ఇందుకోసం నిపుణుల సలహా మేరకు పోషకాహారం తీసు కుంటూనే.. వ్యాయామాలు చేయడం ముఖ్యం. ⊙ కెఫీన్, మసాలాలు, కొవ్వులు ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు, చాక్లెట్.. వంటి వాటిని ఎంత దూరం పెడితే అంత మంచిది. ⊙. నిద్రించే ప్రదేశం చల్లగా ఉండేలా చూసుకోవాలి. అలాగే చల్లదనాన్ని పంచే పరుపులు, దిండ్లకు ప్రాధాన్యమివ్వడం ముఖ్యం. ⊙ కొన్ని రకాల మందుల వల్ల ఈ సమస్య ఎదురవుతోందని గమనిస్తే వాటికి ప్రత్యామ్నాయంగా ఇతర మందులేవైనా వాడచ్చేమో నిపుణుల్ని అడిగి సలహా తీసుకోవడం మంచిది.

⊙. మానసిక ఒత్తిళ్లు, ఆందోళనల్ని తగ్గించుకునేందుకు నిచ్చిన పనులు చేయడం, ఆహారంలో అవసరమైన మారునపలు చేసుకోవడం మంచిది. ▯

# ఐరాస సదస్సులో మన మహిళా సర్పంచ్‌లు!

ఓట్ల కోసం వాగ్దానాలు చేయడం, గెలిచాక వాటిని విస్మరించడం.. రాజకీయాల్లో ఇలాంటివి షరా మామూలే! కానీ ప్రజలకిచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ప్రజా సేవలోనే నిమగ్న మయ్యారు ముగ్గురు మహిళా సర్పంచ్‌లు. తమ సేవా నిరతితో గ్రామాభివృద్ధికి, మహిళా సాధి కారతకు పాటుపడుతున్నారు. ఈ నాయకత్వ లక్షణాలే వారికి ఐక్యరాజ్యసమితి సదస్సులో పాల్గొనే అరుదైన అవకాశం కల్పించాయి. ఐరాస జనాభా ఏది ఆధ్వర్యంలో నిర్వహించే ఓ సదస్సులో పాల్గొని ప్రసంగించనున్నారు ఈ నేపథ్యంలో ఆ ముగ్గురు మహిళా సర్పంచ్‌ల గురించి తెలుసుకుందాం.. !

**ఎవరా ముగ్గురు? ......**

న్యూయార్క్‌లోని ఐరాస ప్రధాన కార్యాలయంలో ఐక్యరాజ్యసమితి జనాభా నిధి ఆధ్వర్యంలో 57వ 'యునైటెడ్ నేషన్స్ కమిషన్ ఆన్ పాపులేషన్ డెవలప్‌మెంట్ సదస్సు నిర్వహిస్తున్నారు. ఇందులో పాల్గొనేందుకు దేశవ్యాప్తంగా ముగ్గురు మహిళా సర్పంచ్‌లకు ఆహ్వానం అందింది. ఐదు రోజుల పాటు జరిగిన ఈసదస్సు 'కేంద్ర పంచాయతీరాజ్ శాఖ' ఈ ముగ్గురు మహిళా సర్పంచ్‌ల ఎంపిక చేసింది. వీరిలో త్రిపుర సెపహిజల జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ సుప్రియా దాస్ దత్తా తూర్పుగోదావరి జిల్లా పేకేరు గ్రామ సర్పంచ్ కునుకు హేమకుమారి, రాజస్థాన్ లోని లంబి అహిర్ గ్రామ సర్పంచ్ నీరూ యాదవ్.. ఉన్నారు. 'సుస్థిరాభివృద్ధి **లక్ష్యాల స్థానికీకరణ:** భారతదేశ పాలనలో మహిలల ముందంజ' అనే అంశంపై వీరు ప్రసంగించనున్నారు.

**విద్య, వైద్యం.. ఆమె లక్ష్యం! ......**

ఒక మహిల విద్యావంతురాలైతే కుటుంబం అభివృద్ధి చెందుతుంది. కానీ కుటుంబంతో పాటు గ్రామం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతాయి' అంటారు కునుకు హేమకుమారి. 2022లో జెఎన్టీయూ కాకినాడలో ఎంటెక్



హేమ.

పూర్తిచేసిన ఆమె.. పశ్చిమగోదావరి జిల్లా ఇరగవరం మండంలోని పేకేరు గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా కొనసాగుతున్నారు. ఐదేళ్లపాటు తణుకులోని 'శ్రీ ముళ్లపూడి వెంకటరాయ మెమోరియల్ పాలిటెక్నిక్ కాలేజీలో 'ఎలక్ట్రానిక్స్-కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో అసోసియేట్ లెక్చరర్‌గా పనిచేసి ఆమె.. 2021లో పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందారు. మహిలా సాధికారతే లక్ష్యంగా పనిచేస్తోన్న ఆమె. తన గ్రామంలో మహిలల్ని విద్యావంతుల్ని చేసేందుకు, అక్కడి ప్రజలకు నాణ్యమైన వైద్య సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తున్నారు. ఐరాస వేదిక పైనా ఇవే అంశాలపై ప్రసంగించనున్నారామె. ఇక ప్రస్తుతం సర్పంచ్‌గానే కాదు.. మండల సర్పంచ్ ఛాంబర్ అధ్యక్షురాలిగా, జిల్లా సరనపంచ్ ఛాంబర్ జనరల్ సెక్రటరీగానూ కొనసాగుతున్నారు హేమ.

**మహిళల గొంతుకైంది..** గ్రామాల్లో మహిళలపై ఎలాంటి ఆంక్షలుంటాయో ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. కనీసం వాళ్లు తమ సమస్యల్ని కూడా బయటికి చెప్పుకోలేరు. అలాంటిది కేరళలోని త్రిపుర సెపహిజల జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్‌గా సుప్రియా దాస్ దత్తా ఎన్నికైనప్పట్నుంచి ఈ పరిస్థితులు పూర్తి మారిపోయాయని చెప్పచ్చు. 2019లో ఈ పదవి చేపట్టిన ఆమె.. అప్పట్నుంచి ఆ గ్రామంలో పేదరిక నిర్మూలన, మహిళా సాధికారత కోసం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ క్రమంలోనే మహిళల కోసం ప్రత్యేకంగా గ్రామ సభలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ వేదికగా మహిళలు తమ వ్యక్తిగత సమస్యలతో పాటు తాము చేసే పనుల్లో ఎదురయ్యే సమస్యల్నీ పంచుకునే వెసులుబాటు కల్పిస్తున్నారు. ఆ సమస్యల్ని సంబంధిత అధికారులతో చర్చించి వెంటనే పరిష్కరించేలా చొరవ చూపుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, స్కూళ్లలో శ్యానిటరీ ప్యాడ్ వెండింగ్ మెషీన్లను ఏర్పాటు చేశారు. వివిధ సందర్భాల్లో లింగ సానత్వం, మహిళా సాధికారత..తదితర అంశాలపై ప్రసంగిస్తుంటారు కూడా! స్వయం సహాయక బృందాల ద్వారా ఇక్కడి మహిలలు సాధించిన ఆర్థిక స్వావలంబన గురించి ఐరాస వేదికపై ప్రసంగించనున్నారు సుప్రియ. రోజువారీ కూలీ కూతురైన ఆమె. చిన్నతనంలో పేదరికంలోనే మగ్గారు. దాంతో పదో తరగతి పూర్తి కాగానే పెళ్లిపీటలెక్కిన సుప్రియ. ఇకనకడా ఆర్థికంగా పలు కష్టాల్ని చవిచూశారు. అయితే అత్తింటి వారి ప్రోత్సాహంతో డి.ఫార్మసీ పూర్తిచేసిన అనంతరం తన భర్త రాజకీయాల్లోకి అడుగుపెట్టంతో తానూ ఇటు వైపుగా అడుగులేశారు. ఇక ఇప్పుడు ఐరాస పిలుపు అందుకోవడం గర్వంగా, సంతోషంగా ఉందంటున్నారీ మహిళా నాయకురాలు.



సుప్రియా

**హాకీ వాలీ సర్పంచ్ ..**

పలు సామాజిక కట్టుబాట్ల కారణంగా ఇప్పటికీ చాలా గ్రామాల్లో అమ్మాయిలు ఆటల్ని కెరీర్‌గా ఎంచుకోలేకపోతున్నారు. అలాంటి గ్రామాలకు రాజస్థాన్‌లోని లంబి అహిర్ గ్రామం స్ఫూర్తిగా నిలుస్తోంది. ఇదంతా ఆ గ్రామ సర్పంచ్ నీరూ యాదవ్ చలవే అని చెప్పచ్చు. మహిళల్ని ఆర్థిక స్వావలంబన దిశగా నడిపించాలన్న లక్ష్యంతో పంచాయతీ రాజ్ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన ఆమె.. పదవిలో చేరినప్పట్నుంచి ఈ దిశగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగానే మహిళల్లో ఆర్థిక అవగాహన పెంపొందించడానికి పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. మరోవైపు మన జాతీయ క్రీడ హాకీ వైపు ఆసక్తి చూపే తన గ్రామంలోని బాలికల్ని ఒక టీమ్‌గా తయారుచేసి.. వారికి అనుభవజ్ఞులైన కోచ్‌ల సహకారంతో శిక్షణ ఇప్పిస్తున్నారు. వారికి ఉచితంగా హాకీ కిట్స్, యూనిఫాం అందిస్తున్నారు. ఈ క్రమంలోనే హాకీ వాలీ సర్పంచ్‌గా పేరు తెచ్చుకున్నారు నీరూ. హరియాణాలోని నార్నౌల్‌లో పుట్టిఇ పెరిగిన ఆమె. సైన్స్‌లో మాస్టర్స్ పూర్తి చేశారు. ప్రస్తుతం జాగ్రఫీలో పిహెచ్‌డి చేస్తోన్న నీరూ. తన గ్రామంలోని అమ్మాయిల్ని ఉన్నత చదువుల దిశగా ప్రోత్సహిస్తున్నారు. ఆయా విద్యా నైపుణ్యాలూ నేర్పుతున్నారామె. ఈ క్రమంలోనే పదుల సంఖ్యలో అక్కడి అమ్మాయి లు ప్రముఖ సంస్థల్లో ఉద్యోగావకాశాలు అందుకోవడంలో కీలక పాత్ర పోషించారు. మరోవైపు ఉచితంగా శ్యానిటరీ న్యాప్‌కిన్లు అందించడం, ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటుచేయడం, బాలికల్ని విద్యతో పాటు ఆటల దిశగా ప్రోత్సహించడం.. ఇలా తన గ్రామాభివృద్ధి కోసం సంపూర్ణంగా కృ చేస్తున్నారామె. పర్యావరణహితం కోరుకునే నీరూ.. ఇటీవలే 'గార్బేజ్ ఫ్రీ మ్యారేజ్



నీరూ

ఫంక్షన్స్' అనే మరో కార్యక్రమానికి తెరతీశారు. ఈ వేదికగా జీరో వేస్టేజ్ పద్ధతిలో పెళ్లిళ్ల చేసుకునేలా అక్కడి జంటల్ని ప్రోత్సహిస్తు న్నారామె. అశోక్ యాదవ్ అనే ఇంజినీర్‌ని వివాహమాడిన నీరూ.. తను సర్పంచ్‌గా రాణించడంలో తన భర్త ప్రోత్సాహం ఎంతో ఉందంటున్నారు. ▯

# సులువుగా చేసేయొచ్చు !



కజ్జికాయలు పేరు ఒకటే కానీ.. అందులో స్టఫింగ్‌ను బట్టి.. రకరకాల రుచులను ఆస్వాదిస్తాం. వీటి కోసం ఒక అచ్చు ఉడటం తెలిసిందే. సాంకేతికత పెరిగాక.. వేగంగా, తేలిగ్గా చేసే డంప్లింగ్ మేకర్‌లను రూపొందిస్తున్నారు. మనకు అను కూలంగా అనిపించేది కొనుక్కుంటే సరి పోతుంది. ఇవి ప్లాస్టిక్‌తో తయారైనందున తుప్పు పట్టవు. ఈ పరికరం ఉంటే పని సులవైపోద్ది. ఇందులో చిన్న రొట్టెను, దాని మధ్యలో స్టఫింగ్‌ను ఉంచితే.. చక్కటి ఆకృతిలో కజ్జికాయ సిద్ధమవుతుంది. అన్నీ అయ్యాక.. కాగుతున్న నూనెలో వేయించు కోవాలి. ▯

# సమతులహారం తీసుకోవాలి..

బరువు పెరుగుతు న్నామన ుకుని తిండిమానే యడం, అసలు ఆరోగ్యాన్ని పట్టించు కోకుండా కనిపించిందల్లా తినడం రెండూ పొరపాటే. అమ్మాయిలు సాధారణంగా పని ఒత్తిడిలో చేసే పనులే ఇవి. నిజానికి సన్నబడాలంటే సమతులాహారం తీసుకోవాలి. సన్నబడాలనుకున్నప్పుడు అసలు

కొవ్వుల అవసరమే ఉండదనుకోవడం, అవి లేని పదార్థాలను మాత్రమే తీసుకోవడం పొరబాటు. శరీర వ్యవస్థలు, హార్మోన్ల పనితీరు సరిగ్గా సాగిపోవాలంటే డైటరీ ప్యాట్‌ల అవసరం ఎక్కువే. లేదంటే నెలసరి ఇబ్బందులు తప్పకపోవచ్చు. పైగా ఆకలి అదుపు చేసుకోవలేకపోవచ్చు. మేలైన కొవ్వులు అందేలా గుడ్లు, పప్పుధాన్యాలు, అవి సెగింజలు, చేపలు వంటివి తీసుకోవడం అలవాటు చేసుకోవాలి. మనం తీసుకునే ఆహారం ద్వారా అందే పిండిపదార్థాలు గ్లూకోజ్‌గా మార తాయి. ఇవి చక్కెరల్లా పని చేయడం వల్ల బరువూ పెరుగు తారు. ఆ పరిస్థితి ఎదురు కాకుండా ఉండా

లంటే సంక్లిష్ట పిండి పదార్థాలున్న ఆహారానినన ఎంచుకోవాలి. బదులుగా సాధారణ బియ్యాన్ని తగ్గిస్తూనే,



బ్రౌన్‌రైస్‌ని ఎంచుకోవాలి. రాగులు, కొర్రలు, జొన్నలు వంటి చిరుధాన్యాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. వాటివల్ల తగినంత పీచూ అంది జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఆకు కూరలు, కాయగూరలను సమ ప్రాధాన్యంతో ఎప్పుడో ఒకసారి కాకుండా తీసుకునే ప్రతి భోజనంలో భాగం చేసుకోవాలి. కాయగూరల్లో ఉండే విటమిన్లు శరీరానికి మేలు చేయడమే కాదు. పీచునూ అందిస్తాయి. పొట్ట నిండేలా చేసి, ఆకలినీ తగ్గిస్తాయి.అందుకే కీరదోస, క్యారెట్, టొమాటో, ఉల్లిపాయ, బీట్‌రూట్, క్యాబేజీలతో పాటు ఆకుపచ్చని ఆకుకూరలు పాలకూర, మెంతి కూర, తోటకూర, కరివేపాకు వంటి వాటికి తప్పనిసరిగా ప్రాధాన్యం ఇవ్వాలి. ▯

# పెంపకాన్ని బట్టి ఎదుగుతారు ..



పిల్లలకు మొదటి పాఠశాల ఇల్లే.. తల్లిదండ్రుల ప్రభావం, వారి పెంపకంలోనే వ్యక్తిత్వం తీర్చి దిద్దుకుంటారు. భవిష్యత్తులోకి అక్కడి నుంచే అడుగులేస్తారు. పెంపకానికి ఇంతటి ప్రాముఖ్యం ఉంది. అయితే దీని వెనక ఉన్న తల్లిదండ్రులు, వారు పెంచే విధానాలు పలు రకాలు. వీటిని బట్టి పిల్లలెలా ప్రభావితులు అవుతారో నిపుణులు చెబుతున్నారిలా..

**దండించి చెబితే..** పిల్లలపట్ల తల్లిదండ్రులు నిరంకుశత్వాన్ని ప్రదర్శిస్తారు. క్రమశిక్షణ తప్పిందా.. దండిస్తారు. ప్రతి విషయం తమకు నచ్చేలా చేయాలని పిల్లలపూ ఒత్తిడి తెస్తారు. నియమనిబంధనలు పాటించేలా చేస్తారు. ఎదురు ప్రశ్నించే అవకాశాన్నివ్వరు. ఈ పెంపక ప్రభావంతో పిల్లలు యుక్త వయసుకొచ్చేసరికి నలుగురితో కలవలేకపోవడం, కుంగుబాటు లాంటి మానసిక అనారోగ్యాలకు లోనవుతారు. యూనివర్సిటీ ఆఫ్ లూవెన్ అధ్యయనంలో ఇది వెల్లడైంది కూడా. కొరవడిన ఆత్మవిశ్వాసంతో, చిన్న వైఫల్యాన్ని కూడా అంగీకరించలేని స్థితిలో ఉంటారు.

**మీరే లక్ష్యాన్ని నిర్ణయిస్తే...** ఈ రకమైన పెంపకంలో పిల్లలు తమ అభిప్రాయాలను చెప్పడానికి తల్లిదండ్రులు స్వేచ్ఛనిస్తారు. పొరపాట్లు చేస్తే వాటి నుంచి పాఠాలు నేర్చుకోవడానికి అవకాశాలన్నిస్తారు. అయితే తమ లక్ష్యాలనే పిల్లలు సాధించాలని కోరుతారు. పిల్లలకంటూ ప్రత్యేక అభిప్రాయం ఉండటం వీరికి నచ్చదు. తప్పటడుగు వేసినా, అనుకున్న ఆశయాలను వారు చేరలేకపోయినా శిక్షిస్తారు. ఇలా పెరిగిన పిల్లల్లో క్రమశిక్షణ ఉన్నా..నచ్చిన రీతిలో ఉండే స్వేచ్ఛ లేదనే వేదన ఉంటుంది. అందరికన్నా ముందు ఉండాలనీ, ఎదుటివారితో నిత్యం పోటీగా ఉంటూ.. అన్నింటిలో తామే నెగ్గాలనే ఆలోచన వీరిలో కనిపిస్తుంది. తల్లిదండ్రుల కోసం నచ్చని లక్ష్యాన్ని చేరుకొని అసంతృప్తిగా జీవిస్తారు.

**స్నేహంగా ఉంటూ..** అరుదుగా పిల్లలను క్రమశిక్షణలో ఉంచుతారు. సంతానం నుంచి ఎక్కువగా ఆశించరు. పిల్లలతో స్నేహంగా ఉంటారు. వారి ఆశయాలు, లక్ష్యాలకు విలువనిచ్చి స్వేచ్ఛనిసానతరు. పిల్లలపట్ల బాధ్యతగా ఉంటారు తప్ప, అధికారాన్ని ప్రదర్శించరు. ఈ పెంపకంలో పిల్లలు అనుకున్నంత ఉన్నతస్థానాలు చేరుకోలేకపోయినా.. జీవితంలో ఎదురయ్యే సమస్యలను తేలికగా పరిష్కరించుకోగలుగుతారు.

**బాధ్యత లోపిస్తే...** పిల్లలపట్ల తల్లిదండ్రులు నిర్లక్ష్య ధోరణి ప్రదిర్శస్తారు. మాటామంతీ ఎక్కువ ఉండదు. కన్నందుకు బాధ్యత వహిస్తామనే ధోరణి కనిపిస్తుంది. అవసరాలన్నీ తీరుస్తారు తప్ప పిల్లల భవిష్యత్తును పరిగణనలోకి తీసుకోరు. సలహా సూచనల్వీరు. మరి కొందరైతే పిల్లల బాధ్యతను కొంచెం కూడా పట్టించుకోరు. అవసరాలు తీర్చాలనే ఆలోచనా ఉండదు. వేధింపులకూ గురి చేస్తుంటారు. ఇటువంటి తల్లిదండ్రుల వద్ద పెరిగిన పిల్లలు యుక్తవయసుకొచ్చేసరికి స్వీయ నియంత్రణ కోల్పోతారు.

# ఒకటే పరికరం..ఎన్నో పనులు !



సాగి గిన్నెలో కంటే కాడగిన్నెలో చాయ్ పెడితే పట్టుకోవడానికి సౌకర్యంగా ఉంటుంది. ఇప్పుడు అంతకంటే సౌఖ్యమైన సాధనం వచ్చింది. అదే 'మల్టీకుక్ కెటిల్ విత్ స్టీమర్. ఒక పెద్ద కప్పులా కనిపించే ఈ 600 వాట్స్ పరికరంలో ఎన్ని సదుపాయాలు ఉన్నాయంటే. పాలు కాచవచ్చు. కాఫీ, టీ చేయొచ్చు. గుడ్లు, కూరగాయలు, చేమ దుంపలు లాంటివేమైనా ఉడికించవచ్చు. ఇంకా విశేషమేమంటే. ఇందులో ఇడ్లీలు, మోమోస్ కూడా చేసేయొచ్చు. వేగంగా ఉడుకుతాయి కనుక సమయం ఆదా అవుతుంది. ▯

# పుష్పక విమానం విశిష్టత

పుష్పక విమానం అంటే ఇంద్రాది దేవతలు ఆకాశంలో విహరించేది అని మన అందరికీ తెలుసు. అయితే ఈ పుష్పక విమానం గురించి దీని విశిష్టత గురించి తెలుసుకుందాం. ఈ పుష్పక విమానం గురించి దీని విశిష్టత గురించి



తెలుసుకుందాం. ఈ పుష్పక విమానం మొదట్లో కుబేరుడు వదనద ఉండేది. లంకలో మొదట్లో నివసించిన కుబేరుడిని చూసి ఓర్వలేక రాక్షస జాతి నిలయం లంకా నగరం అధినేత రావణాసురుడు లంక నుండి కుబేరుణ్ణి వెళ్లగొట్టాడు. అంతే గాకుండా అతని వదనద వున్న పుష్పక విమానం సైతం బలవంతంగా తీసుకున్నాడు. అప్పుడు పుష్పక విమానం రావణుడికి శాపం పెట్టిందట. రావణా! విర్ర వీగకు ఈ వాహనం కుబేరుడుది అతని వద్ద బలవంతంగా తీసుకున్నావు నాలుగు అక్షరాల కుబేరుడు కరుణామయుడు అదే నాలుగు అక్షరాల శ్రీ రాముడి చేతిలో నీ చావు తప్పదు. జాగ్రత్త అని సాక్షాత్తు పుష్పక విమానం అయినా నా కాలి కింద నలిగి పోవాల్సిందే. అన్నాడు రావణుడు.. ఆలా కొద్దిరోజులకు రావణ సంహారంలో శ్రీరాముడు చేతిలో కుప్ప కూలి పోయాడు దుష్టుడైన రావణుడు. అనంతరం శ్రీ రామ పట్టాభిషేకం తదుపరి విభీషణుడు సహాయంతో తిరిగి పుష్పక విమానం కుబేరుడికే. అప్పగించాడు శ్రీ రాముడు. ఈ పుష్పక విమానం దేవతలకే పరిమితం అయింది. ▯

ఆధ్యాత్మికం

# ఈ డ్రింక్‌తో వేసవి వేడిని తరిమేయండి !

ఎండలు మండిపోతున్నాయ్ ! ఈ తరుణంలో వేడిని తరిమికొట్టి, శరీరానికి చలువనిచ్చే ఆహార పదార్థాలు, పానీయాలు తీసుకోవడం మామూలే. మరి, డ్రింక్స్ విషయానికొస్తే.. మజ్జిగ, కొబ్బరి నీళ్లు, చెరుకురసం.. వంటివి తీసుకుంటుంటాం. అయితే వీటితో పాటు ఇంట్లోనే సులభంగా తయారుచేసుకోగలిగే, తక్షణమే శరీరానికి చల్లదనాన్ని అందించే పుదీనా జల్ జీరా డ్రింక్'ని మీరెప్పుడైనా ట్రై చేశారా? మరింకెందుకాలస్యం.. దాన్నెలా తయారుచేయాలో తెలుసుకుందాం..

**కావాల్సినవి :** పుదీనా ఆకులు-అర కప్పు, నిమ్మరసం-6 టేబుల్ స్పూన్లు, నల్ల ఉప్పు-2 టీ స్పూన్లు, నీళ్లు-8 కప్పులు, జీలకర్ర-2 టేబుల్ స్పూన్లు , కొత్తిమీర - అర కప్పు, అల్లం తురుము- 2 టేబుల్ స్పూన్లు, చక్కెర-4 టేబుల్ స్పూన్లు, చింత పండు గుజ్జు - 2 టేబుల్ స్పూన్లు , ఉప్పు- టీ స్పూన్, ఐసు ముక్కలు - సర్వింగ్స్‌కి సరిపడా

**తయారీ :** ముందుగా పుదీనా, కొత్తిమీర శుభ్రంగా కడిగి, సన్నగా తరుక్కోవాలి. వీటన్నింటినీ ఒక బౌల్‌లోకి తీసుకొని, అందులో చింతపండు గుజ్జు, వేయించిన జీలకర్ర, అల్లం తురుము వేసి బాగా కలుపుకోవాలి. వీటిని మిక్సీ జార్‌లోకి తీసుకొని, అందులో ఉప్పు, నల్ల ఉప్పు, చక్కెర, నిమ్మరసం, నాలుగు కప్పుల నీళ్ల పోసి పదార్థాలన్నీ బాగా బ్లెండ్ అయ్యేలా.. జ్యూస్ లాగా మిక్సీ పట్టుకోవాలి. ఇప్పుడు ఈ మిశ్రమానినన ఒక బౌల్‌లో వడకట్టుకొని మిగిలిన పిప్పిని పడేయాలి. ఈ రసంలో మిగతా నాలుగు కప్పుల నీళ్ల కూడా పోసి బాగా కలుపుకోవాలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని గాజు గ్లాసుల్లో పోసుకొని.. ఐస్ క్యూబ్స్ వేసి, నిమ్మచెక్కలు-పుదీనాతో గార్నిష్ చేసుకొని, సర్వ్ చేస్తే ఎంతో రుచిగా, చల్లచల్లగా ఉండే పుదీనా జల్ జీరా డ్రింక్ సిద్ధం. ▯



## ప్రభుత్వ వైద్యశాలలో పార్కింగ్ సమస్య

**సత్తెనపల్లి, మే 16 ప్రభాతవార్త**



ప్రభుత్వ వైద్యశాలలో పార్కింగ్ సమస్య రోజు రోజుకు పెరుగుతుంది. పర్యవేక్షణ లోపం ఉండటంతో పార్కింగ్‌కు ఇబ్బందిగా మారింది. ఉన్న స్థలంలో వాహనాలను సక్రమంగా పెట్టడం లేదని టిడిపి నాయకులు దివ్వెల శ్రీనివాసరావు గురువారం తెలిపారు. సిబ్బంది ఖచ్చితమైన విధులను పాటించాలన్నారు. 100, 108 వంటి వాహనాలు కూడా వైద్యశాలలోకి వచ్చే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. అభివృద్ధి పనులు సక్రమంగా జరగలేదన్నారు. తక్షణమే పార్కింగ్ సమస్యను పరిష్కరించాలని దివ్వెల శ్రీనివాసరావు కోరారు.

## మాదల గ్రామంలో పెట్రోల్ బాంబులు పట్టివేత

**సత్తెనపల్లి, మే 16 ప్రభాతవార్త**

ముప్పాళ్ళ మండలం మాదల గ్రామంలో గురువారం పోలీసులు సోదాలు చేశారు. ఓ ఇంట్లో ఉన్న 29 పెట్రోల్ బాంబులను పట్టుకున్నారు. వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలో ఘర్షణలు నివారించేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదే విధంగా సమస్యాత్మక గ్రామాలలో బందోబస్తును పెంచి ఎలాంటి గొడవలు, అల్లర్లు జరగకుండా చర్యలు చేపట్టామని తెలియజేశారు.

## కొలకలూరులో ప్రారంభమైన దశమ ఆహ్వాన నాటికల పోటీలు

**తెనాలి, మే 16 (ప్రభాతవార్త)**



మండలంలోని కొలకలూరు గ్రామంలో కొలంకపురి నాటక కళాపరిషత్ వై.కె.నాటక కళాపరిషత్ హైదరాబాద్ వారి సంయుక్త నిర్వహణలో దశమ ఆహ్వాన నాటికల పోటీలు గురువారం సాయంత్రం ఆహ్లాద భరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. కారంపూడి వెంకట్రావు జ్యోతి ప్రజ్వలన చేసిన నాటికల పోటీల్లో తొలి ప్రదర్శనగా కళాంజలి హైదరాబాద్ వారి రైతే రాజు నాటికను ప్రదర్శించారు. కంచర్ల సూర్యప్రకాశరావు రచనకు కొల్లా రాధాకృష్ణ దర్శకత్వం వహించిన రైతేరాజు నాటిక ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. పాత్రోచితమైన నటనతో కళాకారులు చక్కని హావభావాలు ప్రదర్శించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. నాటిక అనంతరం నిర్వహించిన సభా కార్యక్రమానికి వైఎస్‌కెఎన్ స్వామి అధ్యక్షత వహించగా లంకా లక్ష్మీనారాయణ, జాగర్లమూడి శ్రీనివాసరావులు ఆత్మీయ అతిథులుగా పాల్గొని కళాపరిషత్ ప్రతి సంవత్సరం సమాజంలోని అసమానతలపై నాటికలను ఎంచుకుని చైతన్య వంతమైన కళాసేవలు అందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ రంగస్థల నటులు డాక్టర్ గుప్తవరపు సురేష్‌బాబు ఆత్మీయ సత్కారం అందుకున్నారు. అదే విధంగా ప్రముఖ రంగస్థల రచయిత, నంది అవార్డు గ్రహీత పిన్నమనేని మృత్యుంజరావును ఆత్మీయ సత్కారంతో సన్మానించారు. ఎం.డి.ఖాజావలికి కరణం సురేష్ జ్ఞాపకార్ధం సవ్యచారి అవార్డును ప్రధానం చేశారు. సభానంతరం ఉషోదయ కళానికేతన్ కట్రపాడు వారి విముక్తి నాటికను ప్రదర్శించారు. చెరుకూరి సాంబశివరావు రచనా దర్శకత్వంలో నాటిక ప్రేక్షకులను ఆలోచింపజేసింది. సమాజాన్ని ముందుకు నడిపించాల్సిన యువత మాదక ద్రవ్యాల మత్తులో జోగుతూ కన్నవారికి శోకాన్ని మిగల్చడం సరైన తీరు కాదనే సందేశాన్ని విముక్తి నాటిక ద్వారా కళాకారులు వ్యక్తం చేశారు. ఈనెల 19వ వరకు ఆహ్వాన నాటికల పోటీలు కొనసాగుతాయని కొలంకపురి నాటక కళాపరిషత్ అధ్యక్షులు గోపరాజు రమణ తెలిపారు. కార్యక్రమాలను ఆహ్వాన కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

## డెంగ్యూ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా ఉప వైద్యశాఖాధికారిణి డాక్టర్ అన్నపూర్ణ**

**తెనాలి, మే 16 (ప్రభాతవార్త)**



నివాస ప్రదేశాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వర్షాల కారణంగా నిల్వ ఉండే నీటిలో దోమల ఉత్పత్తి పెరుగుతుందని, డెంగ్యూకు కారణమైన దోమలను నియంత్రించే విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాధికారి అన్నపూర్ణ తెలిపారు. జాతీయ డెంగ్యూ అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం పట్టణంలో ఆరోగ్యశాఖ వివిధ విభాగాల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని మలేరియా సబ్ యూనియన్ కార్యాలయం నుండి ప్రారంభమైన అవగాహన ర్యాలీ శివాజీచౌక్ మీదుగా పట్టణంలోని వివిధ కూడళ్ళను కలుపుకుంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం మే 16వ తేదిన జాతీయ డెంగ్యూ అవగాహన దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ప్రజల్లో డెంగ్యూ వ్యాధి పట్ల అవగాహన కల్పించి తద్వారా వ్యాధిని అరికట్టాలని ఉద్దేశ్యంతో అవగాహన ర్యాలీలు నిర్వహిస్తామని తెలిపారు. డెంగ్యూ వ్యాధి అనేది దోమ కాటు వలన ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుందన్నారు. నివాస ప్రదేశాల్లో వర్షాకాలంలో మంచీనరు నిల్వ ఉండే ప్రదేశాల్లో దోమలు గ్రుడ్లు పెడతామని తద్వారా డెంగ్యూ వ్యాధికి కారణమైన దోమల సంతతి పెరుగుతుందన్నారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ షేక్ బిబి జాన్ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి ఆర్బోవైరస్ వల్ల వస్తుందని, ఒకరి నుంచి మరొకరికి దోమకాటు వల్ల వ్యాప్తి చెందుతుందని, వ్యాధి లక్షణాలను చెబుతూ విపరీతమైన జ్వరం, శరీరంపై దద్దుర్లు, పంటి చిగుళ్ళు, ముక్కు, చెవి నుండి రక్తం కారడం, యూరిన్ ఎర్రగా రావడం వంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సహాయం ఉచితంగా పొందవచ్చునన్నారు. ఈ ర్యాలీలో సహాయ మలేరియా అధికారి చిరసాని ప్రభాకర్‌రెడ్డి, ఆరోగ్య విస్తరణాధికారి అందెబాల చంద్రమౌళి, మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, ఫైలేరియా సీనియర్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ జి.రవికుమార్, ఫారామెడికల్ ఆఫీసర్ జంగం శ్యామ్, పల్లెకొండ రవికమార్, బండారు మల్లేశ్వరరావు, దీపాల శ్రీనివాసరావు, శివరామప్రసాద్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## 18నుండి కవెవరంలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవాలు

**తెనాలి, మే 16 (ప్రభాతవార్త)**



మండలంలోని కవెవరం గ్రామంలో క్షత్రియ నగర్ నందు ఈనెల 18నుండి 24వ తేది వరకు శ్రీమద్వి విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 74వ ఆరాధనోత్సవాలను విశేషంగా నిర్వహించనున్నట్లు గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కార్యక్రమ నిర్వాహకులు వివరించారు. ఈ సందర్భంగా ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఉత్సవ కమిటీ సభ్యులు పూసపాటి శ్రీనివాసరాజు, భూమరాజు, వెంకరాజు, పాతళ్ళపల్లి నాటరాజు, తదితర సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు. ఉత్సవాల్లో ప్రధానంగా ప్రతిరోజు సాంస్కృతిక కార్య క్రమాలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## కాకుమాను నాగేశ్వరరావు మాస్టారు మొదటి సంస్మరణ సభ..

**వినుకొండ,మే16,ప్రభాతవార్త**

వినుకొండ లయోలా ఉన్నత పాఠశాల రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు కాకుమాను నాగేశ్వరరావు మొదటి సంస్మరణ సభ విష్ణుకుండినగర్‌లోని వారి నివాసంలో జరిగింది. కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు, తోటి ఉపాధ్యాయులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యేలు జీ.వీ ఆంజనేయులు, మక్కెన మల్లికార్జునరావులు పాల్గొని నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ నాగేశ్వర రావు మాస్టారు మంచి క్రమశిక్షణ గల వ్యక్తి అని కొనియాడారు. ఆయన సేవలు మరువలేనివన్నారు. వీరితోపాటు గంగినేని రాఘవ, పి.వి సురేష్, పూర్వ విద్యార్థుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా... కొలికపూడి వెల్లడి

**ఎ కొండూరు, మే 16, ప్రభాత'వార్త' :**



ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు వెనుకబడ్డ మెట్ట ప్రాంత నియోజకవర్గ అభివృద్ధికి రాజకీయాలకతీతంగా అభివృద్ధికి కృషి చేస్తానని టిడిపి జనసేన బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. ఎ కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామంలో మండల టిడిపి ప్రెసిడెంట్ గడ్డి కృష్ణారెడ్డి స్వగృహం వద్ద గురువారం జరిగిన ఆత్మీయ సమావేశంలో పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 13న సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గంలో పార్టీకి పోలైన ఓట్లు ఇంకా తదితర విషయాలను శ్రీనివాసరావు చర్చించి తన గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఎ కొండూరు గిరిజన మెట్ట మండలాన్ని దత్తత తీసుకుని తాగునీరు, సాగునీరు, కిడ్నీ డయాలసిస్ వ్యాధిగ్రస్తులకు కృష్ణాజలాల సరఫరా డయాలసిస్ కేంద్రం ఏర్పాటుతో పాటు గ్రామాల్లో రహదారులు డ్రైన్‌లు విద్యుత్ ఇంకా ఇతర మౌలిక వసతుల కల్పనకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం ఏర్పడుతుందని అధినేత చంద్రబాబు, విజయవాడ ఎంపి కేశినేని చిన్ని'ల సహకారంతో నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేస్తానని తెలిపారు. పార్టీ అభివృద్ధికి పటిష్టతకు ఎన్నికల్లో కృషి చేసిన కార్యకర్తలను అన్ని విధాలుగా ఆదుకుంటానని కొలికపూడి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరువూరు ఎఎంసి మాజీ చైర్మన్ అలవాల రమేష్‌రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి డేవిడ్‌రాజు, ఒంటేరు రామారావు, అన్నె రవికుమార్ చౌదరి, ఎం తిరుపతిరావు, పీక్లా నాయక్, భీమా నాయక్, గోపిరాజు, పిట్టా చైతన్య తదితరులు పాల్గొని మాట్లాడారు.

## గడ్డి సత్యం రెడ్డి సతీమణి రామతులశమ్మతో

**- తెదేపా కోసం ఆస్తిని హారతి కర్పూరంలా అమ్మేసిన స్వర్గీయ సత్యంరెడ్డి**

**ఎ కొండూరు, మే 16, ప్రభాత'వార్త' :**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు అన్న ఎన్టీరామారావు పార్టీ స్థాపించిన 1982 నుండి పార్టీలో చేరిన స్వర్గీయ గడ్డి సత్యనారాయణ రెడ్డి పార్టీకోసం ఎంతో నిస్వార్థంగా పనిచేసి 1983లో అధికారం చేపట్టిన చీమలపాడు పిఎసిఎస్ చైర్మన్‌గా పనిచేసి ప్రజలను రైతులను రైతు కూలీలను ఆదుకుంటూ తనకున్న ఆస్తిలో సుమారు 40 ఎకరాల భూమి అమ్ముకుని నిస్వార్థ సేవచేస్తూ చివరి శ్వాస వరకు పార్టీలో ఉండి తుదిశ్వాస విడిచారు. అనంతరం వారి తనయుడు గడ్డికృష్ణారెడ్డి రైతుల సమస్యలు ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తూ తండ్రి బాటలో నడుస్తూ కృష్ణారెడ్డి పిఏసిఎస్ చైర్మన్‌గా పనిచేశారు. అనంతరం కృష్ణారెడ్డి సేవలను గుర్తించి పార్టీ హైకమాండ్ మండల పార్టీ ప్రెసిడెంట్‌గా నియమించడంతో ప్రస్తుతం మండలంలో పార్టీ పటిష్టత అభివృద్ధి కోసం కృషి చేస్తూ ఈ నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి కూటమి విజయానికి శక్తి వంచన లేకుండా అహోరాత్రాలు ఎంతో శ్రమించి మండలంలో తెదేపా మెజారీ ఎక్కువగా వచ్చే విధంగా కృషిచేస్తూ మండలంలో పార్టీ శ్రేణుల నాయకుల కార్యకర్తల మన్ననలు పొందారు. గడ్డి కృష్ణారెడ్డి మాతృమూర్తి రామతులశమ్మను తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్న కొలికపూడి శ్రీనివాసరావు గురువారం రామతులశమ్మ నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రామతులశమ్మ, శ్రీనివాస్ ఎమ్మెల్యే, కేశినేని చిన్ని ఎంపిగా చంద్రబాబు సిఎంగా గెలుపొందడం ఖాయమని వారిని ఆమె దీవించారు.

## తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టాం...

**కంచికచర్ల మే 16 ప్రభాతవార్త**

త్రాగునీటి అవసరాల కోసం కంచికచర్ల పట్టణ ప్రజలకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు పంచాయితీ ఈవో బ్రహమం పేర్కొన్నారు. కంచికచర్ల మండల పరిధిలోని చెవిటికల్లులోని మంచినీటి పంపు వద్ద మోటర్లు రిపేర్లు రావడంతో మరియు లైఫ్ లైన్లు కూడా పగిలిపోయినట్లు ఈవో తెలిపారు. వీటి మరమ్మతులను త్వరితి గతిన చేపట్టనున్నట్లు అందు నిమిత్తం పట్టణంలోని త్రాగునీరు ఐదు రోజిలు సరఫరా నిలిపివేయడం జరిగినది. పట్టణంలో త్రాగునీరు వచ్చే అవకాశం లేనందున పట్టణ ప్రజలకు త్రాగునీరు సమస్య తలెత్తకుండా ట్యాంకర్ల ద్వారా ప్రతి వీధి వీధికి త్రాగునీరు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పంచాయతీ ఈవో గురువారం తెలియజేశారు. కావున ఈ విషయాన్ని గమనించి ప్రజలు పంచాయితీ వారికి సహకరించాలని వారు తెలియజేయడం జరిగినది.

## అనుమానస్పదతో ఒక యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య...

**నందిగామ మే 16 ప్రభాతవార్త**

అనుమానస్పదంలో ఉరి వేసుకొని ఒక యువకుడు మృతి చెందిన ఘటన నందిగామ డివిఆర్ కాలనీ నందు గురువారం జరిగినది. పోలీస్ అందించిన సమాచారం మేరకు డివిఆర్ కాలనీ చెందిన ఎర్రం శెట్టి చందు తన స్వగృహం నందే ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. అయితే ఈ యువకుడు ఆత్మహత్య చేసుకున్న తీరు అనుమానస్పదంగా ఉందని డివిఆర్ కాలనీ ప్రజలు ఆరోపిస్తున్నారు. విషయం తెలుసుకున్న నందిగామ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నందిగామ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## ఒకే ఒక్క ఛాయాచిత్రంలో సమాచారం మొత్తం యిమిడి ఉంటుంది...

**నందిగామ మే 16 ప్రభాతవార్త**

ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల ముందుకు తీసుకు వెళ్ళడం లో సమాచార శాఖ పని తీరు కీలక పాత్ర వహిస్తుందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు పేర్కొన్నారు. ఫోటోలు లేని న్యూస్ పేపర్ వెలుగు ఇవ్వని దివిటీ లాంటిదని ఒకే ఒక చాయచిత్రం వేయి పదాల అర్థాన్నిస్తుందని ఫోటో జర్నలిస్టు తీసిన చిత్రం ప్రచరించబడి ఎన్నో జీవితాలలో మార్పు తీసుకువచ్చిన సంఘటనలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. జిల్లా సమాచార శాఖకు మంజూరు చేసిన నికొన్ డీ 850 మోడల్ కెమెరాను గురువారం జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు ఆయన కార్యాలయంలో సమాచార శాఖ అధికారులకు అందచేయటం జరిగినది. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేవలం ఒక ఫోటోతో ఎన్నో భావాలను బాహ్య ప్రపంచానికి తెలియజేసే అద్భుత శక్తి ఒక్క ఫోటోగ్రఫీకే ఉంటుందన్నారు. మానవ జీవతానికి ఫోటోగ్రఫీకి అవినాభావ సంబంధం ఉంటుందన్నారు. కాలగర్భంలో కలిసిపోయే ఎన్నో మధుర స్మృతులను పదిలంగా ఉంచగల శక్తి ఫోటోలకే ఉంటుందన్నారు. ప్రజల ఆలోచన సరళికి పదునుపెట్టి తీర్పు, నేర్పుతో తీసిన ఫోటోలు పత్రికలో ప్రచురించడంద్వారా ఎన్నో జీవితాలలో వెలుగులు నింపిన సంఘటనలు ఉన్నాయన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరువ చేయడంలో ప్రధాన భూమిక పోషించే సమాచార శాఖలో ఫోటోగ్రఫి పాత్ర కీలకం అన్నారు. అత్యంత ప్రముఖులు ఉన్నతాదికారుల పర్యటనలు, కార్య క్రమాలను ఎప్పటికప్పుడు మీడియాకు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వి. శ్రీనివాసరావు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి యు.సురేంద్రనాథ్, డిపిఆర్వో ఎస్.వి.మోహన్ రావు, పబ్లిసిటీ అసిస్టెంట్ వి.వి ప్రసాద్ ఫోటెగ్రాఫర్ ఎం. సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## జీ తెలుగు 19వ వార్షికోత్సవ వేడుకలు

**విజయవాడ, మే 16, ప్రభాత'వార్త' :**

తెలుగు టెలివిజన్ పరిశ్రమలో ప్రేక్షకులకు వినోదం పంచుతూ అగ్రగామిగా నిలుస్తున్న ఛానళ్ళలో ఒకటైన జీ తెలుగు విజయవంతంగా 19 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వేడుకలు మే 19న సాయంత్రం 6 గంటలకు ప్రసారం కానున్నది. ఈ వేడుకలో సీనియర్ జట్టుకి జయప్రద జూనియర్ జట్టుకి రమ్యకృష్ణ నాయకత్వం వహించారు. ఆ క్రమంలో కె విశ్వనాద్, చంద్రమోహన్, శరత్‌బాబు తదితర సినీ దిగ్గజాలకు నివాళులర్పించారు.

## దాడుల నేపథ్యంలో పోలీసుల ఆధీనంలో కారంపూడి

**కారంపూడి, మే 16 ప్రభాతవార్త:**



తెలుగుదేశం, వైఎస్సార్‌సీపీ నేతల దాడుల నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు పూర్తిస్థాయిలో కారంపూడిని ఆధీనంలోకి తీసుకున్నారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో, తరువాత వైఎస్సార్‌సీపీ నేతలు, తెలుగుదేశం పార్టీ నేతలు విధ్వంసం సృష్టించి నేతల వాహనాలు దగ్ధం చేయడం, ఇళ్లపై దాడులకు పాల్పడటంతో ఎన్నికల కమిషన్ ఆదేశాత మేరకు జిల్లా ఎస్పీ బిందుమాధవ్ అదనపు బలగాలను రంగంలోనికి దింపారు. గురువారం మండల కేంద్రం నిర్మానుష్యంగా మారింది. ప్రధాన కూడళ్లు బోసిపోయినట్లు ఉన్నాయి. సీఐ నారాయణస్వామి సిబ్బందితో పోలీసు పహారా నిర్వహించారు. చెక్‌పోస్టు సెంటర్, సినిమాహాలు సెంటర్, దాచేపల్లి రోడ్డు, తదితర ప్రాంతాల్లో అదనపు బలగాలతో తనిఖీలు నిర్వహించారు. పరిస్థితి అదుపులోకి వచ్చేంత వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని పోలీసు శాఖ అధికారులు తెలిపారు. ప్రధాన రహదారులన్నీ నిర్మానుష్యంగా ఉన్నాయి. వ్యాపార సంస్థలు మూసివేశారు. మంగళవారం కారంపూడిలో జరిగిన విధ్వంసంలో ఉన్న కొందరు వైఎస్సార్‌సీపీ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మరికొందరి కోసం వెతుకులాట ప్రారంభించినట్లు తెలుస్తుంది. అల్లర్లకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని ఇప్పటికే పోలీసు శాఖ అధికారులు తెలిపారు. పరిస్థితి ఎప్పుడు అదుపులోకి వస్తుందోనని సామాన్య కుటుంబాలు, చిరువ్యాపారులు అంటున్నారు.

## అంజిరెడ్డి హాస్పటల్లో ఉచిత మెగా వైద్య శిబిరం

**నరసరావుపేట, మే 16 ప్రభాతవార్త :**

డాక్టర్ అంజిరెడ్డి హాస్పటల్లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి గురువారం తెలియజేశారు. స్థానిక వైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మే 17వతేదీ శుక్రవారం ప్రపంచ హైపర్ టెన్షన్ డే ను జరుపుకుంటామన్నారు. ఈ సందర్భంగా వైద్యశాలలో ఉచిత వైద్యసేవలను అందిస్తున్నామన్నారు. జనరల్ మెడిసిన్, కార్డియాలజీ విభాగంలో ఓపి కాన్సల్టేషన్ ఉచితంగా అందించడంతో పాటు బిపి, షుగర్, ఇసిజి, 2డి ఎకో స్కానింగ్, లివర్ టెస్ట్, కిడ్నీ టెస్ట్, యూరిన్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పల్నాడు జిల్లాతో పాటు ప్రకాశం జిల్లా ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఛైర్మన్ డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు.

## ఎస్పీ వైఫల్యం వలనే పల్నాడు జిల్లాలో ఎన్నికల ఘర్షణలు : వైకాపా

**నరసరావుపేట, మే 16 ప్రభాతవార్త :**

పల్నాడు జిల్లా ఎస్పీ బిందుమాధవ్ వైఖరి వలనే ఎన్నికల ఘర్షణలు జరిగాయని, పూర్తిగా తెలుగు దేశానికి అనుకూలంగా వైకాపాకు వ్యతిరేకంగా పోలింగ్ బందోబస్తు చేశారని వైకాపా లీగల్ సెల్ నాయకులు కాకుమాను బాలహనుమంతారెడ్డి ఆరోపించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పోలింగ్ ముగిసిన తర్వాత 144 సెక్షన్ పెట్టి రోజువారీ కూలీలను, చిరు వ్యాపారులను పోలీసులు ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు. డిఐజీ, ఎస్పీ ఏకపక్షంగా వ్యవహరించారని, తెలుగుదేశానికి అనుకూలమైన గ్రామాలలో, వారి ఆధిపత్యం ఉన్న పోలింగ్ బూత్‌లలో నామమాత్రం బందోబస్తును పెట్టారన్నారు. టిడిపి ఎం.పి.అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలు రికమండేషన్‌తో పోస్టింగ్ తెచ్చుకొని మాచర్ల, నరసరావుపేట, సత్తెనపల్లి నియోజక వర్గాలలో వారికి మద్దతు నివ్వడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే ఇంటిపై దాడి జరిగి ఇన్ని రోజులు గడుస్తున్నా కనీసం సంఘటనా స్థలానికి సైతం పోలీసులు రాకపోవడం ఎటువంటి సాంకేతాలు ప్రజలకు ఇస్తున్నారని తెలిపారు. గూండాలను వెంటేసుకొని యథేచ్ఛగా టిడిపి అభ్యర్థులు పోలింగ్ రోజున తిరిగారన్నారు. సస్పెండ్ అయిన పోలీస్ అధికారి నారాయణస్వామి వంటి వారికి డ్యూటీ ఇచ్చి మరీ టిడిపికి అనుకూలంగా ఎస్పీ పని చేశారన్నారు. ఇప్పటికే అన్ని ఆధారాలతో ఎస్పీ,కలెక్టర్‌లపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశామని నాయకులు బాల హనుమంతారెడ్డి తెలియజేశారు.

## ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో స్కాలర్‌షిప్ టెస్టులు, అవగాహన సదస్సులు

**నరసరావుపేట, మే 16 ప్రభాతవార్త :**

ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో స్కాలర్‌షిప్ టెస్ట్‌లతో పాటు అవగాహన సదస్సులను ఈ నెల 20వతేదీ సోమవారం నిర్వహిస్తున్నట్లు పాఠశాల యాజమాన్యం గురువారం తెలియజేసింది. 2,3,4,5,6,7,8 తరగతులు చదివిన విద్యార్థినీ విద్యార్థులకు స్కాలర్‌షిప్ టెస్ట్‌లు ఏర్పాటు చేశామన్నారు. ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నందు (కృష్ణవేణి మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణం) పరీక్ష జరుగుతుందన్నారు. గణితం, సైన్స్, ఇంగ్లీష్, అర్థమాటిక్ విభాగాలలో 60 నిమిషాల పాటు పరీక్ష ఉంటుందన్నారు. గతంలో పరీక్షలు రాసినవారు కూడా ఈ టెస్ట్‌కు అర్హులన్నారు. 1,2,3 ర్యాంక్‌లు సాధించిన వారికి బహుమతులను ఆ రోజే అందజేస్తామన్నారు. అదే విధంగా ఎటువంటి ఎంట్రీ ఫీజు లేదని, భోజన సదుపాయం, స్పాట్ రిజిస్ట్రేషన్ ఉంటాయన్నారు. పూర్తిగా ఏసి క్యాంపస్, ఏసి బస్సులు, బాల బాలికలకు విడివిడిగా ఏసి హాస్టల్, హార్స్ రైడింగ్, స్విమ్మింగ్ పూల్, జిమ్ వంటి వసతులను తమ విద్యార్థులకు అందజేస్తున్నామని పాఠశాల యాజమాన్యం తెలియజేసింది.

## శేషవాహనంపై భక్తులకు దర్శనమిస్తున్న భావదేవుడు

**పొన్నూరు, మే 16, ప్రభాతవార్త:**



శ్రీ సుందరవల్లీ, రాజ్యలక్ష్మి సమేత శ్రీ సాక్షి భావనారాయణస్వామివారి బ్రహోత్సవాలలో భాగంగా రెండవ రోజైన గురువారం రాత్రి శ్రీ స్వామివారు శేషవాహనంపై పురప్రజలకు దర్శనమిచ్చారు. ఉదయం శ్రీ స్వామివారికి తిరుమంజనోత్సవం, పంచామృతస్నపన, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో శ్రీస్వామివారి ఉభయదేవేరులతో పెండ్లికుమారునిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆగమరత్న, యాజ్ఞికస్వామి ఎన్ఎస్‌కెఆర్ భట్టాచార్యులు(రాంబాబు) శేషవాహనము యొక్క ప్రాముఖ్యతను వివరించారు. సాక్షి భావదేవుడు శ్రీమన్నారాయణుడు అలంకరణలో శేషవాహనంపై వేంచేపుచేసి భక్తులకు కనువిందు చేశాడు. వైకుంఠములో నిత్యశూరులలో ప్రధానమైనవాడు అనంతుడు. ఆయన స్వామివారికి గొడుగుగా, ఆసనముగా, పాన్పుగా, వాహనముగా వివిధ రీతులలో తన సేవలను వినిగించుతాడు. అటువంటి శేషవాహనముపై వేంచేసిన స్వామివారిని దర్శించిన వారికి హితోధిక ఆయురారోగ్య, ఐశ్వర్యాలు, సర్పదోషములు తొలగి భగవత్ కృపకు పాత్రులవుతారని శాస్త్రవచనమని వివరించారు. దేవాలయాన్ని రంగురంగుల విద్యుద్దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం జరిగిన తిరుమంజనోత్సవంలో అర్చకులు గోవర్ధనం రామకృష్ణ, పరాశరం రఘునాధబాబు, పరాశరం కిషోర్‌లు పూజాధికార్యక్రమాలను నిర్వహించారు. గ్రామోత్సవంలో దర్శనమిస్తున్న స్వామివారికి భక్తులు నారికేళములు, మామిడిపండ్లు తదితర పండ్లను సమర్పించి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. దేవాలయం వద్ద భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టబడ్డాయి. అసిస్టెంట్ కమిషనర్ మండేపూడి పానకాలరావు నేతృత్వంలో సిబ్బంది భక్తులకు ఏర్పాట్లు చేశారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే రౌడీషీట్లు తెరుస్తాం

**- అర్బన్ సిఐ పొన్నూరు భాస్కర్**

**పొన్నూరు, మే 16,ప్రభాతవార్త:**



శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఎవరు వ్యవహరించిన రౌడీషీట్లు తెరుస్తామని అర్బన్ సిఐ పొన్నూరు భాస్కర్ హెచ్చరించారు. స్థానిక డప్‌పేటలో ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణల కారణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మార్కెట్‌సెంటర్ జెండాచెట్టు వద్ద భారీ పికెటింగ్ ఏర్పాటు చేశారు. ఇరువురు తాగుబోతుల మధ్య జరిగిన వాగ్వివాదం ఘర్షణలకు దారితీసిందన్నారు. దీంత ఆ ప్రాంతంలో ప్రశాంతమైన వాతావరణం ఉండాలన్న ఉద్దేశంతో పికెటింగ్ ఏర్పాటు చేసి శాంతిభద్రతలను పరిరక్షిస్తున్నట్లు చెప్పారు. యువకులు ఇలాంటి గొడవలకు కారణమై జీవితాలను పాడుచేసుకోవద్దని సూచించారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడేవారిపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. అల్లర్లు సృష్టించాలి చూస్తే ఊరుకోబోమని సంబంధితులపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. ప్రశాంతమైన వాతావరణాన్ని చెడగొట్టవద్దని కోరారు. ఇరు వర్గాలు సంయమనం పాటించాలని కోరారు. ఈ సందర్భంగా ఇరు వర్గాలకు చెందిన పలువురిని తహశీల్దార్, మండల ఎగ్జిక్యూటీవ్ మెజిస్ట్రేట్ వద్ద బైండోవర్ చేసినట్లు సిఐ భాస్కర్ చెప్పారు.

## కార్యకర్తలకు అండగా ఉంటాం

**- వైకాపా అసెంబ్లీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ**

**పొన్నూరు, మే 16, ప్రభాతవార్త:**



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటామని ఆ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ అన్నారు. పట్టణంలోని 25వ వార్డుకు చెందిన వైకాపా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు వట్టి ప్రోలు రంగారావును కలిశారు. పోలింగ్ రోజున జరిగిన విషయాలను అడిగి తెలుసుకొన్నారు. 198,199,200పోలింగ్ స్టేషన్‌లలో టిడిపివారు దౌర్జన్యం చేయడంతో వట్టిప్రోలు అడ్డుకున్నారు. అందుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకొన్నారు. అంబటి మురళీకృష్ణ వట్టిప్రోలు ఇంటికి రావడాన్ని తెలుసుకొన్న నాయకులు, కార్యకర్తలు అంబటికి ముందుగానే విజయోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వట్టిప్రోలు రంగారావుకు పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. రాబోవు రోజుల్లో సుపరిపాలన అందిస్తామన్నారు. సాంప్రదాయేతర రాజకీయాలు మాత్రమే చేస్తామన్నారు. ఎవరిని ఇబ్బంది పెట్టబోమని చెప్పారు. పొన్నూరులో సుపరిపాలన అందిస్తామన్నారు. రౌడీ రాజకీయాలకు స్వస్థి పలికిస్తామన్నారు.

## శాంసంగ్ ఏఐ ఇన్వర్టర్ కంపెష్రర్ రిఫ్రిజిరేటర్

**విజయవాడ, మే 16, ప్రభాత'వార్త' :**

భారతదేశపు ప్రముఖ కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్ వినియోగదారుల కోసం అనుకూలించదగిన ఎంపికలను అందించడం ద్వారా భారతీయ గృహాల జీవనశైలిని మెరుగుపరిచే లక్ష్యంతో తాజా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పవర్డ్ ఇన్వర్టర్ కంప్రెషర్ టెక్నాలజీతో సాంప్రదాయ అంతర్గత డిజైన్‌లో విప్లవాత్మకంగా విద్యుత్ ఖరుచలు తగ్గిస్తాయి.

## రెండు రోజుల అవగాహనా సదస్సులు

**- మాజీ సైనిక సంక్షేమ సంఘం నాయకుడు సువర్ణరాజు**

**పొన్నూరు, మే 16,ప్రభాతవార్త:**

దేశ సేవలో తరించిన మాజీ సైనికులకు సంబంధించిన అనేక సంక్షేమ కార్యక్రమాలపై రెండు రోజులపాటు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు మండల మాజీ సైనిక సంక్షేమ సంఘం నాయకుడు పొందుగల సువర్ణరాజు చెప్పారు. జీబిసి రోడ్డులోని భారతినగర్ మాజీ సైనిక సంక్షేమ కార్యాలయంలో శుక్ర, శనివారాలు అవగాహనా సదస్సులు జరుగుతాయన్నారు. బాపట్లకు చెందిన సంక్షేమ కార్యక్రమ వక్త శ్రీనివాసరావు మాజీ సైనికులకు సంబంధించిన సంక్షేమ కార్యక్రమాలను, అదే విధంగా శాప్ గురించి తెలియజేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులందరూ పాల్గొని విలువైన విషయాలపై అవగాహన పొందాలని కోరారు.

17-5pg5.qxd:17-5pg5.qxd 01/01/01 6:09 AM Page 1



# కోవాగ్జిన్‌తోనూ దుష్ఫలితాలే!

## బిహెచ్‌యు రీసెర్చ్ టీమ్ అధ్యయనం




**న్యూఢిల్లీ, మే 16:** కరోనా నివారక ఔషధం కోవాగ్జిన్ తీసుకున్న వారిలోకూడా దుష్ఫలితాలు ఎక్కువ ఉన్నట్లు బెనారస్ హిందూ వర్సిటీ పరిశోధక బృందం వెల్లడించింది. మొత్తం 926 మందిపై నిర్వహించిన అధ్యయనంలో 50శాతం మందికి శ్వాస కోస వ్యాధుల ఇబ్బందులు ఎక్కువ కనిపించాయని తేలింది. తీవ్రస్థాయి దుష్ఫలితాల్లో ఎక్కువగా గుండెపోటు గుల్లియన్ బార్‌సిండ్రోమ్: వంటివి కనిపించాయని ఒకశాతం మంది వ్యాక్సిన్‌తీసుకున్నవారిలో ఈ ఫలితాలు వెల్లడి అయ్యాయని రీసెర్చి బృందం ప్రకటించింది. బిబివి 152 వ్యాక్సిన్ దీర్ఘకాలంలో ప్రయోజనాలు భద్రతపరంగా వయోజనులపైనా, యువతపైనా ఈ అధ్యయనం జరిపినట్లు బిహెచ్‌యు రీసెర్చి బృందం ప్రకటించింది. స్ప్రింగర్ నేచర్‌జర్నల్‌లో పరిశోధక నివేదికను ప్రచురించారు.

ఇప్పటికే ఆస్ట్రాజెనెకా వినియోగం వల్ల రక్తం గడ్డకట్టడం, రక్తకణాలు పడిపోవడం వంటివాటిపై ఔషధ ఉత్పత్తి సంస్థ లండన్ కోర్టులో అంగీకరించిన దరిమిలా ఇపుడు కోవాగ్జిన్ వినియోగంపైనా దుష్ఫలితాలు ఉన్నట్లు తేలింది. వ్యాక్సిన్ తీసుకున్నవారిలో మూడో వంతుమందిలో ఈదుష్ఫలితాలున్నట్లు బృందం వెల్లడించింది. సాధారణ రుగ్మతలు, నరాల బలహీనతలు వంటివి ఎక్కువ వెల్లడి అయ్యాయని బిహెచ్‌యు బృందం వెల్లడించింది. అధ్యయనంలో 635 మంది వయోజనులు, 291 మంది యువ జనాభాపైనా నిర్వహించినట్లు నివేదికలోప్రస్తావించారు. టెలిఫోన్‌పైనే వీరందరితోను చర్చలుజరిపారు. అన్ని ప్రశ్నావళితోను వీరినుంచి మొత్తం అభిప్రాయాలను తీసుకున్నారు. ఏడాదిపాటుకొనసాగిన ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో వెలుగులోకి వస్తున్న దుష్ఫలితాలపైనా ఈ సర్వే నిర్వహించినట్లు బిహెచ్‌యు బృందం తెలిపింది. 4.6శాతం మంది మహిళల్లో రుతుక్రమం సమస్యలు కూడా వెలుగుచూసాయి. హైపోథైరాయిడిజమ్ వంటివి 2.7శాతంమందిలోను, 0.6శాతం మంది మరణించడం జరిగింది. వీరిలో నలుగురు మృతి చెందితే ముగ్గురు మహిళలు, ఒక పురుషుడుగా ఉన్నట్లు నివేదిక ఉటంకించింది. మృతిచెందిన నలుగురికీ కూడా దయాబెటిస్ ఉందని, హైపర్ టెన్షన్ ముగ్గురిలో ఉందని వివరించారు. రెండు మరణాలు గుండెపోటు కారణంగాజరిగాయి. కొవిడ్ వ్యాక్సినేషన్ తర్వాత రినో సెరెబ్రల్ మ్యూకోర్మికోసిస్ కారణంగా ఈమరణాలు జరిగినట్లు వెల్లడించారు. నాలుగో మరణం పరంగా చూస్తే ఆ మహిళలో కొన్నిసార్లు అపస్మారకంలోకి వెళ్లినట్లు తేలింది. ఇప్పటివరకూ మరణానికి కారణం తెలియరాలేదు. ఒక్కడోసు తీసుకున్న వారికంటే మూడు డోసులు తీసుకున్నవారిలో ఈ దుష్ఫలితాలు ఎక్కువ వెలుగులోకి వచ్చాయని, రెండుడోసులు కోవాగ్జిన్ తీసుకున్నవారిలో కూడా ఈరిస్క్‌ను గుర్తించినట్లు వివరించింది.



## చార్‌ధామ్ యాత్రికులకు రిజిష్ట్రేషన్ తప్పనిసరి

### బోర్డు నిబంధనలు జారీ

**డెహ్రాడూన్, మే 16:** ఇతర ప్రాంతాలనుంచి వస్తున్న చార్‌ధామ్ యాత్రీకులు విధిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఉత్తరాఖండ్‌ప్రభుత్వం ప్రకటించింది. రిజిస్ట్రేషన్ లేకుండా ఏ ఒక్కరినీ అనుమతించబోమని ప్రభుత్వ యంత్రాంగం స్పష్టంచేసింది. గత ఏడాదికంటే ఈసారి మరింతగా చార్‌ధామ్ యాత్రీకులు వచ్చే అవకాశాలున్నాయని అందువల్ల కొత్తగా మరిన్ని ఏర్పాట్లు చేసామన్నారు. ఈసారి వచ్చే ప్రయాణీకులు, యాత్రీకులు మొత్తం ముందుగా కౌంటర్లవద్ద రిజిస్ట్రేషన్‌చేయించుకోవాలని కోరారు. దేశవ్యాప్తంగా దినపత్రికల్లో కూడా ప్రకటనలు ఇస్తున్నామని, ఆన్‌లైన్‌లో కూడా విస్తృతప్రచారం చేస్తూయాత్రీకులకు మరింత అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఆన్‌లైన్ లేదా కౌంటర్ల వద్ద రిజిస్ట్రేషన్‌లవల్ల నాలుగు మందిరాలవద్ద రద్దీ పేరుకునిపోదని తొక్కిసలాటలు ఉండవని అందువల్ల భక్తులకు ఉత్తమరీతిలో దర్శనం కలుగుతుందని అన్నారు. బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్ కూడా జోషిమఠ్‌ప్రాంతంలో నిరంతరం బసచేసి పరిస్థితిని పర్యవేక్షిస్తుందని అన్నారు.

# మళ్లీ రాగానే ఉచిత విద్యుత్

## అధికార బిజెడి పార్టీ నిర్ణయం

### జగన్నాథుని ఆశీస్సులతో నవీన్ మళ్లీ అధికారంలోకి: పాండ్యన్



**భువనేశ్వర్, మే 16:** నవీన్‌పట్నాయక్ సారథ్యంలోని బిజెడి పార్టీ అధికారంలోకి రాగానే ఒడిశా ప్రజలకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తామని ఆ పార్టీ ప్రకటించింది. నవీన్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయగానే.. ఈ ఉచిత విద్యుత్‌పై తొలి ఉత్తర్వులు జారీ చేస్తారని పేర్కొంది. ఈ మేరకు నవీన్‌పట్నాయక్ సన్నిహితుడు వికె పాండ్యన్ వెల్లడించారు.

జూన్ 9న ఆ దేవదేవుడు జగన్నాథస్వామి, ప్రజల ఆశీర్వాదంతో నవీన్‌పట్నాయక్ ఆరోసారి ఒడిశా ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారన్నారు. ఈ ఉచిత విద్యుత్ వల్ల ఒడిశాలోని 90 శాతం మంది ప్రజలకు లబ్ధి చేకూరుతుందని చెప్పారు. దేవగఢ్ జిల్లాలో సిఎం నవీన్ పట్నాయక్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం నవీన్, తనకు మధ్య జరిగిన సంభాషణకు సంబంధించిన విడియోను పాండ్యన్ సోషల్ మీడియాలో షేర్ చేశారు.

ఇక బిజెడి తనఎన్నికల మేనిఫెస్టోలో.. రాష్ట్రంలో అన్ని గృహాలకు 100 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని స్పష్టం చేసింది. అలాగే 100 నుంచి 150 యూనిట్ల విద్యుత్ వాడకం ఉంటే.. అందులో 50 యూనిట్లు ఉచితమని పేర్కొన్నది. వీటివల్ల గ్రామీణ ప్రాంత వాసులు లబ్ధి పొందుతారని పార్టీ మేనిఫెస్టోలో పేర్కొంది.

అలాగే పట్టణ ప్రాంతంలోని గృహ వినియోగదారులకు సైతం అందువల్ల ప్రయోజనం కలుగుతుందని పేర్కొంది. ఇక రైతులకు సైతం ఉచిత విద్యుత్ అందిస్తామంది. ముఖ్యంగా పశ్చిమ ఒడిశా వాసులకు ఈ ఉచిత విద్యుత్ మరింత ప్రయోజనం కలుగుతుందని బిజెడి తన మేనిఫెస్టోలో ప్రకటించిన సంగతి తెలిసిందే.

సార్వత్రిక ఎన్నికలతోపాటు ఒడిశా అసెంబ్లీకి సైతం ఎన్నికలు జరుగుతున్నాయి. ఆ రాష్ట్ర అసెంబ్లీకి మూడు విడతలుగా ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పటికే ఈ నెల 13న తొలిదశ పోలింగ్ జరిగింది. మరోవైపు ఒడిశాలో అధికారాన్ని చేపట్టేందుకు బిజెపి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అయితే ఒడిశా ప్రజలు ఏ పార్టీకి పట్టం కట్టారనేది తెలియాలంటే జూన్ 4వ తేదీ వరకు ఆగాల్సిందే.

# స్లోవేకియా ప్రధానికి తప్పిన ప్రాణాపాయ ముప్పు!



**ప్రాగ్(స్లోవేకియా), మే 16:** స్లోవేకియా ప్రధానమంత్రి రాబర్ట్ ఫికోపై ఓ దుండగుడు కాల్పులు జరిపిన విషయం తెలిసిందే.తీవ్రంగా గాయపడ్డ ఆయన ప్రస్తుతం కోలుకుంటున్నారు. దుండగుడి కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన స్లోవేకియా ప్రధానమంత్రి రాబర్ట్ ఫికోకు ప్రాణాపాయ ముప్పు తప్పినట్లు ఉపప్రధాని టోమస్ తారాబా వెల్లడించారు. వైద్యుల నిరంతర పర్యవేక్షణ కొనసాగుతున్నట్లు తెలిపారు. హాండ్లోవా పట్టణంలో బుధవారం మధ్యాహ్నం ఆయనపై కాల్పులు జరిగిన విషయం తెలిసిందే. మొత్తం నాలుగు రౌండ్ల కాల్పులు చోటు చేసుకున్నాయి. దీంతో ఆయన కడుపులో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆయన్ను బన్‌స్కా బైస్ట్రికాలోని ఓ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దీన్ని పిరికిపందల చర్యగా అభివర్ణిస్తూ తీవ్రంగా ఖండించారు. ఫికో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. స్లోవేకియా ప్రజలకు భారత్ మద్దతుగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఫికో 1964లో అప్పటి చెకోస్లోవేకియాలో జన్మించారు. డెమోక్రటిక్ లెఫ్ట్ పార్టీ తరఫున 1992లో తొలిసారి స్లోవేకియా పార్లమెంట్‌కు ఎన్నికయ్యారు. 1999లో స్లోవేక్ సోషల్ డెమోక్రసీ పార్టీకి ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. 2006లో స్మెర్ పార్టీ విజయంతో ఆయన ప్రధాని బాధ్యతలు చేపట్టారు. 2010లో అధికారం కోల్పోయి ప్రతిపక్ష నేతగా మారారు. 2012లో అప్పటి ప్రధాని ఇవేటా రాడి కోవాపై పెట్టిన అవిశ్వాస తీర్మానంనెగ్గడంతో రాజకీయాల్లో ఫికో ప్రాబల్యం నిరూపితమైంది. అనంతరం జరిగిన ఎన్నికల్లో ఆయన భారీ విజయం సాధించారు. 2014లో అధ్యక్ష పదవికి ఫికో పోటీ చేశారు. రాజకీయ ప్రత్యర్థి అండ్రెజ్ కిస్కా చేతిలో ఓడిపోయారు. 2018లో అర్ధంతరంగా ప్రధాని పదవికి రాజీనామా చేయాల్సివచ్చింది. తీవ్ర ఆరోపణలు రావడంతో అప్పటి ఉప ప్రధాని పీటర్ పెల్లెగ్రినికి బాధ్యతలు అప్పగించారు. 2023లో జరిగిన ఎన్నికల్లో ఫికో తిరిగి ప్రధాని పదవి దక్కించుకున్నారు.

## కాంగ్రెస్ సీనియర్‌నేత కమలా బేనివాల్ కన్నుమూత



**జైపూర్, మే 16:** కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు గుజరాత్ మాజీ గవర్నర్ కమలా బేనీవాల్ కన్నుమూసారు. ఆమె వయసు 97 సంవత్సరాలు. కొంతకాలంగా వృద్ధాప్య సంబంధిత సమస్యలు అనారోగ్యంతో బాధపడుతున్న బేనీవాల్ జైపూర్‌లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం తుదిశ్వాస విడిచారు. ఆమె అంత్యక్రియలు గురువారమే నిర్వహించారు.

బేనీవాల్ ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. రాజస్థాన్ ఉపముఖ్యమంత్రిగా కూడా పనిచేసారు. కాంగ్రెస్‌లో పలు పదవుల్లో కొనసాగారు. గుజరాత్‌తోపాటు త్రిపుర, మిజోరమ్ గవర్నర్‌గా కూడా విధులు నిర్వర్తించారు.

# 72 గంటలు.. రూ.కోట్లల్లో నోట్లగుట్టలు

**ముంబయి,మే 16:** పన్ను ఎగవేత ఆరోపణ ఆదాయపన్ను విభాగం జరిపిన సోదాల్లో లెక్కలోకి రాని కోట్లాది రూపాయల సొత్తు బయటపడింది.సార్వత్రిక ఎన్నికల వేళ, మహారాష్ట్రలో నోట్ల కట్టల గుట్టలు వెలుగు చూశాయి. మూడు రోజులపాటు జరిపినసోదాల్లో రూ.170 కోట్ల విలువైన సొత్తును ఆదాయపన్ను విభాగం స్వాధీనం చేసుకుంది. అందులో 8కేజీల బంగారం,రూ.14కోట్ల నగదు ఉందని అదికారిక వర్గాలు వెల్లడించాయి. పన్ను ఎగవేతకు సంబంధించిన ఆరోపణలతో నాందేడ్‌లోని ఆర్థిక లావాదేవీలు జరిపే సంస్థలపై ఈ సోదాలు జరిగాయని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. పుణె,నాసిక్,నాగ్‌పుర్,పర్భని, ఛత్రపతి, శంభాజీనగర్, నాందేడ్‌కు చెందిన ఆదాయపన్ను విభాగం అధికారులు సంయుక్తంగా ఈతనిఖీలు చేపట్టారు. 25 వాహనాల్లో వచ్చినవారు మే 10 నుంచి మే 12 వరకు ఆయా సంస్థలకు చెందిన పలు కార్యాలయాలతో పాటు యాజమాన్యానికి చెందిన వ్యక్తిగత నివాసాల్లోనూ సోదాలు చేశారు. నాందేడ్‌లో ఈ స్థాయిలో రైడ్స్ జరగడం ఇదే తొలిసారి. ఈ క్రమంలో కోట్ల రూపాయిల సంపదను గుర్తించారు. దాంతో నిందితులపై అధకారులు తదుపరి చర్యలను ప్రారంభించారు. ఇదిలా ఉంటే.. దొరికిన సొమ్మును లెక్కించడానికి 14 గంటల సమయం పట్టినట్లు సమాచారం. బస్తాలోలన ఉన్న డబ్బును బయటకు తీస్తున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.

# యుద్ధంపై చర్చలకు సిద్ధమే..

## మా ప్రయోజనాలనూ పరిగణనలోకి తీసుకోవాలి:రష్యా అధ్యక్షుడు పుతిన్



**కీవ్, మే 16:** ఉక్రెయిన్‌తో యుద్ధంపై చర్చలు జరిపేందుకు తాము సిద్ధంగానే ఉన్నామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. ఆ సంప్రదింపుల్లో తమ దేశ ప్రయోజనాలనూ తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొన్నారు. పుతిన్ గురువారం నుంచి రెండు రోజులపాటు చైనాలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో చైనాకు చెందిన ఓ వార్తాసంస్థతో ఆయన ముఖాముఖి మాట్లాడారు. 'యుద్ధం గురించి చర్చలు జరిపేందుకు మేమెప్పుడూ నిరాకరించలేదు. ప్రస్తుత ఘర్షణకు శాంతియుత మార్గాల్లో సమగ్ర, సుస్థిర పరిష్కారాన్ని మేం కోరుకుంటున్నాం. ఉక్రెయిన్ విషయంపై సంప్రదింపులకు మేం సిద్ధం. కానీ ఆ చర్చల్లో– మాతో సహా అన్ని భాగస్వామ్య దేశాల ప్రయోజనాలను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలి' అని పుతిన్ పేర్కొన్నారు. తమ దేశ ప్రాదేశిక సమగ్రతను పునరుద్ధరించడం, రష్యా బలగాల ఉపసంహరణ, ఖైదీల విడుదల, ఘర్షణకు బాధ్యులెవరో తేల్చేందుకు ట్రైబ్యునల్ ఏర్పాటు వంటి అంశాలు రష్యాతో యుద్ధంపై చర్చల ఎజెండాలో ఉండాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పట్టుపడుతున్న సంగతి గమనార్హం.

**జెలెన్‌స్కీ విదేశీ పర్యటనలన్నీ వాయిదా**

ఈశాన్య ఉక్రెయిన్‌లోని ఖర్కీవ్ ప్రాంతంలో రష్యా దూకుడు పెంచిన నేపథ్యంలో జెలెన్‌స్కీ కీలక నిర్ణయం తీసుకున్నారు. స్పెయిన్, పోర్చుగల్ సహా మరికొన్ని దేశాలకు రాబోయే కొన్ని రోజుల్లో తానుచేపట్టాల్సిన పర్యటనలను వాయిదావేసుకున్నారు. వారం రోజులుగా రష్యా దాడుల ఉద్ధృతి పెరగడంతో ఖర్కీవ్ నుంచి దాదాపు 8వేలమంది వలస బాట పట్టిన సంగతి గమనార్హం.

**ఉక్రెయిన్‌కు 200 కోట్ల డాలర్ల ఆయుధ ప్యాకేజీ ప్రకటించిన అమెరికా**

ఉక్రెయిన్‌కు అమెరికా 200 కోట్ల డాలర్ల ఆయుధ ప్యాకేజీ అందించనుంది. ఉక్రెయిన్ పర్యటనలో ఉన్న అగ్రరాజ్య విదేశాంగ మంత్రి అంటోనీ బ్లింకెన్ బుధవారం ఈ మేరకు ప్రకటన చేశారు. అయితే ఈ ప్యాకేజీలో దాదాపు 160 కోట్ల డాలర్ల వరకు.. అమెరికా ఇప్పటికే కేటాయించిన 6 వేలకోట్ల డాలర్ల ప్యాకేజీ నుంచి రానున్నాయి. ఉక్రెయిన్ పర్యటనలో ఉన్న బ్లింకెన్ తాజాగా కీవ్ సరిహద్దుల్లోని డ్రోన్ తయారీ కేంద్రాన్ని సందర్శించారు.

**16 మంది శ్రీలంక మాజీ సైనికుల మృతి**

రష్యా, ఉక్రెయిన్‌మధ్య జరుగుతున్న యుద్ధంలో ఇప్పటిరకు తమ దేశ మాజీ సైనికులు 16 మంది మరణించారని శ్రీలంక రక్షణ శాఖ బుధవారం వెల్లడించింది. ఇంకా 288 మంది లంక మాజీ సైనిక సిబ్బంది ప్రస్తుతం అక్కడి యుద్ధంలో (ఇరు దేశాల తరఫున) పోరాడుతున్నారని పేర్కొంది. వారిని సురక్షితంగా స్వదేశానికి రప్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపింది. విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ కొన్ని మోసపూరిత ఏజెన్సీలు వారిని యుద్ధరంగంలోకి పంపించాయని ఆరోపించింది. రమేశ్ అనే భారతీయ ఏజెంట్ సహా పలువురు శ్రీలంక ఏజెంట్ల పాత్ర ఇందులో ఉందని పేర్కొంది.

# 'పోల్' పదనిసలు



కాశ్మీర్‌లోని పూంఛ్ జిల్లాలో గురువారం పిడిపి చీఫ్ మెహబూబాముఫ్తీ తరఫున ప్రచారం జరిపిన ఆమె కుమార్తె ఇతిజా ముఫ్తి

## నాలుగు విడతల్లో ఓటరు భాగస్వామ్యం 67%: సిఇసి

**న్యూఢిల్లీ, మే 16:** సార్వత్రిక ఎన్నికల్లో ఇప్పటివరకూ జరిగిననాలుగు విడతల ఎన్నికల్లో 66.95శాతంమంది ఓటుహక్కు వినియోగించుకున్నారని ఎన్నికల సంఘం ప్రకటించింది. ఇప్పటివరకూ 97 కోట్లమంది ఓటర్లలో 45.10 కోట్లమంది పోలింగ్‌లోపాల్గొన్నట్లు తెలిపింది. మిగిలిన మూడు విడతల పోలింగ్‌లోను ఓటర్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ ఓటుహక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తిచేసింది. నాలుగోదశ ఎన్నికల్లో 69.16శాతం పోలింగ్ నమోదదయిందని, 2019 పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే 3.65శాతం ఎక్కువ ఓటింగ్‌జరిగిందని ఎన్నికల సంఘం స్పష్టంచేసింది. మూడోదశ పోలింగ్‌లో 65.68శాతం నమోదయిందని, అదే 2019 ఎన్నికలతోపోలిస్తే 68.4శాతంగా ఉందని వివరించింది. ఇక రెండోదశ ఎన్నికల్లో ఏప్రిల్ 26వ తేదీ జరిగిన పోలింగ్‌లో గత ఏడాది 69.64శాంతోపోలిస్తే తగ్గింది. 66.71శాతం మాత్రమే నమోదయింది. ఇకమొదటి విడతగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గత ఏడాది కంటే తక్కువ నమోదయింది. గత ఏడాది 69.43శాతం నమోదయితే ఈ సారి 66.శాతం మాత్రమే నమోదయినట్లు ఎన్నికల సంఘంప్రకటించింది.

మిగిలిన మూడుదశల్లోను ఓటర్లలో ఎక్కువ చైతన్యం తెచ్చేందుకు కృషిచేస్తున్నామనిరాష్ట్రాల ముఖ్య ఎన్నికల అధికారులు ఓటర్లలో చైతన్యకార్యక్రమాన్ని మరింతగాపెంచాలని కోరారు. మొత్తం నాలుగుదశల్లో ఇప్పటివరకూ 23 రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల్లో 379 స్థానాలకు పోలింగ్ పూర్తయింది.ఇక ఎక్కువ మంది ఓటర్లు రావడంపై సిఇసి రాజీవ్‌కుమార్‌మాట్లాడుతూ భారతీయ ఓటర్లు ప్రపంచంలో ఎక్కడ ఉన్నా సరే వస్తుండటం శుభసూచకమన్నారు. ఇదే భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు పట్టుకొమ్మవంటిదన్నారు. భారీ సంఖ్యలో ఓటర్లు తరలివచ్చి తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తిచేసారు. బ్యాంకులు, పోస్టాఫీసులు, ప్రైవేటు సంస్థలు, టెలికాం ప్లాట్‌ఫారాలపైనా ఓటర్లలో చైతన్యం తెచ్చేందుకు విస్తృతప్రచారం

## సిఎం షిండే లగేజిని తనిఖీచేసిన ఎన్నికల అధికారులు

**ముంబయి, మే 16:** మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్‌షిండే లగేజిని ఎన్నికల సంఘం అధికారులుతనిఖీలుచేసారు. హెలికాప్టర్‌లో ఆయన వెంట తెచ్చిన సూట్‌కేసులు, బ్యాగ్‌లను తెరిచి చెక్‌చేసారు. మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో ఈసంఘటన జరిగింది. శివసేన అభ్యర్థి ప్రస్తుత ఎంపి హేమంత్ గాడ్సేకు మద్దతుగా ఎన్నికల ప్రచారంకోసం సీఎం ఏక్‌నాథ్‌షిండే గురువారం నాసిక్‌లోని పంచవటికి హెలికాప్టర్‌లోచేరుకున్నారు. ఈ సందర్భంగా ఇసి అధికారులు ఆయన లగేజిని తనిఖీచేసారు. కాగా సీఎం ఏక్‌నాథ్‌షిండే హెలికాప్టర్లలో బ్యాగులు తీసుకెళుతున్నారని శివసేన ఎంపి సంజయ్‌రౌత్ ఆరోపించారు. ప్రజలమద్దతు తమకే ఉందనిచెప్పుకుంటున్న ఆయనకు ఓటర్లనుప్రలోభ పెట్టడానికి డబ్బు ఎందుకు అవసరం అని ప్రశ్నించారు. తమ హెలికాప్టర్లను తనిఖీచేసే సమయం ఎన్నికల అధికారులకు ఉందికానీ ఈ వ్యక్తులపై ఎలాంటి చర్యలు తీసుకోరని సోషల్‌మీడియాలో పోసుపెట్టారు. అలాగే సిఎం షిండే సిబ్బంది హెలికాప్టర్లనుంచి సూట్‌కేసులు, బ్యాగులు తీసుకెళు తున్న విడియోక్లిప్‌ను కూడా షేర్‌చేసారు. దీనితో గురువారం ఇసిఅధికారులు షిండే లగేజిని తనిఖీచేసారు.

## బిజెపి హయాంలో సంపన్నులకే రుణమాఫీ: ప్రియాంక



**రాయ్‌బరేలి,మే 16:** ఛత్తీస్‌ఘడ్, రాజస్థాన్ సహా మేం అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రైతు రుణాలను మాఫీ చేశామని కానీ కాషాయ పాలకులు ఏంచేశారో ప్రజలు గమనించాలని కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలోభాగంగా యుపిలో ప్రియాంక ఎన్నికల సభల్లోమాట్లాడారు. తాము రైతుల రుణాలు మాఫీచేస్తే కాషాయ పాలకులు సంపన్నుల రుణాలు మాఫీచేసారని చెప్పారు. ఆవుల గురించి బిజెపినేతలు మాట్లాడుతుంటారని, కానీ గోశాలల్లో గోవుల పరిస్థితి దయనీయంగా ఉందని ఆమె ఆందోళన వ్యక్తంచేసారు. మోడీ సర్కారు బడా పారిశ్రామికవేత్తల సంక్షేమంకోసమే పనిచేస్తున్నదని, మతపరమైన రిజర్వేషన్లు తెచ్చేందుకు తహతహలాడుతోందని రాజ్యాంగం రద్దు ఏకైక లక్ష్యంగా పనిచేస్తోందని అందుకే అబ్‌కీబార్ చార్‌సౌపార్ అంటూ నినాదాలు గుప్పిస్తోందని ప్రియాంక మండిపడ్డారు. యుపిలోని అమేథి, రాయ్‌బరేలి నియోజకవర్గాలపైనే ఇపుడు గాంధీ కుటుంబం ఎక్కువ దృష్టిసారించింది. అమేథిలో కాంగ్రెస్ విదేయుడు కిశోరిలాల్‌శర్మ విజయంకోసం ప్రియాంకగాంధీ అనేకర్యాలీల్లోఇప్పటికే పాల్గొనిమోడీ, యోగి పాలనపై ధ్వజమెత్తారు. అలాగే రాయ్‌బరేలిలోకూడా ఆమె తన సోదరుడు రాహుల్ విజయం కోసం అవిరళ కృషిచేస్తున్నారు.

## మోడీకి ఎంతో సాయం చేసా: శరద్‌పవార్



**ముంబయి, మే 16:** సంక్షోభం సమయంలో నరేంద్రమోడీకి తాను ఎంతో సాయం చేసానని అలాంటి తనపైనే ఇపుడుమోడీ విమర్శలు చేస్తున్నారని ఎన్సీపీ అధినేత శరద్‌పవార్ వ్యాఖ్యానించారు. ఎన్సీపీఎస్పీ అధినేత పవార్ మోడీ తనపై చేసినవ్యాఖ్యలను తిప్పికొట్టారు. ఇపుడు నరేంద్రమోడీ ఏం మాట్లాడినా తాను పట్టించుకోనని అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శరద్‌పవార్‌ను ప్రధానిమోడీ పరోక్షంగా విమర్శించారు. కేంద్ర వ్యవసాయ మంత్రిగా ఉన్నపుడు రైతులకోసం ఆయన ఏమీచేయలేదన్నారు. అందుకే రైతులు కష్టాల్లో ఉన్నారన్నారు. ఈవ్యాఖ్యలపై పవార్‌స్పందిస్తూ తాను కేంద్ర వ్యవసాయ మంత్రిగా ఉన్నపుడు అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రి నేటిప్రధాని అయిన మోడీకి చాలా సాయం చేసానని తెలిపాడు. ఆయన వ్యవసాయ రంగం సమస్యలతో నాదగ్గరకు వచ్చేవారని నన్ను గుజరాత్‌కు కూడా తీసుకెళ్లారని, ఒకసారి ఆయన ఇజ్రాయెల్‌ను సందర్శించాలనుకున్నారు. నేను ఆయననుఅక్కడికి కూడా తీసుకెళ్లానని, ఇపుడు నరేంద్రమోడీ ఏం మాట్లాడినా నేను పట్టించుకోనని పవార్ అన్నారు.

## ఇద్దరు టిఎంసి అభ్యర్థుల నామినేషన్లు రద్దుచేయాలి

### బెంగాల్‌లో బిజెపి నిరసనలు

**కోల్‌కత్తా, మే 16:** పశ్చిమబెంగాల్‌లో ఒక సిట్టింగ్ ఎంపి సహా ఇద్దరు తృణమూల్ కాంగ్రెస్ అభ్యర్థుల నామినేషన్లను రద్దుచేయాల్సిందేనని భారతీయ జనతాపార్టీ డిమాండ్‌చేస్తోంది. వారినామినేషన్ పత్రాల్లో తీవ్రమైన లోపాలున్నాయని రాష్ట్ర బిజెపి ఎన్నికల కమిషన్‌ని ఆశ్రయించింది. బిజెపి పశ్చిమబెంగాల్‌ప్రధానకార్యదర్శి జగన్నాథ్‌ఛటోపాధ్యాయ మీడియాతో మాట్లాడుతూ కోల్‌కత్తా దక్షిణ్‌నుంచి టిఎంసి అభ్యర్థి సిట్టింగ్ ఎంపి మాలారాయ్ ఎంపిగానేకాకుండా కోల్‌కత్తామున్సిపల్ కార్పొరేషన్‌ఛైర్‌పర్సన్‌గా కూడా ఉన్నారని లాభదాయకమైనదిగాపరిగణించే ఆపదవికి రాజీనామా చేయకుండానే ఆమె ఈసారి నామినేషన్ వేసారని ఛటోపాధ్యాయ ఆరోపించారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని బసిర్హట్ స్థానంనుంచి పోటీచేస్తున్న హాజీ నూరుల్ ఇస్లాం నామినేషన్‌కూడా రద్దుచేయాలని బిజెపి డిమాండ్‌చేస్తోంది. ఇదేనియోజకవర్గంనుంచి టిఎంసి ఎంపిగా 2009నుంచి 2014వరకూపనిచేసారు. నామినేషన్‌దాఖలుచేసే వారెవరైనా గతంలోప్రభుత్వ, శాసనసభ పార్లమెంటరీ హోదాలోఉన్నట్లయితే తమ నామినేషన్‌తోపాటుగత పదిసంవత్సరాలకుసంబంధించి ప్రభుత్వం నుంచి నోడ్యూ సర్టిఫికేట్‌అందించాలి. కాని నూరుల్ ఇస్లాం ఆ సరిఫ్టిఫికేట్ ఇవ్వలేదని బెంగాల్ బిజెపి కార్యదర్శి జగన్నాథ్‌ఛటోపాధ్యాయ అభ్యంతరాలు వ్యక్తంచేసారు. బీర్భుమ్ నియోజకవర్గానికి తమ మొదటి అభ్యర్థి మాజీ ఐపిఎస్ అధికారి దేబాసిస్‌ధర్‌నామినేషన్‌ను ఇదేకారణంతో రద్దుచేసారని ఛటోపాధ్యాయ గుర్తుచేసారు. దీనితో తాము అభ్యర్థిని మార్చాల్సి వచ్చిందన్నారు. రాయ్ ఇస్లాం నామినేషన్లలో ఈలోపాలను ఎత్తిచూపుతూ ఇప్పటికే ఈసీని ఆశ్రయించామని ఈ విషయంలో సుప్రీంకోర్టు సహా ఎంతవరకూ అయినా వెళతామని ఆయన స్పష్టంచేసారు.

17-5p-6exHMNWJQE.qxd:17-5p-6exHMNWJQE.qxd 01/01/01 8:10 AM Page 1



# స్వాతి మలివాల్ ఇంటికి ఢిల్లీ పోలీస్ బృందం

**న్యూఢిల్లీ, మే 16:** ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ సహాయకుడు తనపై దాడిచేసాడన్న ఎంపి స్వాతి మలివాల్ ఇంటికి విచారణ నిమిత్తం ఢిల్లీపోలీసుల బృందం వెళ్లింది. అదనపు కమిషనర్ ర్యాంకు అధికారి రాజ్యసభ ఎంపి నివాసానికి వెళ్లిసంఘటనకు సంబంధించిన వివరాలను రాబట్టేందుకు యత్నించింది. మూడురోజులక్రితమే స్వాతి మలివాల్ సివిల్‌లైన్స్ పోలీస్ స్టేషన్‌కువెళ్లి కేజ్రీవాల్ వ్యక్తిగత సిబ్బంది తనపై దాడిచేసాడని, ముఖ్య మంత్రి అధికారిక నివాసంలోనే ఇలా జరిగిందని ఫిర్యాదుచేసారని పోలీస్ అధికారులు తెలిపారు. అయితే ముందస్తుగా ఎలాంటి లిఖిత పూర్వక ఫిర్యాదు ఇవ్వలేదని స్పష్టంచేసారు. జాతీయ మహిళా హక్కుల కమిషన్ కేజ్రీవాల్ సిబ్బంది భిభవ్ కుమార్‌పై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. స్వాతి మలివాల్ ఆరోపణల దృష్ట్యా బిభవ్‌కుమార్‌కు సమన్లు జారీచేసి శుక్రవారం ఉదయం 11 గంటలకల్లా హాజరు కావాలని ఆదేశించింది.



స్వాతి మలివాల్‌పై దాడిచేసిన మాట వాస్తవమేనని ఆప్‌నాయకుడు సంజయ్ సింగ్‌కూడా మలివాల్‌కు మద్దతుగా నిలిచారు. ఆమెపై దాడినిఆయన తీవ్రంగా ఖండించారు.

# 18 నుండి వేదాద్రి యోగానంద లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు



బ్రహ్మోత్సవాల గోడపత్రిక, ఆహ్వాన కరదీపికలను ఆవిష్కరిస్తున్న ఇఓ శివవరపు హేమలతదేవి, ఆలయ సిబ్బంది

**జగ్గయ్యపేట, మే 16, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం వేదాద్రి శ్రీయోగానంద లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో ఈనెల 18 నుండి 25వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు సన్నద్ధం అయినట్లు ఇఓ శివవరపు హేమలతదేవి తెలిపారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వివిఎల్ ఇందిరాదత్తు ఆధ్వర్యంలో నిర్వహించే ఈమహోత్సవాలకు సంబంధించిన గోడపత్రిక, ఆహ్వాన కరదీపికలను ట్రస్టీవారి తరపున రామ్‌ప్రసాద్ సమక్షంలో ఇఓ శివవరపు హేమలతదేవి ఆవిష్కరించారు. ఈనెల 22వ తేదీ రాత్రి గం.12లకు స్వామివారి కళ్యాణ మహోత్సవం జరుగుతుందని తెలిపారు. కొండపైన వేంచేసివున్న జ్వాలా నరసింహస్వామి వారి సన్నిధిని చేరుకునేందుకు ఇటీవల కొండపైకి ఘాట్‌రోడ్ నిర్మాణంచేసినట్లు వెల్లడించారు. హైదరాబాద్‌కు చెందిన నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హెచ్‌బిసిఆర్ అండ్ పిబిసిఆర్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ మెడికల్ ఆంకాలజీ డాక్టర్ యు శ్రీహరి దంపతులు వితరణతో ఘాట్ రోడ్డు నిర్మాణం జరిగిందన్నారు.

**విశ్వవైద్యుడు శ్రీలక్ష్మీనారసింహుడు :** సుప్రసిద్ధ వేదాద్రి శ్రీలక్ష్మీ నరసింహస్వామి క్షేత్రం మహాపుణ్య క్షేత్రం. సర్వాంగ సుందరంగా అలంకరించిన కళ్యాణ మండపంలో శ్రీస్వామివారి తిరుకళ్యాణ మహోత్సవం నిర్వహించేందుకు ఆలయ కార్యనిర్వహణాధికారి అన్నిఏర్పాట్లు పూర్తి చేశారు. ఇక స్థలపురాణం ప్రకారం ప్రశాంతతకు మారుపేరుగా ప్రముఖ పాంచనారసింహక్షేత్రాలలో వేదాద్రి ఒకటి. విశ్వవైద్యునిగా భక్తుల ఆరాధనలు పొందుతున్న ఈక్షేత్రంలో నృసింహస్వామి ఐదురూపాల్లో అవతరించి యోగానంద లక్ష్మీనరసింహస్వామిగా పూజలు అందుకుంటున్నారు. పవిత్ర కృష్ణవేణి నదికి అభిముఖంగా వున్నఈక్షేత్రం ప్రశాంతతకు నిలయంగా భాసిల్లుతోంది. విజయవాడ హైదరాబాదు ప్రధాన రహదారిలో చిల్లకల్లు కూడలికి పదికిలో మీటర్లదూరంలోవుంది. ఈక్షేత్రమునకు పౌరాణిక ప్రాశశ్చ్యతవుంది. ఈఆలయమునకు ప్రాకారాదులు దాదాపు 800-900 సంవత్సరములకు పూర్వం రెడ్డిరాజులు నిర్మించారు. ఉదారులైన దయాశీలురైన దైవచింతన కలిగినవారి పోషణలో ఆలయము సకల వైభవములతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దబడి సర్వతో ముఖాభివృద్ధి చెందుతున్నది. ఈక్షేత్రమును కవిత్రయములో ఒకరైన ఎర్రాప్రగడ, కవిసార్వభౌముడైనశ్రీనాధుడు మొదలైన మహాకవులు, నారాయణ తీర్థులువంటి ప్రముఖ వాగ్గేయకారులు దర్శించి కృతార్థులైనారు. ఈ దేవస్థానానికి ముక్త్యాల మాజీ సంస్థానాధీశులు వంశపారంపర్య ధర్మకర్తలు. ఈపుణ్యక్షేత్రానికి భక్తులు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ప్రాంతాలనుండి వచ్చి దర్శించి కృతార్థులవుతున్నారు.

ఆలయంలో రోజుల తరబడి వేచివుండి ప్రదిక్షణములుచేసి శ్రీవారిని సేవించి, భజించి, శారీరక, మానసిక రుగ్మతల నుండి గ్రహ సంబంధ బాధల నుండి విముక్తులై భక్తులు ధన్యులవుతున్నారు.

స్వామివారి కృపతో సంతానంలేనివారు సంతతి పొందుతున్నారు. పావన కృష్ణవేణమ్మ, కొండగాలి, ఏటిగాలి ప్రశాంత వాతావరణంలో భక్తులు నిరంతర భజనతో ఎంతటి దీర్ఘకాల శారీరక , మానసిక, రుగ్మతలనైనా మటుమాయం కావటం ఈక్షేత్రంలోని మహత్తుగా భక్తులు విశ్వశిస్తారు. యాత్రికులు బసచేసేందుకు వీలుగా దేవాలయ ప్రాంగణంలో వసతి అవకాశంవుంది.

# వారణాసిలో మోడీపై వృద్ధ చిరువ్యాపారి పోటీ

**వారణాసి, మే 16:** ప్రధాని నరేంద్రమోడీపై వారణాసిలో ఓ వృద్ధుడు ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్నాడు. ఆయనపేరు రామ్‌కుమార్ వైద్య. మధ్యప్రదేశ్‌లోని దతియా జిల్లా ఉందర్‌ఘడ్ నివాసి అయిన వైద్య చిన్న కిరాణ దుకాణం నడుపుకుంటాడు. మోడీపై పోటీచేసేందుకు నామినేషన్ టైమ్‌లో 25 వేల రూపాయల నాణేలతో నామినేషన్ పత్రాలు కొనుగోలుచేసి అధికారులకు తలనొప్పి రప్పించాడు. చుట్టుపక్కలప్రాంతాల్లో చురాన్ బుదియా అమ్ముతూ వేలల్లో నాణేలను పోగేసి వాటినే ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు సమర్పించారు. వాటినిచూసి వాళ్లు కంగుతిని తల్లకిందులయి నాణేలను లెక్కించారు. వారణాసిలో నా మినేషన్ కోసం 550 కిలో మీటర్లు ప్రయాణించి మరీ వారణాసి వచ్చాడు. ప్రతిపాద కులుగా వారణాసిలోని కొందరు ఆటోడ్రైవర్లు సంతకాలు చేసారు. ఎన్నికల బరిలో దిగడం ఆయనకు కొత్తేమీ కాదు. కౌన్సిలర్ నుంచి ఎమ్మెల్యే దాకా పలు ఎన్నికల్లో పోటీచేసారు. ఈసారి పార్లమెంటు స్థానం మార్చి మోడీపై పోటీకి దిగారు. వారణాసి ప్రజల సమస్యలను పార్లమెంటులో లేవనెత్తేందుకే తాను ఇక్కడినుంచి పోటీ చేస్తున్నట్లు చెప్పాడు. ప్రధాని అయినాసరే గట్టి పోటీ ఇస్తానని చెప్పాడు. మిమిక్రీ కళాకారుడు శ్యామ్‌రంగీలా కూడా వారణాసిలో మోడీపై ఇండిపెండెంట్‌గా రంగంలోకి దిగారు. కానీ ఆయన నామి నేషన్‌ను తిరస్కరించారు. కాంగ్రెస్‌నుంచి ఎప్పటిలాగే అజయ్‌రాయ్ బరిలో నిలిచారు. జూన్ 1న వారణాసిలో పోలింగ్ జరుగుతుంది.

# విష్ణుజిత్ ఇన్‌ఫ్రా డెవలపర్స్‌తో అద్దె ఒప్పందం రద్దు

## ఆర్మూర్‌లో జీవన్‌రెడ్డి మాల్ స్వాధీనం

## హైకోర్టు ఉత్తర్వుల మేరకే : టిఎస్‌ఆర్టీసీ

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త :** హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం బకాయిలను చెల్లించనందున విష్ణుజిత్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో యాజమాన్యం చేసుకున్న అద్దె ఒప్పందాన్ని రద్దు చేసుకున్నట్లు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్‌ఆర్టీసీ) యాజమాన్యం ప్రకటించింది. నిజామాబాద్ జిల్లా ఆర్మూరు బస్‌స్టేషన్ సమీపంలోని ఆర్టీసీ స్థలంలో ఉన్న జీవన్ రెడ్డి మాల్ అండ్ మల్టీప్లెక్స్ భవనాన్ని గురువారం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది. ఈమేరకు గురువారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఒప్పందం ప్రకారం ఆర్టీసీకి చెందిన 7059 చదరపు గజాల భూమిని 33 సంవత్సరాలకు విష్ణుజిత్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ కంపెనీ బిల్ట్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ (బీవోటి) కింద 01.06.2013న లీజుకు తీసుకుందనీ, 2017లో ఆ కంపెనీని మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సతీమణి రజితా రెడ్డి టేక్ ఓవర్ చేసుకుని షాపింగ్ మాల్‌కు జీవన్ రెడ్డి మాల్ అండ్ మల్టీప్లెక్స్‌గా పేరు పెట్టారనీ, థర్డ్ పార్టీలకు అందులోని స్టాళ్లను లీజుకు ఇచ్చారని వివరించారు. ఒప్పందం ప్రకారం ఆ కంపెనీ సకాలంలో అద్దె చెల్లించలేదనీ, గత ఏడాది అక్టోబర్ వరకు రూ.8.65 కోట్ల బకాయి సంస్థకు పడిందనీ, నోటీసులు జారీ చేయడంతో అక్టోబర్ లో రూ.1.50 కోట్లను ఆ కంపెనీ చెల్లించిందని పేర్కొన్నారు. ఆ తరువాత షోకాజ్ నోటీసులు పంపడంతో అక్టోబర్‌లో రూ.1.50 కోట్లను ఆ కంపెనీ చెల్లించగా, తిరిగి షోకాజ్ నోటీసులు పంపడంతో గత ఏడాది డిసెంబర్‌లో విడతల వారీగా రూ.2.40 కోట్లను చెల్లించిందనీ, షోకాజ్ నోటీసులు సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించగా, టీఎస్‌ఆర్టీసీకి బకాయిలు చెల్లించాలని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడంతో ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరిలో విడతల వారీగా రెండు కోట్లను చెల్లించారని పేర్కొంది. ఈ కేసుపై బకాయిలన్నీ నెల రోజుల్లో చెల్లించాలని మార్చి 27న హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందనీ, బకాయిలు చెల్లించకుంటే నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని సంస్థను ఆదేశించిందని వివరించారు. నెల రోజులు గడువు పూర్తయినా మొత్తం బకాయిలను ఆ కంపెనీ చెల్లించలేదనీ, ఇప్పటివరకు రూ.2.51 కోట్ల అద్దె బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయనీ, బకాయిలు చెల్లించాలని గత 5 సంవత్సరాలుగా 20కి పైగా నోటీసులను సంస్థ జారీ చేఇసందనీ, హైకోర్టు ఉత్తర్వులు, అద్దె ఒప్పందం నిబంధనల ప్రకారం విష్ణుజిత్ ఇన్‌ఫ్రా డెవలపర్స్‌కు టర్మినేషన్ ఆర్డర్ ఇచ్చి భవనాన్ని టీఎస్‌ఆర్టీసీ స్వాధీనం చేసుకుందనీ, ప్రజల సంస్థ అయిన టీఎస్‌ఆర్టీసీ అద్దె బకాయిల విషయంలో ఏమాత్రం రాజీ పడటం లేదనీ, నిబంధనల మేరకే వాటిని వసూలు చేయడం జరుగుతుందని ఈ మేరకు టీఎస్‌ఆర్టీసీ స్పష్టం చేసింది.

# 18న ధరణి కమిటీ సమావేశం

## హాజరుకానున్న సిఎం రేవంత్‌రెడ్డి, కమిటీ సభ్యులు

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త :** భూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం ధరణి కమిటీ సమావేశం శనివారానికి వాయిదా పడింది. గురువారమే ఈ సమావేశం జరగాల్సి ఉండగా, ధరణి కమిటిలోని ఒక సభ్యుడు అందుబాటులో లేకపోవడంతో శనివారానికి వాయిదా వేసినట్లు తెలిసింది. కాగా, ఈనెల 18న తెలంగాణ సచివాలయంలో జరగనున్న ధరణి కమిటీ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీసీఎల్‌ఏ నవీన్ మిత్తల్, సిఎమ్మార్వో ప్రాజెక్టు డైరెక్టర్ వి.లచ్చిరెడ్డితో పాటు ధరణి కమిటీ సభ్యులు ఎం.కోదండరెడ్డి, ఎం.సునీల్ కుమార్, రేమండ్ పీటర్, మధుసూధన్‌తో పాటు రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు హాజరుకానున్నారు. ఈ సమావేశంలో గతంలో ధరణి సమస్యలపై నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌పై సమీక్షించనున్నారు. ధరణి పోర్టల్‌లోని వివిధ మాడ్యూళ్ల ద్వారా వచ్చిన అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నాయి. అలా పెండింగ్‌లో ఉన్న 2.45 లక్షల దరఖాస్తుల పరిష్కారమే లక్ష్యంగా చేపట్టనున్నారు. జూన్ 4వ తేదీ లోగా ఎట్టి పరిస్థితుల్లోనూ అన్ని ధరణి దరఖాస్తులు పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయనున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా, గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం రూపొందించిన ధరణి పోర్టల్‌లో లోపాల కారణంగా రాష్ట్రంలోని లక్షలాది మంది రైతులు తమ భూములపై యాజమాన్య హక్కులు కోల్పోవడం, పట్టాదార్ పాస్ పుస్తకాలలో పేర్ల మార్పిడి అంశాలలో పొరపాట్లు చోటుచేసుకున్నాయి. దీంతో లోపాల పుట్టగా ఉన్న ధరణి పోర్టల్‌ను సమూలంగా ప్రక్షాళన చేసి రైతుల ఇబ్బందులకు శాశ్వతంగా పరిష్కరించడం లక్ష్యంగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా ధరణి కమిటీని ఏర్పాటు చేసింది.

# హోర్డింగ్ కూలిన ఘటనలో కారులోనే నలిగిన ప్రాణాలు!

**ముంబయి, మే 16:** ముంబయిలో హోర్డింగ్ కుప్పకూలిన ఘటనలో 48గంటల తర్వాత కారులో రెండు మృతదేహాలు బయటపడ్డాయి. ముంబయిలోని ఘాట్‌కోసర్ వద్ద హోర్డింగ్ కుప్పకూలిన ఘటనలో మృతుల సంఖ్య 16కు చేరింది. శిథిలాలను తొలగిస్తూ.. నిన్న రాత్రి మరో రెండు మృతదేహాలు బయటపడ్డాయి. ఆ మీతులు..ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ విశ్రాంత మేనేజర్ మనోజ్ చన్సోరియా(60), ఆయన భార్య(59) గా పోలీసులు గుర్తించారు. ముంబయిలోని పలు ప్రాంతాల్లో ఆకాల వర్షం, ఈదురుగాలులు బీభత్స సృష్టించడంతో సుమారు 250 టన్నుల బరువున్న హోర్డింగ్ ఒక పెట్రోల్ పంప్‌పై కుప్పకూలిన ఘటన విదితమే. దాంతో దాని కింద దాదాపు 100 మంది చిక్కుకుపోయారు. వారిలో ఈ దంపతులు కూడా ఉన్నారు. ఈ శిథిలాలను తొలగిస్తోన్న తరుణంలో ఒక కారులో వీరి మృతదేహాలను గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ముంబయి ఏటీసీలో జనరల్ మేనేజర్ హోదాలో పనిచేసిన చన్సోరియా .. రెండు నెలల క్రితమే పదవీ విరమణ చేశారు. తర్వాత వారు నగరాన్ని వీడి,జబల్‌పూర్‌కు షిఫ్ట్ అయ్యారు. వీసా నిమిత్తం కొద్దిరోజుల క్రితం వారు ఇక్కడకు వచ్చారని బంధువులు తెలిపారు. పని పూర్తి చేసుకొని జబల్ పుర్ వెళ్తుండగా.. పెట్రోల్ ఫిల్ చేసుకునేందుకు బంక్ వద్ద కారు ఆపిన సమయంలోనే మృత్యువు వారిని కబళించింది.అయితే రెండు రోజులుగా తల్లిదండ్రులు తన ఫోన్ ఎత్తకపోవడంతో అమెరికాలోఉన్న వారి కుమారుడు ఆందోళనకు గురయ్యాడు. ఇక్కడ ఉన్న బంధువులను అప్రమత్తం చేయడంతో వారు మిస్సింగ్ ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో వారి దుర్మరణం వార్త తెలిసింది. ఇక ఈ ఘటనలో 41 మంది గాయపడానదరు. ఈ బిల్‌బోర్డు యజమాని భవిష్ భండే అత్యాశ, అధికారుల నిర్లక్ష్యం ఈ ప్రమాదానికి కారణంగా కనిపిస్తోందంటూ విమ ర్శలు వ్యక్తం అవుతున్నాయి. 40 -40 ఉండాల్సిన ఈ ఇనుప హోర్డింగ్ 120-120 సైజులో చేయించారు. లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు ఎక్కే సైజని ఓ ఆంగ్లపత్రిక పేర్కొంది. సహాయక చర్యలు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు.



# హైదరాబాద్ ఎంపి బిజెపి అభ్యర్థి మాధవీలతపై దాడి యత్నం కేసు..

## ఎంఐఎం నాయకులపై కేసు నమోదు

**హైదరాబాద్ (చార్మినార్), మే 16, ప్రభాతవార్త :** హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి మాధవిలతపై దాడికి యత్నించిన ఎంఐఎం నాయకులపై పాతబస్తీ మొగల్‌పుర పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.మొగల్‌పుర పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పి.నాగదుర్గ ప్రసాద్ కథనం ప్రకారం....లోక్‌సభ ఎన్నికలు సందర్భంగా ఈ నెల 13వ తేదీ సోమవారం మధ్యాహ్నం బీబీబజార్‌లోని ఓ పోలింగ్ కేంద్రాన్ని హైదరాబాద్ పార్లమెంట్ నియోజక వర్గం ఎంఐఎం అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ పరిశీలించిన అనంతరం మొగల్‌పుర వెళ్లారు. కొంత సేపటి తర్వాత ఎన్నికల పోలింగ్ సరళిని పర్యవేక్షించటానికి హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి మాధవి లత భవానీనగర్ నుంచి బిబిబజార్ మీదుగా మొగల్‌పుర వైపు వెళ్తున్నారు.

అదే సమయంలో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి మాధవీలత, యాకుత్‌పుర నియోజకవర్గం ఎంఐఎం యూత్ ఇంఛార్జీ అరాఫత్ యాసిన్‌లు ఎదురెదురు తారస పడ్డారు.అరాఫత్ యాసిన్ కూడ అదే సమయంలో మొగల్‌పుర వెళ్లటానికి ఎంఐఎం నాయకులతో బీబీబజార్ రహదారి విక్టోరియా హోటల్ వద్ద ఉన్నారు.మాధవి లత, అరాఫత్ యాసిన్‌లు ఎదురెదురు కావటంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది.యాకుత్‌పుర నియోజకవర్గం ఎంఐఎం యూత్ ఇంఛార్జి అరాఫత్ యాసిన్‌తో పాటు మరి కొంత ఎంఐఎం నాయకులు మాధవి లతను తిట్టడంతో పాటు దాడికి యత్నించా రంటూ బిజెపి నాయకులు ప్రవీన్ బాగ్డే, యాసిన్‌లు మొగల్‌పుర పోలీసులకు ఫిర్యాదు చేశారు.

బిజెపి నాయకుల ఫిర్యాదు మేరకు యాకుత్‌పుర నియోజకవర్గం ఎంఐఎం యూత్ ఇంఛార్జి అరాఫత్ యాసిన్‌తో పాటు మరి కొంత మంది ఎంఐఎం నాయకులపై 147,506, 509,ఆర్/బి149 సెక్షన్ల కింద కేసు నమెదు చేసుకుని విచారిస్తున్నామని ఇన్‌స్పెక్టర్ నాగ దుర్గాప్రసాద్ తెలిపారు.

# రాష్ట్రంలో ఖరీఫ్ 1.26 కోట్ల ఎకరాల్లో సాగు

## 16.50 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరం

### 65 లక్షల ఎకరాల్లో వరి నాట్లు ● పత్తి 60 లక్షల ఎకరాల అంచనా

### విత్తన రాయితీపై ఇంకా తేల్చని వ్యవసాయ శాఖ

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** రానున్న ఖరీఫ్ సీజనులో తెలంగాణ వ్యాప్తంగా కోటి 26 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతాయని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఇందుకు 16.50 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరం ఉంటుందని లెక్క కట్టింది. అయితే రైతులకు రాయితీపై విత్తనాలను సరఫరా చేసే విషయమై మాత్రం ఇంకా తేల్చక పోవడం విశేషం. కాగా రాష్ట్రంలో ఖరీఫ్ సీజనులో అన్ని పంటల్లో కెల్లా ప్రధానంగా 80 శాతానికి పైగా వరి, పత్తితే అగ్రస్థానం కానుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రం మొత్తం మీద 65 లక్షల ఎకరాల్లో వరి నాట్లు, మరో 60 లక్షల ఎకరాల్లో పత్తి, 6 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగు చేస్తారని అంచనాలు వేసింది. అలాగే కంది పంట 5.65 లక్షల ఎకరాలు, పెసర్లు 56 వేల ఎకరాలు, మినుములు 20 వేల ఎకరాలు, సోయాబీన్ 4.96 లక్షల ఎకరాల్లో సాగు చేయాలని వ్యవసాయ శాఖ నిర్ణయించింది. దీంతో వరి విత్తనాలకు సంబంధించి 16.50 లక్షల క్వింటాళ్లు, పత్తి విత్తనాలు 121 లక్షల ప్యాకెట్లను అందుబాటులో ఉంచేందుకు చర్యలు చేపట్టింది. ఇక మొక్కజొన్న 48 వేల క్వింటాళ్లు అవసరం అవుతాయి. వీటితో పాటు ఆయిల్ పంట అయిన వేరుశనగ 23 వేల ఎకరాలు, నువ్వులు 500 ఎకరాలు, కుసుమలు 3,500 ఎకరాల్లో సాగవుతుందని అంచనా వేసింది. కాగా రాష్ట్రంలో రైతులకు అలాగేవిత్తనాలను సబ్సిడీపై అందించే అవకాశాలు పరిశీలిస్తున్నా, మరో పదిహేను రోజుల్లో ఖరీఫ్ సీజను రాబోతున్న నేపథ్యంలో కూడా ఇంత వరకూ దానిపై ఇంకా ఏమీ తేల్చ లేదు. విత్తనాలకు సబ్సిడీ ఇచ్చే విషయమై వ్యవసాయ శాఖ దానికి సంబంధించిన ప్రతిపాదనలను ఇప్పటికే ప్రభుత్వానికి సమర్పించింది. విత్తన సబ్సిడీ నిమిత్తం దాదాపు 170 కోట్ల రూపాయల మేర అవసరం అవుతాయని అంచనా. వరి, మొక్కజొన్న, సోయాబీన్, మినుము కంది పంటలకు సబ్సిడీ ఇవ్వాలని గత కొంత కాలంగా రైతుల నుండి డిమాండ్ ఉంది. అయితే జీలుగ తదితర పశు గ్రాస విత్తనాలకు కేంద్రం రాష్ట్రాలకు సబ్సిడీని ఇస్తోంది.

# బిసి గురుకులాలకు రూ.187.13 కోట్లు విడుదల

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకులాలకు 187.13 కోట్ల రూపాయలను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ మేరకు దీనికి సంబంధించి ఆర్థిక శాఖ ఈ నిధులను జారీ చేసింది. ప్రస్తుత 2024-25 ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో కేటాయించిన నిధుల్లో నుండి ఫస్ట్ క్వార్టర్‌కు గాను ఈ మొత్తాన్ని మంజూరు చేసింది. బిసి గురుకుల విద్యా సంస్థల అసరాల నిమిత్తం రెండు వేర్వేరు పద్దుల కింద ఈ మొత్తం విడుదల చేసింది. రెసిడెన్షియల్ హైస్కూళ్లు, జూనియర్ కాలేజీలకు ఒక పద్దు కింద 119.59 కోట్ల రూపాయలు, మరో పద్దు కింద 67.54 కోట్ల రూపాయల చొప్పున విడుదలయ్యాయి.

# వర్షాలతో అప్రమత్తంగా ఉండండి

## వినియోగదారులకు విద్యుత్ శాఖ విజ్ఞప్తి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 16:** హైదరాబాద్ నగరంతో పాటు ఇతర జిల్లాల్లో భారీ వర్షాలు, భారీ గాలుల నేపథ్యంలో దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సిఎండి ముషారఫ్ అలీ ఫరూఖీ విద్యుత్ సరఫరా పరిస్థితులపై గురువారంనాడు సమీక్షించారు. ప్రస్తుతం సరఫరా సాధారణ స్థాయిలో ఉన్నదని తెలిపారు. భారీ గాలుల వల్ల చెట్ల కొమ్మలు, ఫ్లెక్సీల అవశేషాలు, ఇతర భవన నిర్మాణ సామాగ్రి తదితర వస్తువులు విద్యుత్ లైన్ల మీద పడే అవకాశం ఉందని, అదువల్ల వాటి పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వినియోగదారులకు ఆయన విజ్ఞప్తి చేశారు. వర్షాలు పడేటప్పుడు స్టేవైర్,విద్యుత్‌లైన్ల కింద,ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద నిలబడరాదు. వీలైనంత వరకు వాటికి దూరంగా ఉండాలి. పశువులను,పెంపుడు జంతువులను కూడా విద్యుత్ పరికరాల నుండి దూరంగా ఉంచాలి. ఎక్కడైనపా రోడ్ మీద,నీటిలో కాని విద్యుత్ తీగ పడి ఉన్న యెడెల ఆ తీగను తొక్కడంగాని,వాటి మీద నుంచి వాహనాలు నడపడం చేయరాదు. ఒకవేళ ఎక్కడైనా తెగిపడ్డట్టు ఉంటే వెంటనే సమీప విద్యుత్ సిబ్బందికి ఫోన్ చేసి తెలియజేయాలి. భారీ గాలులు,వర్షం పడేటప్పుడు విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులు ఉన్నట్లయితే విద్యుత్ పరికరాలను ఆఫ్ చేసి వెంటనే కంట్రోల్ రూమ్‌కి తెలియజేయాలి. విద్యుత్ అంతరాయ ఫిర్యాదుల నమోదు కోసం కంట్రోల్ రూమ్‌ను సంప్రదించే వినియోగదారులు తమ బిల్లుపై ముద్రితమైన యుఎస్‌సి నెంబర్‌ను సిద్ధంగా ఉంచుకోవాలి. లోతట్టు ప్రాంతాల్లో,అపార్‌మెంట్ సెల్లార్‌లలో నీళ్లు చేరితే వెంటనే అధికారులకు తెలియ జేయాలి. విద్యుత్‌కు సంబంధించి ఎలాంటి అత్యవసర పరిస్థితి ఉన్నా 1912/100/ స్థానిక ఫ్యూజ్ ఆఫ్ కాల్ ఆఫీస్‌తో పాటు సంబందిత సర్కిల్ ప్రత్యేక కంట్రోల్ రూమ్‌నకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలి.

# ఆర్టీసీ బస్సులపై దాడులు చేస్తే డ్యామేజీ ఖర్చులు వసూలు చేస్తాం:ఎండి విసి సజ్జనార్

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త :** ఆర్టీసీ బస్సులు ప్రజల ఆస్తి అనీ, వాటిని సంరక్షిం చుకోవాల్సింది ప్రజలేనని టీఎస్‌ఆర్టీసీ ఎండి విసి సజ్జనార్ పేర్కొన్నారు. ప్రజల ఆస్తిపై దాడులు చేయడం శ్రేయస్కరం కాదనీ, బస్సులు డ్యామేజీ ఖర్చులను వారి నుంచే వసూలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్ శివారులోని రాచలూరు గేట్ వద్ద కల్వకుర్తి డిపోనకు చెం దిన బస్సుపై కొందరు దుండగులు బైక్‌లపై వచ్చి దాడి చేశారని తెలిపారు. ఈ ఘటనలో బస్సు అద్దాలు ధ్వంసమయ్యాయనీ, ప్రయా ణికులంతా క్షేమంగా ఉన్నారనీ, ప్రజలను బస్సులపై ఎలాంటి కారణం లేకుండా దాడులు చేయడాన్ని టీఎస్‌ఆర్టీసీ ఏమాత్రం సహించదని స్పష్టం చేశారు. ఈ ఘటనపై రాచకొండ కమిషనరేట్ మహేశ్వ రం పోలీస్ స్టేషన్‌లో ఆర్టీసీ అధికారులు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

# 27 ఎన్‌కౌంటర్లలో 40 మంది అమాయక గిరిజనులు బలి

**చర్ల, ప్రభాతవార్త :** ఆదివాసీలను కుల నిర్మూలన చేయడమే బీజేపీ ప్రభుత్వ విధానమని నరేంద్రమోడీ సమీక్ష ఛత్తీస్‌గఢ్ ఉపముఖ్యమంత్రి విజయశర్మ, ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయి సారథ్యంలో కగార్ అనే భయంకరమైన అణచివేత ప్రచారంతో జరుగుతున్న ద్రోహపూరిత దాడులను ధైర్యంగా ఎదుర్కొని తమ ప్రాణాలను అర్పించారని దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ మావోయిస్టు పార్టీ పేరుతో విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. అదేవిధంగా ఆ లేఖలో ఈ విధంగా పేర్కొని ఉంది ... దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ వీడదీసిన పార్టీ పీఎల్‌జీఏ కామ్రేడ్‌లు పోలీసు గుండాలచే హత్య చేయబడిన గ్రామస్తులకు వినయపూర్వకమైన నివాళులు అర్పిస్తున్నాం. వారి కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం. జనవరి నుంచి ఇప్పటి వరకు దండకారణ్యంలో జరిగిన ఎన్‌కౌంటర్, క్రాస్‌ఫైర్‌లో 107 మంది చనిపోయారని ఒడిస్సా ఎంఎంసీ కమిటీ పరిధిలో 9 మంది అమరులయ్యారు. ఇప్పటి వరకు 27 సంఘటనలు జరగగా అందులో తప్పుడు ఎన్‌కౌంటర్‌లు 18 జరిగాయని అన్నారు. ఈ బూటకపు ఎన్‌కౌంటర్‌లలో 40 మంది వరకు ఆదివాసీలు చంపబడ్డారని తెలిపారు. కొచ్చేలి, చీపురుబట్టి, కాకూర్, తాకమెట్ట, పిడియా ఘటనల్లో మృతదేహాల సంఖ్య పెంచి పోలీసులు పెద్ద సక్సెస్‌గా చూపించేందుకు అమాయక ఆదివాసీలను పట్టుకుని చంపారని ఆరోపించారు. కొచ్చేలిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 13 మంది అమరులవ్వగా ... అందులో నలుగురు మాత్రమే పీఎల్‌జీఏ సభ్యులని, మిగిలిన 9 మంది గ్రామస్తులుగా తెలిపారు. కాకూర్‌లో విచక్షణా రహితంగా కాల్పులు జరిపి నిరాయుధుడిగా ఉన్న సీనియర్ కామ్రేడ్ జోగన్నను పట్టుకుని హత్య చేశారని అన్నారు. గంగలూరు పోలీసు స్టేషన్ పరిధిలోని పిడియా సమీపంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మొదట ఆరు మృతదేహాలు లభ్యమైనట్లు చెప్పగా ఆ తరువాత సంఖ్యను 12కు పెంచారని గ్రామస్తులు ఆరుగురు వరకు ఉండి ఉంటారని అన్నారు.

17-5P7exHMNWJQE.qxd:17-5P7exHMNWJQE.qxd 01/01/01 8:11 AM Page 1



# రుణమాఫీ మార్గదర్శకాల రూపకల్పన

## వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త :** రుణ మాఫీ మార్గ దర్శకాల రూప కల్పన జరుగు తోందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలి పారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి సూచన మేరకు వ్యవసాయ రుణాల మాఫీ పథకం విధివిధానాలపై చర్చించినట్లు గురువారం మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో వెల్లడించింది. అలాగే వచ్చే ఖరీఫ్ సీజనులో పంటల బీమా విధివిధానాలు, టెండర్ల నిబంధనలు, కంపెనీల అర్హతలు తదితర వాటిపై చర్చించినట్లు చెప్పారు. పంటలు నష్టపోయిన సందర్భాల్లో ఈ బీమా పథకం వారిని ఆదుకునేలా ఉండాలన్నారు. పచ్చి రొట్ట విత్తనాలను సబ్సిడీపై సరఫరా చేయాలని సూచించారు. అల్లాగే ఏప్రిల్‌లో రెండో విడత అకాల వర్షాలతో పంట నష్టాలకు సంబంధించిన వివరాలను సమర్పించాలని తెలిపారు. ఇక మట్టి నమూనాలను సేకరించి జూన్ నెలాఖరులోగా వాటి ఫలితాలు ఇవ్వాలన్నారు. అలాగే మొక్కజొన్న, పొద్దుతిరుగుడు కొనుగోళ్లు వేగవంతం చేయాలని ఆదేశించారు.

# 15 నిమిషాల ముందుగానే టెట్ పరీక్ష కేంద్రాల మూసివేత

## వెబ్‌సైట్‌లో అభ్యర్థుల హాల్‌టిక్కెట్లు.. 20 నుంచి జూన్ 2 వరకు పరీక్షలు

### ఉదయం సెషన్ 9 గంటల నుంచి 11.30 వరకు

### మధ్యాహ్నం సెషన్ 2 గంటల నుంచి 4.30 వరకు

### ఎమ్మెల్సీ ఉపఎన్నిక నేపథ్యంలో 26, 27 తేదీల్లో పరీక్షలు లేకుండా షెడ్యూల్

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)-2024 పరీక్షలను ఈ నెల 20 నుంచి జూన్ 2 వరకు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన హాల్ టికెట్లను టెట్ అధికారక వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశారు. పరీక్షా కేంద్రంలోనికి 15 నిమిషాల ముందుగానే చేరాల్సి ఉంటుందని.. పరీక్షకి 15 నిమిషాల ముందే పరీక్షా కేంద్రం గేటును మూసివేస్తామని.. కాబట్టి అభ్యర్థులు పరీక్షా కేంద్రంలోనికి 15 నిమిషాల ముందుగానే చేరుకోవాలని అభ్యర్థులకు జారీ చేసిన హాల్ టికెట్స్‌లో అధికారులు స్పష్టం చేశారు. ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రంలోనికి గంటన్నర ముందు నుంచే అనుమతించనున్నారు. ఉదయం సెషన్ పరీక్షలను ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు.. మధ్యాహ్నం సెషన్‌ని 2 గంటల నుంచి 4.30 గంటల వరకు నిర్వహించనున్నారు. పరీక్ష ముగిసిన తరువాతనే అభ్యర్థులను బయటికి పంపిస్తారు. ఈ నెల 20 నుంచి ప్రారంభం కానున్న పరీక్షలు జూన్ 2 వరకు కొనసాగనున్నాయి. ఈ నెల 27న నల్గొండ-ఖమ్మం-వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ ఉండటంతో 24 నుంచి 27 వరకు పరీక్షలు లేకుండా షెడ్యూల్‌ను రూపొందించారు. 23 తరువాత ఈ నెల 28 నుంచి జూన్ 2 వరకు పరీక్షలను నిర్వహించనున్నారు. పరీక్షలను మొదటిసారి ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నారు. గతంలో 15 రోజులపాటు పరీక్షలను నిర్వహించడం కోసం షెడ్యూల్‌ను రూపొందించగా.. ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ నేపథ్యంలో కేవలం 10 రోజులపాటు రెండు సెషన్‌లలో పరీక్షలను నిర్వహించడానికి టెట్ అధికారులు షెడ్యూల్‌ను ఫైనల్ చేశారు. ప్రతి రోజూ రెండు సెషన్‌లలో పరీక్షలను నిర్వహించనున్నారు. మే 20 నుంచి టెట్ పేపర్-2 పరీక్షలను.. మే 30 నుంచి టెట్ పేపర్-1 పరీక్షలను నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని 11 జిల్లాల్లో టెట్ ఆన్‌లైన్ పరీక్షలను నిర్వహించనున్నారు.

**టెట్-2024కు 2.86**

**లక్షల దరఖాస్తులు**

టెట్-2024కి దరఖాస్తు గడువు ముగిసే సమయానికి 2,86,386 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో పేపర్-1కి 99,958 దరఖాస్తులు రాగా.. పేపర్-2కి 1,86,428 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో ఇన్ సర్వీస్ ఉపాధ్యా యులు 48,582 మంది దరఖాస్తు చేసుకున్నారు. అందులో పేపర్-1కి 9756 దరఖాస్తులు ఉండగా.. పేపర్-2లో గణితం సబ్జెక్టుకి 22,369 దరఖాస్తులు రాగా.. పేపర్-2 సోషల్ స్టడీస్‌కి 16,457 దరఖాస్తులు వచ్చాయి.

# రెండు సెషన్‌లలో లా సెట్ పరీక్ష

## అపరాధ రుసుంతో 20 వరకు దరఖాస్తుల స్వీకరణ

### జూన్ 3న లా సెట్, పిజి లా సెట్ పరీక్షలు

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని న్యాయ శాస్త్ర కోర్సుల్లోని 3 సంవత్సరాల లా కోర్సులో చేరడానికి నిర్వహించే లాసెట్-2024 పరీక్షను ఈసారి రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. విద్యార్థుల నుంచి ఎక్కువ దరఖాస్తులు వచ్చిన నేపథ్యంలో జూన్ 3న రెండు సెషన్‌లలో పరీక్షను నిర్వహించనున్నట్టు కన్వీనర్ ప్రొఫెసర్ బి విజయలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. లాసెట్-2024తో పాటు పీజీలాసెట్-2024కి సంబంధించిన దరఖాస్తులను ఈ నెల 20 వరకు అపరాధ రుసుం రూ. 200తో స్వీకరించనున్నారు. ఇప్పటి వరకు 35వేలకుపైగా దరఖాస్తులు వచ్చినట్టు తెలిసింది. లాసెట్ నోటిఫికేషన్‌ను ఫిబ్రవరి 28న జారీ చేశారు. మార్చి 1 నుంచి దరఖాస్తు లను ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్నారు. అపరాధ రుసుం రూ. 2000తో ఈ నెల 20 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. 3 సంవత్స రాల లాసెట్ పరీక్షను జూన్ 3న ఉదయం 9 గంటల నుంచి 10.30 గంటల వరకు మరో సెషన్‌ను మధ్యాహ్నం 12,30 గంటల 2 గంటల వరకు నిర్వహిం చనున్నట్టు ప్రకటించారు. పీజీ లాసెట్, 5 సంవత్సరాల లా కోర్సులో ప్రవేశాల కోసం జూన్ 03న మధ్యాహ్నం 4 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించనున్నారు.

# 25వ తేదీ వరకు పిఇ సెట్ దరఖాస్తుల స్వీకరణ

## జూన్ 10 నుంచి 13 వరకు పరీక్షలు

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బీపీఈడీ, డీపీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఫిజికల్ ఎడ్యుకేషన్ సెట్(పీఈసెట్)-2024కు దరఖాస్తు గడువును పెంచారు. ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఈ నెల 15 (బుధవారం) వరకు ఉన్న గడువును కాస్త ఈ నెల 25 వరకు పొడిగించినట్టు పీఈ సెట్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ రాజేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందు కు సంబంధించిన నోటిఫికేషన్ మార్చి 12న జారీ చేయగా.. దరఖాస్తులను మార్చి 14 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్నారు. అపరాధ రుసుంతో మే 31 వరకు స్వీకరించనున్నట్టు నోటిఫికేషన్ జారీ సమయంలోనే ప్రకటించారు. పీఈ సెట్ పరీక్షలను జూన్ 10 నుంచి 13 వరకు నిర్వహించనున్నారు.

# 40 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలి

### సిపిఎస్‌ను రద్దుచేసి పాతపెన్షన్ స్కీమ్ అమలు చేయాలి

### పిఆర్సీని జూలై 1, 2023 నుంచే అమలు చేయాలి

### పీఆర్సీ ఛైర్మన్‌కు ఆర్‌యుపిపిటిఎస్ ప్రతిపాదనలు

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు 2వ పీఆర్సీ కోసం ఎదురు చూస్తున్నారని అందులో భాగంగా 40 శాతం ఫిట్‌మెంట్‌తో 2వ పీఆర్సీని రూపొందించాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు, తెలంగాణ రాష్ట్రం పీఆర్సీ ఛైర్మన్‌కి గురువారం తమ సంఘం తరపున ప్రతిపాదనలు సమర్పించింది. సంఘం రాష్ట్ర అధ్యక్షులు సి జగదీశ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ నర్సిములు, కోశాధికారి కట్టా గిరిజారమణ శర్మ తదితరులు తమ సంఘం తరపున ప్రతిపాదనలను సమర్పించారు. మాస్టర్ స్కేల్‌ను 32 గ్రేడ్లుగా 84 సెగ్మెంట్లుగా కొనసాగించాలని, ప్రస్తుతం ఉన్న మాస్టర్ స్కేల్‌ను అలాగే కొనసాగిస్తూ 84 సెగ్మెంట్లను అనుసరించాల్సిందిగా కోరారు. వార్షిక వేతన పెంపుదలను కనీసంగా బేసిక్‌పేలో 3.5 శాతంగా కొనసాగించాలని, ప్రస్తుత వార్షిక వేతన పెంపుదల 3 శాతం కన్న తక్కువగా ఉందని.. కావున దానికి కనీసం 3.5 శాతానికి తక్కువ కాకుండా అనుమతిస్తూ అన్నిగ్రేడ్ల వారికి న్యాయం చేయాలని కోరారు. జులై 1, 2023న గల డీఏను బేసిక్ పేతో కలిసి నూతన స్కేళ్లను నిర్ణయించాలని, ప్రభుత్వం నుంచి పెండింగ్‌లో ఉన్న 4 డీఏలను విడుదల చేయించాలని కోరారు. ఫిట్‌మెంట్‌ను కనీసం 40 శాతం ఉండేవిధంగా నిర్ణయించాలని నేతలు పీఆర్సీ ఛైర్మన్‌ని కోరారు. గత పీఆర్సీలో ఫిట్‌మెంట్‌లో అన్యాయం జరిగిందని గుర్తు చేశారు. పీఆర్సీని జులై 1, 2023 నుంచే అమలు చేయాలని కోరారు. గ్రాట్యూటీని రూ. 30 లక్షలకు పెంచాలని కోరారు. టెట్ మినహాయించి ప్రస్తుతం 2010 కన్నా ముందు ఉద్యోగంలోకి ప్రవేశించిన వారికి పదోన్నతులలో అడ్డంకులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

**పండితుల అప్‌గ్రేడేషన్‌ను వేగవంతం చేయాలి**

పండితుల పోస్టులను పండితులకే కేటాయిస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో అలాగే గ్రేడ్-2 పండితులకు టెట్ నుంచి మినహాయింపు ఇస్తూ తీర్పులను ఇచ్చిన నేపథ్యంలో .. రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్-2 భాషా పండితులకు ప్రభుత్వం కల్పించిన అప్‌గ్రేడేషన్‌కి, అలాగే పదోన్నతులకు అడ్డంకులు తొలగిపోయినందున వెంటనే ఎలక్షన కమిషన్ అనుమతి తీసుకొని ప్రత్యేక చొరవతో పదోన్నతుల షెడ్యూల్‌ను ప్రకటించేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశంకి సంఘం నేతలు గురువారం విజ్ఞప్తి చేశారు.

# ఇక వాహనాల నంబర్ ప్లేట్లపై టిజి

## కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ జారీ

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త :** తెలంగాణలో వాహనాల నంబర్ ప్లేట్లకు టీఎస్‌కు బదులు టీజీగా ఉండాలంటూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టగానే అప్పటి వరకు ఉన్న విధంగా కాకుండా వాహనాలకు టీజీ పేరును మార్చాలని నిర్ణయించింది. దీనిపై కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా, రాష్ట్ర కోడ్ టీజీ ఉండే విధంగా గెజిట్ నోటిఫికేషన్‌ను కేంద్రంలోని ఉపరితల రవాణా శాఖ నోటిఫికేషన్ రిలీజ్ చేసింది. దీంతో ఇకపై వాహనాల నంబర్ ప్లేట్లపై టీఎస్ స్థానంలో టీజీ ఉండే విధంగా రిజిస్ట్రేషన్ చేయాలని తెలిపింది. కేంద్రం నోటిఫికేషన్ ప్రకారం సీరియల్ నంబర్ 29 ఎ టీఎస్ కింద రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల కోసం వాహనాలపై రిజిస్ట్రేషన్ గుర్తు టీజీగా సవరించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు.

# నిలిచిపోయిన బదలీలు, పదోన్నతుల ప్రక్రియను పూర్తి చేయాలి

## విద్యా శాఖ ముఖ్యకార్యదర్శికి పిఆర్‌టియు టిఎస్ విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గతంలో నిలిచిపోయిన బదలీలు మరియు పదోన్నతుల ప్రక్రియను వెంటనే చేపట్టి, పూర్తి చేయాలని పీఆర్‌టీయూ టీఎస్ నేతలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ గురువారం సచివాలయంలో విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంకి వినతిపత్రం సమర్పించారు. టెట్‌తో నిమిత్తం లేకుండా ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు కల్పించాలని కోరినట్టు సంఘం నేతలు తెలిపారు. గతంలో బదలీ పొందిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని కోరగా అందుకు సానుకూలంగా స్పందించిన విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ఎన్నికల కమిషన్ అనుమతి తీసుకొని ప్రక్రియను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని శ్రీపాల్ రెడ్డి, కమలాకర్ తెలిపారు. టెట్ విషయంలో సరైన సమాచారాన్ని అందించకుండా ఉపాధ్యాయులను గందర గోళానికి గురిచేసిన పాఠశాల విద్య కమిషనర్ శ్రీదేవసేన, అదనపు సంచాలకులు లింగయ్యపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని పీఆర్‌టీయూ నేతలు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సమస్యలను పట్టించుకోకుండా అక్రమాలకు పాల్పడినవీరిపై చర్యలుతీసుకోవాలని విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి వెంకటేశంకు విజ్ఞప్తి చేశారు.

# ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులు చేపట్టాలి

### ముఖ్యమంత్రికి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి విజ్ఞప్తి

### ఇసి అనుమతితో చేపడతామని

### హామీ ఇచ్చిన విద్యా శాఖ ముఖ్యకార్యదర్శి

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పాఠశాలల పునః ప్రారంభం కంటే ముందే విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి గురువారం వినతిపత్రం సమర్పించారు. అందుకు వెంటనే స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంతో చర్చించి నిర్దిష్టమైన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని సూచించి.. వెంటనే బుర్రా వెంకటేశంకి ఫోన్ చేసి చెప్పారు. సీఎం సూచన మేరకు ఎమ్మెల్సీ నర్సిరెడ్డితోపాటు యూఎస్‌పీసీ, జాక్టో నాయకులతో గురువారం మధ్యాహ్నం బుర్రా వెంకటేశం చర్చలు జరిపారని యూఎస్‌పీసీ, జాక్టో నేతలు తెలిపారు. 2010 ఆగస్టు 23కి పూర్వం నియామకమైన ఉపాధ్యాయులకు టెట్‌తో నిమిత్తం లేకుండా పదోన్నతులు ఇవ్వాలని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చినందున మరియు ప్రధానోపాధ్యాయులకు, పాఠశాల స్థాయి మారిన సందర్భంలో మాత్రమే టెట్ అవసరమైని ఎన్‌సీటీఈ వివరణ ఉత్తర్వులు ఇచ్చినందున పదోన్నతులకు గల ఆటంకాలన్నీ తొలగిపోవడంతో.. నిలిచిపోయిన ప్రక్రియను ప్రారంభించాలని కోరగా.. అందుకు అంగీకరించిన విద్యా శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం ఎన్నికల సంఘం అనుమతి తీసుకొని బదలీ అయి రిలీవ్ కాకుండా ఉన్న ఉపాధ్యాయులను వెంటనే బదలీచోటకి పంపిస్తామని స్పష్టం చేశారు. మోడల్ స్కూల్స్, ఆశ్రమ, గురుకుల పాఠశాలల్లో బదలీలు, పదోన్నతుల ప్రక్రియను స్కూల్స్ పునః ప్రారంభించేలోగా చేపడతామన్నారు. సీఎం సూచన మేరకు ఆయా శాఖల అధికారులతో మాట్లాడతానని తెలిపారు. పాఠశాలల్లో సర్వీస్ పర్సన్స్ నియామకం, ఉచిత విద్యుత్తుపై నిర్ణయం తీసుకుంటామన్నారు. పర్యవేక్షణాధాకారుల పదవుల భర్తీపై న్యాయ సలహాలు తీసుకొని ప్రత్యామ్నాయ వ్యవస్థను ఏర్పాటు చేసే యోచనలో ఉన్నట్టు తెలిపారని యూఎస్‌పీసీ, జాక్టో నేతలు తెలిపారు. యూఎస్‌పీసీ, జాక్టో నాయకులు జంగయ్య, అశోక్ కుమార్, లింగారెడ్డి, జి సదానందం గౌడ్, కె కృష్ణుడు, జాడి రాజన్న, బి కొండయ్య, ఎస్ హరికృష్ణ, చావ రవి, పి నాగిరెడ్డి, గీతాంజలి, లక్ష్మారెడ్డి తదితరులు చర్చల్లో పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక ఎన్నికలు నిర్వహించొద్దు

## తక్షణమే సమగ్ర కులగణన చేపట్టి కులాల లెక్కలు తేల్చాలి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్




సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్, శ్రీశైలం యాదవ్, కుల్కచర్ల శ్రీనివాస్ తదితరులు

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తుదని రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టి బిసి రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ సిఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బిసి కులసంఘాల జేఏసీ చైర్మన్ చిన్నశ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తన ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన హామీమేరకు సమగ్ర కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకుని అందుకు అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మాణం చేశారని, అలాగే కులగణన చేపట్టడానికి ఇప్పటికే జీవో నెంబర్ 26ను విడుదల చేసి 150కోట్ల బడ్జెటనను కూడా విడుదల చేసిందని గుర్తుచేశారు. ఈలోపు లోక్‌సభ ఎన్నికలు రావడంతో కులగణ లెక్కలు సేకరించడానికి బ్రేక్‌పడిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలు ముగిసినందున తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కమిషన్ అనుమతి తీసుకని కులగణన ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కులగణన చేపట్టిన తర్వాతనే గ్రామపంచాయితీ, మండల,మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని లేకుంటే బిసిలు రాజకీయంగా నష్టపోతారన్నారు. బిసిలు ఆర్థికంగా లేరనే నేపంతో గత అసెంబ్లీలో ఎన్నికలు నిన్నమొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బిసిలకు టికెట్లు ఇవ్వలేదని కనీసం స్థానిక సంస్థల ఎన్నికల్లోనైనా బిసిలు పోటీ చేయడానికి అవకాశం రావాలంటే జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలకు వెళ్ళాలని కోరారు. ఈసమావేశంలో బిసిసంక్షేమసంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బిసి మహిళా సంఘం అధ్యక్షురాలు మణిమంజరి , బిసి జనసైన్యం అధ్యక్షులు సింగ నగేష్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఎసిబికి చిక్కిన ముగ్గురు అధికారులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 16:** తెలంగాణ రాష్ట్రంలో అవినీతి అధికారుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోంది. ప్రజలకు సేవ చేయాల్సిన అధికారులే... వారి రక్తాన్ని జలగల్లా పీలుస్తున్నారు. ఏ శాఖలో చూసినా అవినీతి మరకలు కనిపిస్తూనే ఉన్నాయి. గురువారం ఒక్కరోజే రాష్ట్రంలో ముగ్గురు అవినీతి అధికారులు ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబట్టారు. వ్యవసాయ శాఖ, విద్యుత్ శాఖకు చెందిన ముగ్గురు అధికారులను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. మెదక్ జిల్లా నర్సాపూర్ మండలానికి చెందిన వ్యవసాయ శాఖ అధికారి అనిల్‌కుమార్ లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు. అగ్రో ఏజెన్సీ షాపు అనుమతి కోసం రూ.30వేలు వ్యవసాయ శాఖ అధికారి డిమాండ్ చేశాడు. బాధితుడు ఏసీబికి ఫిర్యాదు చేయడంతో రూ.30వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అతనిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం మల్లారెడ్డిపల్లికి చెందిన సూర్యనారాయణ అనే రైతు పొలంలో బోరుకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చేందుకు విద్యుత్ శాఖ ఉద్యోగి వేణు రూ.50వేలు డిమాండ్ చేశారు. తొలి విడతగా రూ.20వేలు లంచం తీసుకుంటూ ఓ లైన్‌మెన్ వేణు ఏసీబీకి చిక్కాడు. విద్యుత్ స్తంభాల ఏర్పాట్లు,వైర్లు లాగడం కోసం రైతును వేణు లంచం డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావు పేట ఎలక్ట్రికల్ ఏఈ శరత్‌కుమార్ రైతుకు ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేసేందుకు రూ.లక్ష లంచం డిమాండ్ చేశారు. సరిహద్దు చెక్‌పోస్టు వద్ద ఆ మొత్తాన్ని తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

# అయిజలో ఆటో బోల్తా

## పది మంది కూలీలకు గాయాలు

### బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే



బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే విజయుడు

**అయిజ, మే 16, ప్రభాతవార్త :** పట్టణ పరిధిలోని కట్ట కింద తిమ్మప్పస్వామి ఆలయ సమీపంలో సుమారు 30 మంది కూలీలతో వెళ్తున్న ఆటో అదుపుతప్పి బోల్తా పడ్డ సంఘటన గురువారం జరిగింది. ఈ ప్రమాదంలో సుమారు పదిమందికి తీవ్ర గాయాలు కాగా వారిని స్థానిక హాస్పిటల్‌కు తరలించారు. ఇందులో ఇద్దరు కూలీలు విష మంగా ఉండడంతో కర్నూలుకు తరలించారు. విషయం తెలుసు కున్న అలంపూరు ఎమ్మెల్యే విజయుడు కర్నూల్‌లోని ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. అలాగే నిబంధ నలు అతిక్రమించి కొందరు ఆటో డ్రైవర్లు సామర్థ్యానికి మించే కూలీలను ఆటోలో ఎక్కించుకోని ఈ ప్రమాదాలు గురవుతున్నారని ఈ ఘటన ద్వారా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.

# పెరుగుతున్న అగ్రిస్టార్టప్‌లు

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త :** వ్యవసాయం, అనుబంధ రంగాల్లో స్టార్టప్‌ల సంఖ్య భారీగా పెరిగిందని ట్రాన్స్‌ఫర్మేషన్ ఆఫ్ ఇండియాస్ అగ్రికల్చర్ నివేదిక వెల్లడించింది. వ్యవసాయ, దాని అనుబంధ రంగాల్లో గత తొమ్మిదేళ్లుగా స్టార్టప్‌ల సంఖ్యం 7 వేలకు పెరిగిందని అఖిల భారత రైతు సంఘాల సమాఖ్య విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ నేతృత్వంలో రాష్ట్రీయ కృషజ వికాస్ యోజన (ఆర్‌కేవీవై) కింద ఇన్నోవేషన్ అండ్ అగ్రి ఎంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్‌ను 2018-19 నుండి అమలు చేస్తోంది. ఇన్నోవేషన్, అగ్రి ఎంట్రప్రెన్యూర్‌షిప్‌ను ప్రోత్సమించడం ద్వారా ఆర్థిక సహకారం అందించడం దీని లక్ష్యంగా తెలిపింది. దేశ వ్యాప్తంగా స్టార్టప్‌ల ఇంక్యువేషన్ ప్రోగ్రామ్ ను అమలు చేయడం కోసం డిపార్ట్‌మెంట్ ద్వారా ఐదు నాలెడ్జ్‌పార్టనర్‌లు (కేపీలు) 24 ఆర్‌కేవీవై-అగ్రిబిజినెస్ ఇంక్యుబేటర్‌లు (ఆర్‌ఎబిఐ) ఏర్పాటయ్యాయి. దశాబ్దకాలంగా రైతుల కోసం కేంద్రం చేస్తున్న ప్రయత్నాలను నివేదికలో ప్రశంసించింది. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, మహిళా రైతుల సాధికారత, మౌలిక సదుపాయలను పెంపొందించడం, సేవలను డిజటలైజ్ చేయడం వరకూ పలు కార్యక్రమాలు జరిగాయని పేర్కొంది.

# మల్కాజిగిరిలో బిజెపి కార్పొరేటర్ శ్రవణ్ కిడ్నాప్ కలకలం



కార్పొరేటర్ శ్రవణ్(ఫైల్)

**హైదరాబాద్ (మల్కాజిగిరి), మే 16, ప్రభాతవార్త :** మల్కాజిగిరి మల్కాజిగిరి బిజెపి కార్పొరేటర్ వి.శ్రవణ్ కిడ్నాప్ కలకలం మల్కాజిగిరిలో గురువారం సాయంత్రం తీవ్ర సంచలనం సంచలనం రేపింది. కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ఆర్‌కెనగర్‌లోని ఆయన కార్యాలయంలోకి వెళ్లి ఆయనను బయట ఉన్న కారులోకి పిలిపించుకుని అందులో ఎక్కించుకొని వెళ్లినట్లు సిసి ఫుటేజ్‌లలో కనిపిస్తుంది. కిడ్నాప్ సమాచారం తెలవడంతో కార్పొరేటర్ శ్రవణ్ కుటుంబ సభ్యులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. మల్కాజిగిరిలో కార్పొరేటర్‌గా, బిజెపి పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ, అవినీతి అక్రమాలపై ప్రశ్నిస్తున్న శ్రవన్‌ను కిడ్నాప్ చేయడం పట్ల బిజెపి నాయకులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మరోవైపు పోలీసులే మఫ్టీలో వచ్చి కిడ్నాప్ చేసి ఉంటారని కుటుంబ సభ్యులు, బిజెపి నాయకులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కాగా పది మంది సివిల్ దుస్తులలో ఉన్న వ్యక్తులు బలవంతంగా కారులో ఎక్కించుకొని తీసుకెళ్లినట్లు సిసి పోటీలలో కనిపిస్తుంది. ఈ మేరకు కుటుంబ సభ్యులు మల్కాజిగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మల్కాజిగిరిలో పలు ప్రజా సమస్యలపై అధికారులను ఎప్పటికప్పుడు నిలదీస్తూ పలు కేసులలో ఉన్న సందర్భాలున్నాయి. గతంలో పాత కేసులు ఉండటంవల్ల పోలీసులే కిడ్నాప్ చేసుంటారని పేర్కొంటున్నారు. బిజెపి పార్టీ ప్రజా సమస్యలపై నగరంలో ఎప్పుడు ధర్నాలు నిర్వహించిన కార్పొరేటర్ శ్రవణ్ కార్యక్రమాల్లో ఎంతో చురుగ్గా పాల్గొంటారు. నగరంలో జిహెచ్‌ఎంసి పరిధిలో పలు సమస్యలపై పాలకమండలిలో కూడా అధికారులను నిలదీసేవాడు. ఉద్యమాలు, ఆందోళనలు చేసి ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్నాడు. నగరంలో ఉద్యమాలు చేసిన సమయంలో ప్రజా సమస్యలపై పోరాడిన సమయంలో పోలీసులు అక్రమంగా కేసులు నమోదు చేసిన సంఘటనలు కూడా ఉండడంతో పాత కేసులలో పోలీసులే తీసుకువెళ్లి ఉంటారని పలువురు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా మల్కాజిగిరి కార్పొరేటర్ కిడ్నాప్ తీవ్ర కలకలం లేపింది. పోలీసులు వెంటనే విచారణ జరిపి కార్పొరేటర్‌ను విడిపించాలని కుటుంబ సభ్యులు, బిజెపి నాయకులు పేర్కొంటున్నారు. కిడ్నాప్ సమాచారం తెలవకపోతే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని బిజెపి నాయకులు, కార్యకర్తలు పేర్కొంటున్నారు. మల్కాజిగిరిలో బిజెపి కార్పొరేటర్లు, నగర నాయకులు, సీనియర్ నాయకులు, కార్పొరేటర్ కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు.

### విద్యుత్ కొనుగోళ్లు, థర్మల్ పవర్‌ప్లాంట్ల నిర్మాణంపై ..

# జ్యుడీషియల్ ఎంక్వైరీ వేగవంతం

## సాక్ష్యాలు ఉంటే అందించాలని ప్రకటించిన కమిటీ

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త :** గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో జరిగిన విద్యుత్ కొనుగోళ్లు, థర్మల్ పవర్ ప్లాంట్ల నిర్మాణంలో అక్రమాలు, అవకతవకలపై విచారణకు నియమించిన జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి కమిటీ తన విచారణను వేగవంతం చేసింది. ప్రధానంగా ఛత్తీస్‌గఢ్‌తో రాష్ట్రానికి విద్యుత్ సరఫరా చేసేందుకు చేసుకున్న ఒప్పందాల్లో అవకతవకలు జరిగాయని, అలాగే యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నిర్మాణంలో కూడా అవినీతి జరిగిందనే దానిపై ఈ కమిటీ విచారణ చేపట్టింది. ఈ అవకతవకలు, అవినీతి అక్రమాలను గూర్చి వివరాలు, సాక్ష్యాలు ఎవరికైదనా తెలిసి ఉన్నట్లయితే అటువంటి వారు పది రోజుల్లో తమకు సమర్పించాలని గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. 2014లో బహిరంగ పోటీ బిడ్డింగ్ ప్రక్రియను అమలు చేయకుండా నామినేషన్ ప్రాతిపదికన ఛత్తీస్‌గఢ్‌తో తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థల మధ్య కుదురిన ఒప్పందం, ఇందులో అప్పటి ప్రభుత్వ నిర్ణయాలు, తదుపరి పరిణామాలుపై సమాచారాన్ని తెలియచేయాలని పేర్కొంది. అలాగే భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో సూపర్ క్రిటికల్ టెక్నాలజీ కాకుండా సూపర్ సబ్ క్రిటికల్ టెక్నాలజీని వినియోగించడం సహా రెండేళ్లలో పూర్తి కావాల్సిన నిర్మాణానికి 7 ఏళ్ల పాటు సమయం తీసుకోవడంపై వివరాలు కోరింది.

# జావెలిన్ త్రో.. భారత్‌కు
# గోల్డ్ మెడల్




## 82.27 మీటర్ల దూరంతో నీరజ్ అరుదైన ఘనత

**ఢిల్లీ:** భారత్ స్టార్ జావెలిన్ త్రో ప్లేయర్ నీరజ్ చోప్రా గోల్డ్ మెడల్‌ను దక్కించుకున్నాడు. భువనేశ్వర్‌లోని కళింగ స్టేడియం వేదికగా జరిగిన 17వ ఫెడరేషన్ కప్ సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లో అతడు అరుదైన ఘనత సాధించాడు. ఈ లీగ్‌లో నీరజ్ బల్లాని 82.27 మీటర్ల దూరానికి విసిరి పసిడి పతాకాన్ని ముద్దాడాడు. ఫైనల్స్‌లో కర్నాటకకు చెందిన మనును వెనక్కి నెట్టి చోప్రా గెలుపొందాడు. దీంతో మను 82.06 మీటర్లతో రెండో స్థానానికి పరిమితం అయ్యాడు.

అలాగే మహారాష్ట్రకు చెందిన ఉత్తమ్ పాటిల్ 78.39 మీటర్లతో మూడో స్థానంలో నిలిచాడు. అంతకు ముందు భారత్ ప్రతిష్టాత్మక డైమండ్ లీగ్‌లో పాల్గొన్న నీరజ్ కేవలం 2 సెంటీ మీటర్ల తేడాతో అగ్రస్థానంలో నిలిచే అవకాశాన్ని కోల్పోయాడు. చివరిదైన ఆరో ప్రయత్నంలో 88.36 మీటర్ల దూరానికి జావెలిన్ విసిరిన అతడు రజతాన్ని సాధించాడు. ఇక చెక్ రిపబ్లిక్ ప్లేయర్ జాకబ్ వాద్లెచ్ 88.38 మీటర్లతో మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. తొలి ప్రయత్నంలో ఫౌల్ చేసిన నీరజ్, ఆ తర్వాత నాలుగు ప్రయత్నాల్లో వరుసగా 84.93, 86.24, 86.18, 82.228 మీటర్ల దూరాన్ని నమోదు చేశాడు. దీంతో చివరి ప్రయత్నంగా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు శక్తినంతా కూడదీసుకునే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో బల్లాని విసిరిన నీరజ్ వాద్లెచ్ నమ ఒదు చేసిన రికార్డుకు అత్యంత చేరువగా వెళ్లి, తృటిలో ఛాన్స్ మిస్ చేసుకున్నాడు. అలా అతడు స్వర్ణానికి దూరమయ్యాడు. ఇదే లీగ్‌లో మరో భారత్ అథ్లెట్ కిశోర్ జెనా కూడా అత్యుత్తమంగా 76.31 మీటర్ల మేర బల్లెం విసిరి తొమ్మిదో స్థానంతో సరిపెట్టుకున్నాడు. మరో ప్లేయర్ గ్రెనెడాకు చెందిన అండర్సన్ పీటర్స్ 86.62 మీటర్ల దూరంతో బల్లానిన విసిరి కాంస్య పతాకాన్ని అందుకున్నాడు. కాగా నీరజ్ చోప్రా ఇప్పటికే పారిస్ ఒలింపిక్స్-2024కు అర్హత సాధించడు.

# నందినికి స్వర్ణం
## సత్తా చాటిన తెలంగాణ అథ్లెట్



**ఢిల్లీ:** ఫెడరేషన్ కప్ సీనియర్ అథ్లెటిక్స్ టోర్నీలో తెలంగాణ స్టార్ అథ్లెట్ అగసర నందిని పడిసి కాంతులు విరజిమ్మింది. అంచనాలను తలక్రిందులు చేస్తూ అద్భుత ప్రదర్శన కనపరిచిన నందిన స్వర్ణ పతకాన్ని సగర్వంగా ముద్దాడింది. రెండు రోజుల పాటు భువనేశ్వర్‌లో జరిగిన హెప్టాథ్లాన్ ఈవెంట్‌లో నందిని మొత్తం 5460 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. అలాగే కేరళకు చెందిన అనామిక 4997 పాయింట్లు, తమిళనాడుకు చెందిన దీపిక 4817 పాయింట్లతో వరుసగా రజత, కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. తొలుత జరిగిన నాలుగు ఈవెంట్లలో నందిని తనదైన ఆధిపత్యం ప్రదర్శించింది. 100 మీటర్ల హార్డిల్స్ రేసును ఈమె 14.21 సెకన్లలో ముగించి పతక పోటీని ఘనంగా ప్రారంభించింది. ఆ తర్వాత జరిగిన హైజంప్‌లో 1.64 మీటర్ల ఎత్తు దూకింది. షాట్‌పుట్‌లో 12.23 మీటర్లు, 200 మీటర్ల రేసును 25.23 సెకన్లలో ముగించింది. ఇక మిగిలిన మూడు ఈవెంట్లలోనూ నందిని తన జోరును కనపరిచింది. లాంగ్‌జంప్‌లో 5.64 మీటర్లు, జావెలిన్ త్రోలో 41.13 మీటర్లు, 800 మీటర్ల రేసును 2.25.06 సెకన్లలో ముగించిన నందిని నంబర్ వన్‌లో నిలిచింది. మొత్తం ఏడు ఈవెంట్లు కలిపి 5 వేలకు పైగా పాయింట్లను తన ఖాతాలో వేసుకోవడం విశేషం.

# ప్రిక్వార్టర్స్‌కు స్టార్ డబుల్స్ సాత్విక్, చిరాగ్ జోడీ

**ఢిల్లీ:** థాయ్‌లాండ్ ఓపెన్ టోర్నీలో భారత్‌కు చెందిన సాత్విక్, చిరాగ్ జోడీ ప్రిక్వార్టర్స్‌కు దూసుకెళ్లింది. థాయ్‌లాండ్ ఓపెన్‌లో తొలి రోజు భారత్ షట్లర్లకు మిశ్ర ఫలితాలు దక్కాయి. స్టార్ డబుల్స్ పెయిర్ సాత్విక్, చిరాగ్ ప్రిక్వార్టర్స్‌కు చేరుకోగా, సింగిల్స్‌లో హెచ్‌ఎస్ ప్రణయ్, కిరణ్ జార్జి తొలి రౌండ్‌లోనే ఇంటి ముఖం పట్టారు. పురుషుల డబుల్స్‌లో టాప్ సీడ్స్ సాత్విక్, చిరాగ్‌లు 21-13, 21-14 తేడాతో మలేషియాకు చెందిన మహ్మద్ అజ్రిన్ అయూబ్, తాన్ వీ కియోంగ్ కథను 34 నిముషాల్లోనే ముగించారు. ఇక పురుషుల సింగిల్స్‌లో భారత్‌కే చెందిన యువ సంచలనం మీరట లువాంగ్ 21-19, 21-18తో ప్రణయ్‌కు షాకిచ్చాడు. కిరణ్ జార్జి 15-21, 21-13, 17-21తో డెన్మార్క్‌కు చెందిన క్రిస్టోఫెర్సెన్ చేతిలో పోరాడి ఓడాడు ప్రిక్వార్టర్స్‌లో లువాంగ్, క్రిస్టోఫెర్స్‌తో తలపడాల్సి ఉంది. మహిళల సింగిల్స్‌లో అష్మిత చాహిల 19-21, 21-15, 21-14తో ఇండోనేషియాకు చెందిన ఈస్టర్ నురుమిని ఓడించింది. మాళవిక బన్సోద్, ఉన్నతి హుడా తొలి రౌండ్‌లోనే వెనుదిరాగారు.





# ఐరిష్‌పై సిరీస్ గెలిచిన పాక్
## పరువు కాపాడుకున్న దాయాది దేశం

**ఢిల్లీ:** ఐర్లాండ్‌పై జరిగిన సిరీస్‌లో పాకిస్తాన్ ఎట్టకేలకు పరువు కాపాడుకుంది. టీ 20 వరల్డ్ కప్ ముంగిట ఐర్లాండ్ పర్యటనలో ఉన్న పాక్ జట్టు 3 టీ 20ల సిరీస్‌ను 2-1 తేడాతో గెలుపొందింది. ఐర్లాండ్ పర్యటనలో ఉన్న పాకిస్థాన్ జట్టు ఐరిష్ టీమ్‌తో జరిగిన మూడు టీ 20 మ్యాచ్‌లు పూర్తయ్యాయి. డబ్లిన్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో పాకిస్థాన్ ఓడినప్పటికీ మిగిలిన రెండు మ్యాచుల్లో గెలిసి సిరీస్‌ను గెలుచుకుంది. ఐర్లాండ్, పాకిస్థాన్ మధ్య జరిగిన మూడో టీ 20 మ్యాచ్ ఫలితం కోసం నెటిజన్లు ఆసక్తి చూపడంతో ఈ చివరి మ్యాచ్ అంతర్జాతీయంగా ట్రెండ్స్‌లో టాప్‌లో నిలిచింది. ఈ సిరీస్‌లో మూడు మ్యాచ్‌ల్లోనూ రెండోసారి బ్యాటింగ్ చేసిన జట్టే గెలుపొందడం గమనార్హం. చివరి టీ 20లో రిజ్వాన్, బాబర్ హాఫ్ సెంచరీలు బాదడంతో పాకిస్థాన్ జట్టు సునాయాసంగా విజయం సాధించింది. ఈ చివరి మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ జట్టు 7 వికెట్ల నష్టానికి 178 పరుగులు చేసింది. ఐర్లాండ్ జట్టు ఓపెనర్ ఆండ్రూ బల్‌బిర్నీ 26 బంతుల్లో 35 పరుగులు చేయగా, కెప్టెన్ లార్కన్ టకర్ 41 బంతుల్లో 73 పరుగులతో సత్తా చాటాడు. హ్యారీ టెక్టార్ 20 బంతుల్లో 30 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. పాకిస్థాన్ బౌలర్లలో షాహిన్ అఫ్రిది రెండు వికెట్లు పడగొట్టగా, అమీర్, ఇమాద్ వసీమ్‌లకు తలో వికెట్ దక్కింది. బాబర్ అజమ్ కెప్టెన్ ఇన్నింగ్స్ 179 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్ జట్టు స్కోరు 16 పరుగుల వద్దే సైమ్ ఆయూబ్ వికెట్ కోల్పోయాడు. అయితే మరో ఓపెనర్ మహ్మద్ రిజ్వాన్ 38 బంతుల్లో 56 పరుగులు, కెప్టెర్ బాబర్ అజామ్ (42 బంతుల్లో 75) రెండో వికెట్‌కు 139 పరుగులు భారీ భాగస్వామ్యం నెలకొల్పాడు. వీరిద్దరూ వరుస ఓవర్లలో ఔటనప్పటికీ అజామ్ రెండు సిక్స్‌లు, ఒక ఫోర్ బాదడంతో పాకిస్థాన్ 17 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేధించి 6 వికెట్ల తేడాతో గెలుపొందింది.

# మహీంద్రా నికర లాభం రూ.2,038 కోట్లు

**ముంబై, మే 16:** మహీంద్రా అండ్ మహీంద్రా తన స్వతంత్ర నికర లాభం యేడాది ప్రాతిపదికన 32శాతం పెరిగి రూ.2,038 కోట్లుగా నమోదైనట్లు నివేదించింది. కిందటి యేడాది జనవరి నుంచి మార్చి త్రైమాసికంలో కంపెనీ నికర లాభం రూ.1,549 కోట్లుగా ఉంది. ఇదే క్రమంలో కార్యకలాపాల ద్వారా కంపెనీ ఆదాయం మార్చి త్రైమాసిక కాలంలో 11 శాతం పెరిగి గతంలో ఉన్న రూ.22,571 కోట్ల నుంచి ప్రస్తుతం రూ.25,109 కోట్లకు పెరిగిందని వెల్లడించింది. మహీంద్రా త్రైమాసికంలో అంతకుముందు సంవత్సరం కంటే 27.2 శాతం ఎక్కువ ఎస్‌యువిలను విక్రయించింది. ప్రస్తుతం ఆటో దిగ్గజం తన అధిక వృద్ధి పథాన్ని కొనసాగించింది. కఠినమైన మార్కెట్‌లో మెరుగైన వాటాను పొందడంతో పాటు మహీంద్రా ఫైనాన్స్ ఆస్తి నాణ్యతను అందించిందని ఎంఅండ్ఎం మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ అనిష్ షా తెలిపారు. కంపెనీ అత్యుత్తమ పనితీరుతో ఆటో దిగ్గజం ఒక్కో షేరుపై అర్హత కలిగిన ఇన్వెస్టర్లకు రూ.21.10 డివిడెండ్ అందించాలని బోర్డు నిర్ణయించింది. రాబడుల ప్రకారం కంపెనీ ఎస్‌యువి కేటగిరీలో నం-1 ప్లేయర్‌గా కొనసాగుతున్నట్లు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అండ్ సిఇఒ రాజేష్ బెజురికర్ అన్నారు. క్రమశిక్షణతో కూడిన మూలధన కేటాయింపు, ఆపరేటింగ్ మెట్రిక్‌లపై తీవ్ర దృష్టిపెట్టడం 2024లో రికార్డుస్థాయిలో నగదు ప్రవాహాలను సృష్టించడంలో సహాయపడిందని ఎంఅండ్ఎం గ్రూప్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ మనోజ్ భట్ తెలిపారు. వాస్తవానికి ప్రస్తుతం కంపెనీ ఫలితాలు మార్కెట్లో బ్రోకరేజ్ అంచనాలకు అనుగుణంగా ఉన్నాయి. గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే కార్యకలాపాల ద్వారా కంపెనీ ఆదాయం 7శాతం పెరిగి రూ.24,182 కోట్లకు చేరుకోవచ్చని అంచనా వేసింది.



# అధిక పన్నులపై నిర్మలమ్మ కామెంట్స్..

**ముంబై, మే 16:** దేశంలో ఎన్నికల ప్రక్రియ దాదాపు సగం పూర్తైంది. మరో మూడు విడతల్లో ఎన్నికలు కొనసాగనున్నాయి. ఈ క్రమంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల వరుస ప్రెస్ మీట్లు పెడుతున్నారు. తాజాగా అధిక పన్నులపై అడిగిన ప్రశ్నలకు సైతం ఆమె బదులిచ్చారు. రియల్ ఎస్టేట్, స్టాక్ మార్కెట్లలో వివిధ రకాల అధిక పన్నులపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతిస్పందన ప్రస్తుతం విమర్శలకు గురవుతోంది. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమంలో స్టాక్ మార్కెట్ లావాదేవీలు, ఇల్లు కొనుగోలుపై ప్రభుత్వం విధించే వివిధ రకాల పన్నుల గురించి స్టాక్ బ్రోకర్ ఆర్థిక మంత్రిని ప్రశ్నలు అడిగారు. వీటిపై ఆమె సీరియస్‌గా సమాధానం ఇస్తారని భావించినా, హాస్యాస్పదంగా వాయిదా వేశారు. డబ్బు పెట్టుబడి పెట్టి రిస్క్ తీసుకుంటారని, అయితే ప్రభుత్వం స్లీపింగ్ పార్టనర్‌గా మారుతుందని ఒబ్రోకర్ అన్నారు. జిఎస్‌టి, ఐజిఎస్‌టి, స్టాంప్‌డ్యూటీ, సెక్యూరిటీల లావాదేవీల పన్ను, దీర్ఘకాలిక మూలధన లాభాల పన్నుల నుంచి ప్రభుత్వం ఎక్కువ సంపాదిస్తోందని కూడా అన్నారు. ప్రభుత్వాన్ని స్లీపింగ్ పార్ట్‌నర్‌గా లాభాల్లో వాటా తీసుకుంటూ, ఇల్లు కొనుగోలుపై చెల్లించిన పన్ను మొత్తంపై కూడా బ్రోకర్ ప్రశ్నలు లేవనెత్తాడు. హౌస్ కొనుగోలుపై స్టాంప్ డ్యూటీ, జిఎస్‌టి ఛార్జీలంటూ ప్రభుత్వం కొనుగోలుదారుల నుంచి డబ్బు సంపాదిస్తోందన్నారు. ఇలాంటి వాతావరణంలో పరిమిత వనరులు ఉన్న వ్యక్తులకు ఇళ్లు కొనసడానికి ప్రభుత్వం ఎలా సహాయం చేస్తుందన్నారు. దీనిపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ హాస్యాస్పదంగా స్పందించారు. స్లీపింగ్ పార్ట్‌నర్ ఇక్కడ కూర్చుని సమాధానం చెప్పలేరని నిర్మలమ్మ సదరు బ్రోకర్ అడిగిన ప్రశ్నలకు బదులిచ్చారు. ఆర్థిక మంత్రి సమాధానంపై సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్టాక్ మార్కెట్ లావాదేవీలు, రియల్ ఎస్టేట్ మార్కెట్లలో అధిక పన్నులు పెట్టుబడిదారులను లేదా గృహ కొనుగోలుదారులను ప్రభావితం చేసినందున సోషల్ నెట్‌వర్కింగ్ ప్లాట్‌ఫారమ్ వినియోగదారులు ఆర్థిక మంత్రి నుంచి కొన్ని తీవ్రమైన సమాధానాలను ఆశించారు. నిబంధనలను కఠినతరం చేయడానికి సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియాతో కలిసి పనిచేయాలని ఆర్థిక మంత్రి స్టాక్ ఎక్ఛేంజీలకు బిఎస్ఇ కార్యక్రమంలో విజ్ఞప్తి చేశారు.



# ఎనర్జీ మిషన్ మెషినరీ లిస్టింగ్ అదుర్స్

**ముంబై, మే 16:** ఎనర్జీ మిషన్ మెషినరీ ఐపిఒ మార్కెట్లో ఎంట్రీ ఇచ్చింది. కంపెనీషేర్లు ఇష్యూధర కంటే 165.22శాతం ప్రీమియం రేటుతో బ్లాక్ బస్టర్ లిస్టింగ్ నమోదు చేశాయి. వాస్తవానికి కంపెనీ ఒక్కో షేరును ఇన్వెస్టర్లకు గరిష్టంగా రూ.138రేటు వద్ద విక్రయించిన విదితమే. దీంతో తొలిరోజే ఇన్వెస్టర్ల డబ్బు డబుల్ కంటే ఎక్కువ రాబడిని అందుకున్నారు. దేశంలోని రిటైల్ ఇన్వెస్టర్ల కోసం ఐపిఒ మే 9 నుంచి మే 13 వరకు సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడింది. ఈ క్రమంలో కంపెనీ షేర్లకు ప్రైస్ బ్యాండ్ ధరను రూ.131-138గా నిర్ణయించిన విషయం విదితమే. అలాగే ఐపిఒ ఇష్యూ సమయంలో కంపెనీ లాట్ పరిమాణాన్ని వెయ్యి షేర్లుగా నిర్ణయించింది. ఎనర్జీ మిషన్ మెషినరీ ఐపిఒ మూడు రోజుల్లో 320.67సార్లు సబ్‌స్క్రైబ్‌చేయబడింది. తాజా ఐపిఒ నుంచి కంపెనీ దేశీయమార్కెట్ల నుంచి రూ.41.51 కోట్లను విజయవంతంగా సమీకరించింది. కంపెనీ సిఎన్‌సి, ఎన్‌సి, సాంప్రదాయ మెటల్ మేకింగ్ మెషీన్‌లను రూపొందించడం, ఉత్పత్తి చేయడం ద్వారా పారిశ్రామిక రంగంలో మెటల్ తయారీ పరిష్కారాలను అందిస్తోంది. కంపెనీ మెటల్ ఫార్మింగ్ పరికరాల్లో ప్రెస్‌బ్రేక్‌లు, కట్టర్స్, ప్లేట్ రోలింగ్ మెషీన్లు, ఐరన్‌వర్కర్లు, హైడ్రాలిక్ ప్రెస్‌లు, బస్‌బార్ బెండింగ్, కటింగ్‌అండ్ పంచింగ్ మెషీన్‌లున్నాయి. తాజా ఐపిఒ కోసం కంపెనీ తాజాగా 29,82,000 ఈక్విటీ షేర్లను విక్రయించింది. ఈ ఐపిఒలో ఎలాంటి ఆఫర్ ఫర్ సేల్ విక్రయం లేదు. కంపెనీ లిస్టెడ్ పీర్‌లలో మాక్‌పవర్ సిఎన్‌సి మెషీన్స్ లిమిటెడ్, జ్యోతి సిఎన్‌సి ఆటో మేషన్ లిమిటెడ్ లున్నాయి.

# భారత్ మసాలాలపై బ్రిటన్ ఎఫ్‌ఎస్‌ఎ ఆంక్షలు!

**లండన్, మే 16:** బ్రిటన్ ఆహార ప్రమాణాల నిర్ధారణ సంస్థ భారత్ మసాలా ఉత్పత్తులకు వార్నింగ్ ఇచ్చింది. 2023 జనవరికి ముందునుంచి భారత్ మసాలా ఉత్పత్తుల్లో ఎథిలైన్ ఆక్సైడ్ ఎక్కువ ఉందని గుర్తించింది. ఇప్పటికే ఇండోనేసియా ఇతర దేశాల్లో భారత్ మసాలాలను నిషేధించిన సంగతితెలిసిందే. అలాగే యూరోప్ కూటమి దేశాల్లో కూడా కొన్ని భారత్ మసాలా ఉత్పత్తులపై ఆంక్షలు ప్రకటించాయి. తాజాగా బ్రిటన్ భారత మసాలా ఉత్పత్తుల్లో ఎథిలైన్ ఆక్సైడ్ ఎక్కువ ఉన్నందునవెంటనే తగు చర్యలుతీసుకోవాలని వార్నింగ్ ఇచ్చింది. భారత్‌నుంచి వచ్చే అన్ని మసాలాఉత్పత్తులను మరింత క్షుణ్ణంగా పరిశీలించాలని బ్రిటన్‌సంస్థలకు యుకె ఎఫ్‌ఎస్‌ఎ ఆదేశాలిచ్చింది. భారత నుంచి దిగుమతిఅయ్యే అన్నిఉత్పత్తులపైనా మరింతగా తనిఖీలు చేయాలని కోరింది. ఎక్కువ ఉత్పత్తుల్లో రసాయనాలు మరింతగా ఉన్నందున ఆరోగ్యానికి ప్రమాదకారులుగా గుర్తించింది. ఎండిహెచ్, ఎవరెస్ట్ బ్రాండ్‌లపై ఆరోపణలు వెల్లువెత్తుతున్న సందర్భంగా బ్రిటన్‌సైతం ఇపుడు ఈ జాగ్రత్తలుప్రకటించింది. ఎఫ్‌ఎస్‌ఎ ఫుడ్ పాలసీ డిప్యూటిడైరెక్టర్ నటాషాస్మిత్ ఇదేవిషయమై మాట్లాడుతూ భారత్ నుంచి వచ్చే మసాలా ఉత్పత్తుల్లో సస్యరక్షణ కారక రసాయనాలు వినియోగంఉందని అందువల్ల వాటి వినియోగంలో అప్రమత్తత అవసరమని వాదించింది. ఈ ఉత్పత్తుల్లో ఎథిలైన్ ఆక్సైడ్ ఎక్కువఉన్నదని బ్రిటన్ ఎఫ్‌ఎస్‌ఎ వెల్లడించింది. బ్రిటన్‌లో ఈ రసాయన వినియోగంపై నిషేధం ఉందని, దీనివల్ల రసాయన కారకాలు గరిష్టస్థాయిలో ఉన్నాయని, వినియోగిచడం ఆరోగ్యానికి హానికారకమన్నారు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 16:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీ లాభాల్లో ముగిసాయి. రోజంతా ఒడుదుడుకులు ఎదుర్కొన్న సూచీలు, చివర్లో కొనుగోళ్ల మద్దతుతో రాణించాయి. చివరికి సెన్సెక్స్ 676.69 పాయింట్లు పెరిగి 73,663.72 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 203.30 పాయింట్లు పెరిగి 22,403.85 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.50గా ఉంది. మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, టైటాన్ వంటి షేర్లు లాభపడ్డాయి. మారుతి సుజుకి, టాటా మోటార్స్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంజ్ క్రూడాయిల్ బ్యారెల్ చమురు ధర 82.51 డాలర్లుగా ఉంది.



# నరేశ్ గోయల్ సతీమణి కన్నుమూత


**ముంబై, మే 16:** జెట్ ఎయిర్‌వేస్ వ్యవస్థాపకుడు నరేశ్ గోయల్‌కు సతీవియోగం కలిగింది. ఆయన భార్య అనితా గోయల్ గురువారం ఉదయం కన్నుమూశారని కుటుంబ సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. గత కొద్దికాలంగా ఆమె కేన్సర్‌తో బాధపడుతున్నారు. మరోపక్క నరేశ్ కూడా కేన్సర్‌తో బాధపడుతున్నారు. మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన ఆయనకు ఇటీవలే బెయిల్ మంజూరైంది. తనతో పాటు తన భార్య అనిత కూడా కేన్సర్‌తో బాధపడుతున్నందున బెయిల్ మంజూరు చేయాలంటూ ఆయన చేసిన విజ్ఞప్తిని పరిశీలించిన బాంబే హైకోర్టు రెండు నెలల తాత్కాలిక ఊరట కల్పించింది. దేశీయ విమానయాన సంస్థ 'జెట్ ఎయిర్‌వేస్'కు కెనరా బ్యాంకు మొత్తం 848.86 కోట్లు రుణం ఇచ్చింది. అయితే అందులో 538.62 కోట్లు కంపెనీ తిరిగి చెల్లించలేదు. దీంతో కెనరా బ్యాంకు కేసు పెట్టింది. సిబిఐ ఎఫ్‌ఐఆర్ నమోదు చేసి విచారణ చేపట్టింది. జెట్ ఎయిర్‌వేస్ మోసం చేసినట్లు తేల్చింది. ఈకేసులో మనీలాండరింగ్ అంశాలు తేలడంతో ఇడి కూడా దర్యాప్తు చేపట్టింది. గతేడాది సెప్టెంబర్ 1న నరేశ్ గోయల్‌ను అరెస్టు చేసింది. అదే యేడాది నవంబర్‌లో గోయల్ భార్యను అరెస్ట చేసినప్పటికీ, ఆమె అనారోగ్య పరిస్థితి కారణంగా ప్రత్యేక కోర్టు అదే రోజు ఆమెకు బెయిల్ మంజూరు చేసింది.



# వాణిజ్యం

## అదానీ పోర్ట్స్ బ్లాక్ లిస్ట్..

**ముంబై, మే 16:** 2023లో అదానీ గ్రూప్ అనేక ఆరోపణలు, ఇబ్బందులను ఎదుర్కొన్న విషయం విదితమే. వీటినుంచి కంపెనీ ఈయేడాది విముక్తిని పొంది ఇన్వెస్టర్లలో నమ్మకాన్ని నింపగలిగింది. తాజాగా అదానీ గ్రూప్‌లోని కీలకమైన కంపెనీకి పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. గౌతమ్ అదానీ నేతృత్వంలో కొనసాగుతున్న కంపెనీ అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ లిమిటెడ్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. వాస్తవానికి నార్వే 1.7 లక్షల కోట్ల డాలర్ల సావరిన్ వెల్త్ అండ్ అదానీ పోర్ట్స్‌ను దాని పోర్ట్‌ఫోలియో నుంచి రిస్క్ కారణంగా బ్లాక్ లిస్ట్ చేసింది. ఈ ఫండ్‌ను నిర్వహిస్తున్న నార్జెస్ బ్యాంకు ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ ఈ విషయాన్ని వెల్లడించింది. అదానీ పోర్ట్స్‌తో పాటు నార్వేకు చెందిన నార్జెస్ బ్యాంకు తన పోర్ట్‌ఫోలియో నుంచి అమెరికాకు చెందిన ఎల్3హారీస్ టెక్నాలజీస్, చైనాకు చెందిన విచాయ్ పవర్‌లను కూడా తొలగించాయి. గత యేడాది చివర్లో నార్వే కౌన్సిల్ ఆన్ ఎథిక్స్




చేసిన సిఫార్సులను అనుసరించి ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. అదానీ పోర్ట్స్‌ను 2022 నుంచి నార్జెస్ బ్యాంకు ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ పర్యవేక్షిస్తోంది. తాజాగా ఫండ్ నుంచి కంపెనీని తొలగించడంతో పర్యవేక్షణ ముగిసింది. ఈ అదానీ కంపెనీకి యుద్ధం, సంఘర్షణ ప్రాంతాల్లో మానవ హక్కుల ఉల్లంఘనతో సంబంధం ఉందని ఆరోపించింది. అదానీ పోర్ట్స్ భారతదేశపు అతిపెద్ద ప్రైవేట్ పోర్ట్ ఆపరేటర్. పూగా కంపెనీ ఎండ్-టు-ఎండ్ లాజిస్టిక్స్ ప్రొవైడర్. దీనికి తోడు ఇటీవల కంపెనీ రేటింగ్ ఏజెన్సీ నుంచి ఎఎఎ రేటింగ్ పొందిన తొలి భారత ప్రైవేట్ పోర్ట్ ఆపరేటిర్ గుర్తింపును తెచ్చుకుని కొత్త చరిత్ర సృష్టించింది. అదానీ పోర్ట్స్ మొత్తంగా 13 పోర్ట్స్ అండ్ పోర్ట్స్ అండ్ టెర్మినల్స్ కలిగి ఉంది. ఇది దేశంలోని మొత్తం పోర్ట్స్ సామర్థ్యంలో 24 శాతం కావడం విశేషం.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14